
సంపుటి 63 సంచిక 143 అక్టోబర్ 21

పూని ఏదైనా ఒక మేలు చేసి జనులకు చూపవోయి



# విషయ సూచిక

సంపాదకీయం – విజయ మాధవి గొల్లపూడి..........1

సెక్రెటరీ రిపోర్ట్ – అపర్ణ సుసర్ల..... ..........2

## శీర్షికలు

శ్రీమద్భగవద్గీత – రంగారావు పెయ్యేటి ..........4

సిడ్నీ తెలుగు వాహిని మూడవ సాహితీ సదస్సు-నివేదిక..........10

పోతనగారి 'గి, గీ'లు - డా।। ఎల్లాప్రెగడ రామకృష్ణారావు..........22

దసరా పద్యాలు -విజయ చావలి..........25

సర్దుబాటు.. - షామీరు జానకీదేవి ..........26

నా మంచి కలమా..!– విజయ గొల్లపూడి..........28

పరమాత్మా!- రంగారావు పెయ్యేటి ..........29

కవిత్వం - వ్యక్తిత్వ వికాసం - డా. మూర్తి జొన్నలగెడ్డ..........30

ఆస్ట్రేలియాలో అమెరి'కంగారు' కథ -వంగూరి చిట్టెన్ రాజు ..........38

పౌరుషిణి 2 - కమల పరచ..........40

చిత్రకళ- ప్రసూన రవీంద్రన్ ..........43

సంగీత నాదామృతం - డా.పద్మ మల్లెల ..........45

బాలవాహిని..........48

ప్రవాసంలో తెలుగు - అరుణ శర్మ నిమ్మగడ్డ..........50

నీహారిక – గొలుసు కట్టు నవల..........59

పాట నేర్చుకుందామా/పాడుకుందామా..........66

శిధిల నగరం – 8 - జి.వి.సోమనాధ శాస్త్రి..........67

Telugu Association Inc.
PO Box -1382, Parramatta, NSW 2124
ABN : 56 303 933 034
www.sydneytelugu.org
పూని ఏదైనా ఒక మేలు చేసి జనులకు చూపవోయి!

email: vahini@sydneytelugu.org

| ఎడిటర్ | అసోసియేట్ ఎడిటర్ | కో-ఆర్డినేటర్ |
| --- | --- | --- |
| విజయ మాధవి గొల్లపూడి | సాయి లక్ష్మీనారాయణ గొల్లపూడి | ప్రసాద్ రాంబొట్ల |


# సంపాదకీయం

అక్టోబర్ మాసం తెలుగు వాహిని పఠనానికై శుభాభివందనాలాతో తెలుగువారందరికీ ఆహ్వానం పలుకుతున్నాము. మీరంతా దసరా పర్వదినాలు బాగా జరుపుకున్నారని భావిస్తున్నాము. విజయదశమి పర్వదినాన మహాసమాధి పొందిన సద్గురు శ్రీ షిర్డీ సాయిబాబా వారి ముఖచిత్రంతో వాహిని అందిస్తున్నాము. గత అక్టోబర్ 11వ తేదీన లాక్ డౌన్ నిబంధనలు సిడ్నీ నగరంలో సడలించారు. మెల్లిగా ఇపుడిపుడే వాణిజ్య కార్యకలాపాలు పుంజుకుంటున్నాయి. ఇక నవంబర్ 1వ తేదీనుంచి అంతర్జాతీయంగా విమాన సర్వీసులు మొదలై దేశ సరిహద్దులు తెరువనున్నారు.

సిడ్నీ తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో వాహినీ మూడవ సాహితీ సదస్సుకు హాజరై జయప్రదం చేసిన తెలుగువారందరికీ ధన్యవాదాలు.

మానసికంగా ఆరోగ్యంగా ఉంటేనే జీవితం ఆనందమయంగా ముందుకు సాగుతుంది. వైద్యులు శారీరక ఆరోగ్యానికి మందులిచ్చినా గానీ మనసు ఆరోగ్యంగా ఉంటేనే రోగి త్వరగా కోలుకోగలుగుతాడు. మనసు ఆరోగ్యంగా ఉండాలంటే ఉపకరించే సాధనాలు సంగీతం, సాహిత్యం, ఆధ్యాత్మికత, మనిషికి మనిషికి మధ్య కొనసాగే సత్సంబంధాలు, కృషికి తగిన గుర్తింపు, మనిషి మానసికంగా బలహీనమైనపుడు అందించే ఓదార్పు, స్వశక్తిపై నమ్మకాన్ని పెంచే అవతలివారి ప్రశంస. ఇవన్నీ జీవితం ఆగిపోకుండా మనిషిని ముందుకు నడిపించే మానసిక దివ్యౌషధాలు. వీటికి ఖరీదు ఎక్కువ అంటే కానే కాదు. కాని ఖరీదుకి మించినది, డబ్బుతో కొనలేని ఆనందాన్ని ఇస్తుంది. ప్రతి వ్యక్తి తన చుట్టూ అటువంటి ప్రపంచాన్ని ఏర్పరుచుకోగలిగితే అదే పదివేలు.

రానున్న దీపావళి పండుగ ఈసారి నవంబర్ 4వ తేదీన, అమావాస్యపు కరోనా చీకటులను పూర్తిగా తొలగించి ప్రతి ఒక్కరి జీవితంలో కాంతులు నింపాలని కోరుకుంటున్నాను.

ప్రస్తుతానికి ఆశ్వయుజమాసంలో మీకోసం తీసుకువచ్చిన వాహినిలో తెలుగు పరిమళాలను ఆస్వాదిస్తూ పుస్తకాన్ని ఆసాంతం చదవగలరని భావిస్తూ....

మీ శ్రేయోభిలాషి

విజయ గొల్లపూడి

**0438293687**

**vahini@sydneytelugu.org**

## ఎక్జిక్యుటివ్ కమిటీ


ప్రెసిడెంట్: మధు బైరెడ్డి
0425 209 397


వైస్ ప్రెసిడెంట్: మోహన్ కుమార్ పరసు
0419 219 526


సెక్రెటరీ: : అపర్ణ సుసర్ల
0424 558 371


ట్రెసరర్: హరిబాబు కొల్లూరి
0425 291 032


కమిటీ మెంబర్: వీర్రాజు గున్నం
0431 714 501


కమిటీ మెంబర్: కామేశ్వరి ఉడత
0424 937 166


కమిటీ మెంబర్: ప్రసూన కంభంమెట్టు
0405 445 662

## సబ్ కమిటీలు


తెలుగు వాణి కన్వీనర్ :
రాజా తల్లాప్రగడ
0422 953 668


తెలుగు వాహిని ఎడిటర్:
విజయ గొల్లపూడి 0438 293 687


తెలుగు బడి కోఆర్డినేటర్
రావు పెద్దాడ 0456 226 000


వనితా మండలి కోఆర్డినేటర్
శోభ వెన్నలకంటి - 8901 3636


వెబ్ అడ్మిన్ : అపర్ణ సుసర్ల
0424 558 371


సిడ్నీ తెలుగు సీనియర్స్ కోఆర్డినేటర్
రవి సీతంరాజు

## ఆఫీసర్స్


మూర్తి పోతుకూచి-రిటర్నింగ్ ఆఫీసర్


ఆడిటర్
మధు వెన్నెలకంటి


పబ్లిక్ ఆఫీసర్
రవి సీతంరాజు

# SECRETARY REPORT

Dear Members,

A very warm Greetings from Executive Committee (EC)!

Thank you all for your ongoing commitment and support. September 2021 has been busy month for all executive and sub-committees with various online events.

On Saturday, 11 Sep 2021 STA EC organised an online event in support of RUOK. The event was organised to check-in with our life members during lock down and share mental health information. We had about 60 families join the session.

The EC has been working closely with sub-committees and the summary of activities are shared below:

- Telugu Badi have come up with a new initiative to teach Telugu language for ages 14 years and above. Three levels of short courses are planned run over 8 weeks period. The first Beginner online short course commenced with 18 students on 5 Oct 2021.

- Telugu Vahini SC organised third Sahithi Sadassu online event on 18 Sep 2021. The event was very well organised by Vahini SC with literary presentations from Telugu writers in Sydney and overseas.

- Vanitha Mandali organised a short online meet up session on 26 Sep 2021. The session was well attended and the topic presented was on Navaratri celebrations.

- Online Youth Networking Session was held on 2 October 2021 as an Online Event. EC is thankful to Sailaja Kambhammettu, Diwija Paramathmuni, Pallavi Rachakonda and Srinivas Byreddy for helping us plan this event.

- Telugu Badi annual event has been planned for 11 Dec 2021. The event will be held on-premise at Regents Park Temple. The students and teachers are enthusiastic to have a face to face event after a long gap.

Because of the current COVID restrictions, STA AGM will be called later in the year. As per the Associations Act and our Constitution, the AGM can be called for within 6 months of the close of our financial year, i.e. before 30 December or timeframe allowed by NSW Fair Trading.

Best Regards,
Aparna Susarla,
Secretary Sydney Telugu Association.

**Telugu Vahini**
**తెలుగు వాహినికి మీ రచనలు పంపడానికి, సూచనలు, స్పందనలు తెలుపడానికి మీరు పంపవలసిన మా చిరునామా - vahini@sydneytelugu.org**

Newsletter of Telugu Association Inc., Sydney published in
*Telugu*,
The second largest language spoken in India
Please visit sydneytelugu.org and subscribe to Vahini monthly magazine to receive by e-mail.

❖❖❖❖❖

**విజ్ఞప్తి**

మీ శీర్షికలు, వాణిజ్య ప్రకటనలు వాహిని పత్రికలో ప్రచురించడానికి, విజయ మాధవి గొల్లపూడి vahini@sydneytelugu.org ద్వారా సంప్రదించగలరు. మీ ప్రచురణలు ప్రతి నెల 25వ తారీఖు లోపల పంపవలసినదిగా విజ్ఞప్తి. మీ రచనలతో పాటు ధ్రువీకరణ పత్రము, వాహినిలో ప్రచురించుటకు అంగీకార పత్రము జతపరచగలరు.

Disclaimer: It may be that this magazine uses some freely available content and material from web purely for informative purposes.

❖❖❖❖❖

# శ్రీమద్భగవద్గీత

భాష్యం: శ్రీ పెయ్యేటి రంగారావు, హైద్రాబాద్



**అథ ద్వితీయోధ్యాయః - సాంఖ్యయోగః**

(రెండవ అధ్యాయము - సాంఖ్యయోగము)

59,

విషయా వినివర్తంతే నిరాహారస్య దేహినః |

రసవర్జం రసోఽ ప్యస్య పరం దృష్ట్వా నివర్తతే || 59 ||

నిరాహారస్య = ఇంద్రియముల ద్వారా విషయములను గ్రహింపని

దేహినః = పురుషునియొక్క (పురుషునినుండి)

విషయాః = శబ్దాదివిషయములు

వినివర్తంతే = నివృత్తములగును.

రసవర్జమ్ = (కాని) వాటియందలి ఆసక్తి మాత్రము పోదు.

అస్య = ఈ స్థితప్రజ్ఞునియొక్క

రసః అపి = ఆసక్తి కూడ

పరమ్ = పరమాత్మను

దృష్ట్వా = చూచి (సాక్షాత్కారమును పొంది)

నివర్తతే = నివృత్తమగును.

ఇంద్రియముల ద్వారా విషయములను గ్రహింపని వానినుండి ఇంద్రియార్థములు మాత్రము వైదొలగును. కాని వాటిపై ఆసక్తి మిగిలియుండును. స్థితప్రజ్ఞునకు పరమాత్మ సాక్షాత్కారమైనందు వలన వానినుండి ఆ ఆసక్తి కూడ తొలగిపోవును.

వాసనాక్షయ, మనోనాశ, తత్త్వజ్ఞానములను మూడు సాధనలు శాస్త్రములందు తెలుపబడినవి. ఈ మూడున్ను ఏకకాలమందే సాధింపబడిననే తప్ప సాక్షాత్కారము కలుగదనియు చెప్పబడినది. అందు వాసనాక్షయముచే తత్త్వజ్ఞానము, తత్త్వజ్ఞానముచే వాసనాక్షయము సిద్ధించును. అందువలన రెండింటిని ఏకకాలమందే అభ్యసించవలెను.

వాసనాక్షయము సామాన్యము కాదు. మోక్షము యొక్క కీలకమంతయు దానియందే యిమిడియున్నది. అది సిద్ధించినచో సమస్తము సిద్ధించినట్లే. జన్మార్జితములైన సంస్కారములు ఘనీభవించి వాసనారూపముగ చిత్తమందు దృఢపడియుండును. ఇంద్రియములకు శబ్దాది విషయములు ఆహారము. విషయములను స్వీకరించనంత మాత్రమున లోనగల విషయవాసన నశించునని భ్రమపడరాదు. ఆ విషయవాసన సమూలముగ తొలగుటకు ఆత్మను సందర్శించవలెను. (పరం దృష్ట్వా).
ఆత్మయొక్క సత్యత్వమును, జగత్తు యొక్క మిథ్యాత్వమును అనుభూతమొనర్చుకొన వలెను. ఆత్మతత్త్వమును గూర్చిన శ్రవణమననాదులను గావింపవలెను. నిరాహారస్య అనగా ఉపవాసము కాదు. విషయములను గ్రహింపకపోవుట. వ్యవహారభూమియందు విషయోపభోగ విముఖుండగు నాతురుని యొక్క నింద్రియములు గూడ విషయములనుండి తాబేలు అవయవముల వలె మఱలును. కాని విషయముల యందనురాగము మాత్రము మఱలసేరదు.
సమ్యగ్జ్ఞానము లేనిదే విషయముల యందు రాగము తొలగదు. విషయముల యందు రాగము తొలగిన గా ని సమ్యగ్జ్ఞానము కలుగనేరదు. (పెట్టి కుదిరిన గాని పెండ్లి కానేరదు, పెండ్లి యయిన గాని పెట్టి కుదరదన్నట్లు) అన్యోన్యాశ్రయదోషముచే సమ్యగ్జ్ఞానము సంభవించుట దుర్ఘటమని శంకింపవలదు.
రాగమనునది స్థూలమనియు, సూక్ష్మమనియు రెండు విధములు. అందు వివేకముచే నింద్రియముల విషయపారవశ్యము దొలగింప సమ్యగ్జ్ఞానము గలిగి స్థూలరాగము నివృత్తమగును. కాన అన్యోన్యాశ్రయదోషము సంభవింపదు.
రోగాదివశమున మూఢునకు కూడ నింద్రియములు విషయముల నుండి నివృత్తమగును. కాన నెటుల 'తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా' అని చెప్పబడెనను శంకను 'విషయాః' అను శ్లోకముచే దొలగించుచుండెను.
'నిరాహారస్య' ఇంద్రియములచే విషయములను గ్రహించనట్టి దేహాభిమానము గల రోగియగు మూఢునకును, తామసతపస్వికిని శబ్దస్పర్శరూపరసగంధములనెడి విషయములు మరలుచున్నవి. అనగా తృష్ణ మాత్రము వదలక యజ్ఞునకు విషయములు మరలుచున్నవి. అనగా విషయతృష్ణ మాత్రము తొలగుట లేదని యర్థము. పురుషార్థమగు పరబ్రహ్మము నేనే యని తెలిసికొని యుండిన యీ స్థితప్రజ్ఞునకు క్షుద్రసుఖతృష్ణయు, విషయములు అను యీ రెండును నివర్తించును. సరాగవిషయనివృత్తి స్థితప్రజ్ఞలక్షణము. అట్టి లక్షణము మూఢునియందు లేదని యర్థము. పరమాత్మవిషయక సమ్యగ్దర్శనము లేనిదే సరాగవిషయ నివృత్తి సంభవింపదు. కాన సరాగవిషయోచ్ఛేదమునకు హేతువగు సమ్యగ్దర్శనరూపప్రజ్ఞ యొక్క స్థైర్యము గొప్ప యత్నముచే సంపాదింపవలెనని యభిప్రాయము.
'అహ్రియన్తే విషయా యైస్తే ఆహారాః ఇంద్రియాణి నియమార్థం తేభ్యోనిర్గతో యస్స నిరాహారః' వేటిచే విషయములు తీసుకురాబడునో యట్టి యింద్రియములు 'ఆహారాః' అని యనబడును. నియమము నిమిత్తము ఆ ఇంద్రియములనుండి నిర్గతుడగువాడు నిరాహారుడనబడును. ఇంద్రియనిగ్రహము గల దేహాభిమాని యగు తాపసుని యొక్క యింద్రియములు నిగ్రహింపబడినవగుట శబ్దాదివిషయములు విశేషముగ రాగమును విడిచి నివృత్తములగును. అనగా రాగము మాత్రము నివృత్తము కాదు. 'రాగోలింగ మబోధస్య' (అబోధకు లింగము రాగమే) అను నియమము వలన 'ఈ సర్వము నేను బ్రహ్మస్వరూపమే' అని సర్వమునకు తనకు బ్రహ్మమాత్రత్వజ్ఞానము, రాగము అను నీ రెండును నొకచోట నుండుటకు సమర్థములు కానందున రాగవత్త్వదోషము వలననే యట్టి తాపమునకు బ్రహ్మాత్మైక్యజ్ఞానము కలుగదు. కనుకనే నిరుద్ధేంద్రియములు కలవాడైనను ప్రజ్ఞాస్థైర్యముల యొక్క ప్రసక్తి లేదు.
మౌనము చేతను, ఇంద్రియనిగ్రహము చేతను, వ్రతాదులచేతను చిత్తము పరిశుద్ధమైన పిమ్మట శ్రవణాదిజన్యజ్ఞానముచే నేనే పరబ్రహ్మమునైతినని స్వాత్మచే నద్వితీయపరబ్రహ్మమును సాక్షాత్కరింప జేసికొనిన యీ యతికే రాగము నివర్తించును. విషయముల యందు భోగ్యత్వభావనానివృత్తిచే రాగము నివర్తించును. విషయముల యందు భోగ్యత్వభావన బ్రహ్మజ్ఞానముచే నివృత్తమగును.

60,

యతతో హ్యపి కౌంతేయ పురుషస్య విపశ్చితః |

ఇంద్రియాణి ప్రమాథీని హరంతి ప్రసభం మనః || 60 ||

కౌంతేయ! = ఓ అర్జునా!

యతతః అపి = (ఆత్మావలోకనము కొఱకు) ప్రయత్నము చేయుచున్నవాడైనను

విపశ్చితః = విద్వాంసుడైన (శాస్త్రజ్ఞానము గల)

పురుషస్య = పురుషుని యొక్క

మనః = మనస్సును

ప్రమాథీని = క్షోభము గలుగజేయునట్టి

ఇన్ద్రియాణి = ఇంద్రియములు

ప్రసభమ్ = బలాత్కారముగ

హరన్తిహి = లాగుచున్నవి గదా!

ఓ అర్జునా! ఇంద్రియములు మహాశక్తివంతములైనవి. ఏలననిన, ఆత్మావలోకనము కొఱకు యత్నించుచున్నట్టి విద్వాంసుడగు మనుజుని యొక్క మనస్సును గూడ అవి బలాత్కారముగ విషయముల పైకి లాగుకొనిపోవుచున్నవి.

బలవానింద్రియ గ్రామో విద్వాంస మసి కర్షతి'' ఇంద్రియసమూహము బలవత్తరమైనది. అది విద్వాంసుని గూడ ఊపివేయును అని వ్యాసభగవానులు తెలిపియే యున్నారు.

ఎవడు ప్రజ్ఞాస్థైర్యమును పొందగోరునో అట్టివాడు చర్మము, కన్నులు, చెవులు, నాలుక, ముక్కులనెడి యింద్రియములను అదుపులో వుంచుకొనవలెను.

బాహ్యేంద్రియనిగ్రహము, మనోనిగ్రహము లేనియెడల ప్రజ్ఞ నశించుచున్నది.

కౌన్తేయ అను సంబోధనచేత ఇంద్రియాపేక్షచే పురుషునకు దౌర్బల్యము సూచింపబడెను.

నిద్రించినవాని యింద్రియములు శ్రాంతిచే, జాగ్రత్తునందలసటచే స్వయముగనే లయమును పొందును. సమాహితుడగు మునిచే నా యింద్రియములు కూర్మముచే నంగములు వలె తన ఇఛ్ఛ చేతనే ఉపసంహరింపబడును. ఈ విధముగా ఇంద్రియములను ఉపసంహరించుట అత్యంతాయాససాధ్యమని యతతః అను శ్లోకముచే తెలుపబడినది.

61,

తాని సర్వాణి సంయమ్య యుక్త ఆసీత మత్పరః |

వశే హి యస్యేంద్రియాణి తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా ||

తాని = ఆ

సర్వాణి = సమస్తములగు నింద్రియములను

సంయమ్య = స్వాధీనమొనర్చుకొని

యుక్తః = సమాహితాంతఃకరణము కలవాడై

మత్పరః = సర్వప్రత్యగాత్మ స్వరూపుడగు వాసుదేవుడే పరుడుగా గలవాడై (అనగా అట్టి వాసుదేవుని కంటె నేను వేరు కాదను నిశ్చయము కలవాడై)

ఆసీత = ఉండవలయును

యస్య = ఏ యిట్టివానియొక్క

వశే హి = స్వాధీనమునందైతే

ఇంద్రియాణి = ఇంద్రియములు

(వర్తన్తే) = ఉంటున్నవో

తస్య = అట్టివాని

ప్రజ్ఞా = ప్రజ్ఞ (ఉత్కృష్టమైన బ్రహ్మాత్మైక్యజ్ఞానము)

ప్రతిష్ఠితా = ప్రతిష్ఠితము.

ఇంద్రియములను స్వాధీనమొనరించుకొనిన పిమ్మట జేయదగిన కర్తవ్యమును 'తాని' అను శ్లోకముచే జెప్పుచుండెను. త్వక్చక్షుశ్శోత్రజిహ్వాఘ్రాణములనెడి సర్వేంద్రియములను స్వాధీనమొనరించుకొని సమాహిత (విక్షేపశక్తిరహిత) మగు నంతఃకరణము కలవాడై సర్వప్రత్యగాత్మ (వాసుదేవుడ) నగు నేనే పరునిగా (అట్టి వాసుదేవుని కంటె నేను వేరు కాదను నిశ్చయము) కలవాడై యుండవలెను. అట్టి తీరుననుండు నే యతియొక్క స్వాధీనమునందు అభ్యాసబలము (పరమాత్మ కంటె నేను వేరు కాదను పూర్వోక్తమగు ననుసంధానము యొక్క ఆదరము చేనైన నిరంతరదీర్ఘ కాలానుష్ఠానసామర్థ్యము) వలన సర్వేంద్రియములుండునో అట్టివానికి ప్రజ్ఞ ప్రతిష్ఠితమగును. (అనగా నట్టివాడు స్థితప్రజ్ఞుడనబడును.).

ఇంద్రియములత్యంత బలవంతమైనవయినచో (క్రిందటి శ్లోకములో చెప్పబడిన విధమున) నేమి ప్రతిక్రియ చేయవలెను అను నాశంకను తొలగించుటకు తాని సర్వాణి అని చెప్ప మొదలిడెను.

సర్వజ్ఞానేంద్రియములను, సర్వకర్మేంద్రియములను స్వాధీనమొనరించుకొని సమాహితచిత్తుడై యే వ్యాపారములు లేనివాడై యుండవలెను. 'మత్పరః' - సర్వాత్మయగు వాసుదేవుడే యుపాదేయుడుగ కలవాడపై యుండుము. 'న వాసుదేవభక్తానామశుభం విద్యతే క్వచిత్' - వాసుదేవభక్తులకు ఎన్నడును అశుభము ప్రాప్తించదు. అందుచే సర్వాంతర్యామి యగు భగవంతునాశ్రయించి, భగవత్ప్రభావము చేతనే దుష్టమగు ఇంద్రియములను నిగ్రహింపవలెను. ఇతడు భగవదాశ్రితుడని తలచి యింద్రియములే తద్వశ్యములగునని భావము.

ఇంద్రియములను నిగ్రహించుకొను వాడే స్థితప్రజ్ఞుడు కాగలడు. విషయముల యందు మాటిమాటికి దోషదర్శనము చేతను, బంధకత్వభయము చేతను రాగద్వేషములతో వియోజితములైన యీ సర్వేంద్రియములను నియమించి (అనగా నట్టి యింద్రియముల ప్రవృత్తిని నిరోధించి (తత్తద్గోలకములయందా యింద్రియములను స్థాపించి) యతి సమాహిత చిత్తుడై బ్రహ్మాకారవృత్తిని పొంది, సర్వము తాను బ్రహ్మస్వరూపమే యని తెలిసికొని యెల్లప్పుడు ప్రత్యగ్దృష్టిచే నుండవలెను. ఈవిధమున నిత్యము, నిరంతరము చూచునట్టి యతియొక్క యింద్రియములు విషయగ్రహణమునందు అవకాశము లేక రాగరహితములై వశ్యములగును. అట్టివానికే ప్రజ్ఞ ప్రతిష్ఠితము, నిశ్చలము నగును. మోక్షము సిద్ధించును.

ఇంద్రియాలను నిగ్రహించుకోవడం అంత సులభసాధ్యం కాదు. అందువల్ల భగవంతుడినాశ్రయించాలి. పరమాత్మ కన్న నేను వేరు కాదు, నేను పరమాత్మ స్వరూపాన్నే అని మనసులో దృఢంగా నిశ్చయించుకుని, నిరంతరం భగవంతుడిని ధ్యానిస్తూ, ఇంద్రియాలను ఐహిక ఆకర్షణలనుంచి మరల్చుకుని ధ్యానమగ్నుడై వున్నవానికి భగవదనుగ్రహం లభించి, ఇంద్రియాలు వాటంతట అవే వశమవుతాయి. కన్నులతో భగవంతుడిని దర్శించండి. నోటితో భగవంతుడిని స్తుతించండి. చెవులతో భగవత్కథలను వినండి. ఇలా నిరంతరం భగవన్నామస్మరణ చేసుకుంటూ వుంటే మోక్షమార్గం సుగమమవుతుంది.

62, 63,

ధ్యాయతో విషయాన్ పుంసః సంగస్తేషూపజాయతే |

సంగాత్ సంజాయతే కామః కామాత్ క్రోధోఽ భిజాయతే || 62 ||

క్రోధాద్భవతి సమ్మోహః సమ్మోహాత్స్మృతివిభ్రమః |

స్మృతిభ్రంశా ద్బుద్ధినాశో బుద్ధినాశాత్ప్రణశ్యతి || 63 ||

విషయాన్ = శబ్దాదివిషయములను

ధ్యాయతః = చింతన చేయుచుండునట్టి

పుంసః = పురుషునకు

తేషు = ఆ (శబ్దాది) విషయముల యందు

సంగః = ఆసక్తి

ఉపజాయతే = ఏర్పడును.

సంగాత్ = ఆసక్తి వలన

కామః = కామము (విషయవాంఛ)

సంజాయతే = ఉత్పన్నమగును.

కామాత్ = కోరిక వలన (ఆ కోరిక తీరనప్పుడు)

క్రోధః = కోపము

అభిజాయతే = కలుగును.

క్రోధాత్ = కోపము వలన

సమ్మోహః = అవివేకము (తన యెడల తనకే తెలియని స్థితి)

భవతి = కలుగుచున్నది

సమ్మోహాత్ = అవివేకము వలన

స్మృతివిభ్రమః = మఱపు

(భవతి = కలుగుచున్నది)

స్మృతిభ్రంశాత్ = మఱపు వలన

బుద్ధినాశః = బుద్ధి నాశము

(భవతి = కలుగుచున్నది)

బుద్ధినాశాత్ = బుద్ధినాశము వలన

ప్రణశ్యతి = నశించిపోవుచున్నాడు. (పూర్తిగ చెడినవాడగుచున్నాడు.)

విషయచింతన చేయు పురుషునకు ఆ విషయముల యందు ఆసక్తి ఏర్పడును. ఆసక్తి వలన ఆ విషయములను పొందుటకై కోరికలు కలుగును. ఆ కోరికలు తీరనప్పుడు క్రోధము ఏర్పడును. కోపము వలన అవివేకము, అవివేకము వలన మఱపు, మఱపు వలన బుద్ధినాశము క్రమముగ సంభవించుచున్నవి. బుద్ధినాశముచే తుదకు పూర్తిగ చెడినవాడగుచున్నాడు. విషయవాసనల మీద ఆసక్తి ఎంత చెఱుపు చేస్తుందో ఈ రెండు శ్లోకములలో వివరింపబడింది. మనసులో విషయభావన ప్రవేశించనే కూడదు. ప్రవేశిస్తే అది పెరిగి పెరిగి మానవుడిని అధోగతి పాలు చేస్తుంది. ఒక వస్తువు కనిపిస్తుంది. దాని గురించిన చింతన మొదలవుతుంది. దానితో ఆ వస్తువుతో మనస్సుకి సంబంధం ఏర్పడుతుంది. (attachment). ఆ సంబంధమే ముదిరి ఆ వస్తువును అనుభవించాలనే కోరిక (కామము) కలుగుతుంది. ఈ కామము తీరనినాడు క్రోధము ఉద్భవిస్తుంది. కోపం వలన మనిషి వివేకాన్ని కోల్పోతాడు. వివేకం కోల్పోయినప్పుడు మతిమరుపు వస్తుంది. దాని వలన బుద్ధి నశిస్తుంది. చివరికి భ్రష్టుడైపోతాడు.

'ధ్యాయతో విషయాన్' - అవివేకులు విషయవాంఛలనే తలుచుకుంటూ వాటిపైనే దృష్టి కేంద్రీకరిస్తున్నారు. ఆ ఏకాగ్రతను, ధ్యానాన్ని భగవంతుని వైపు మరల్చుకోవాలి.

బాహ్యేంద్రియాలను నిగ్రహించుకుంటే సరిపోదు. మనసును నిగ్రహించుకోవాలి.

'లోక ఏష విషయానురంజనం దుఃఖగర్భ మపి మన్యతే సుఖమ్ | అమిషం బడిశగర్భ మ ప్యహో! మోహతో గ్రసతి యద్వ దండజః ||

గేలానికి వున్న మాంసఖండాన్ని ఆశించి చేప దానిని మింగడానికి వెళ్ళి ఎలా మృత్యువు వాత పడుతోందో, అదే విధంగా జీవుడు విషయవాసనలయందు అనురక్తుడై, వాటిని అనుభవించాలనే కోరికతో తన నాశనాన్ని తనే కోరి తెచ్చుకుంటున్నాడు.

'శ్రీమత్కృష్ణ పదారవింద సురభౌ వృత్తిం వహ ద్భ్రామరీం శ్రద్ధాభక్తియుతం మనోఽ నవరతం యావత్ప్రవిష్టం నహి | తావత్ క్షోభక శీలతాం ప్రతిపదం నాద్ధా జహాతి స్వికాం చాంచల్యం ప్రజహాతి తత్ర నిరతం చేత స్స్వయం త్వాధిదం || శ్రీమత్కృష్ణ పదారవింద సౌరభమునందు భ్రామరీవృత్తి నాశ్రయించి, శ్రద్ధాభక్తియుతమైన మనస్సెంతవరకు ప్రవేశింపదో, అంతవరకు ఆ చిత్తము ప్రతిపదమునందు స్వీయమగు క్షోభకశీలత్వమును విడువదు. చాంచల్యమును విడువదు. ఎల్లపుడాధులను కలుగజేయుచుండును.

'యదా పంచావతిష్ఠన్తే జ్ఞానాని మనసా సహ | బుద్ధిశ్చ న విచేష్టేత తా మాహుః పరమాంగతిమ్' అను శ్రుతియందు ఇంద్రియ మనోబుద్ధుల నిగ్రహము వలన పరమపద ప్రాప్తి యగునని చెప్పబడెను.

చిత్తము భగవంతుని యందు లయము కావాలి. కామవాంఛలనుంచి బాహ్యేంద్రియాలనే కాక మనస్సును కూడ నిగ్రహించుకోవాలి.

64,

రాగద్వేషవియుక్తైస్తు విషయానింద్రియైశ్చరన్ |

ఆత్మవశ్యైర్విధేయాత్మా ప్రసాదమధిగచ్ఛతి || 64 ||

తు = కాని

విధేయాత్మా = అంతఃకరణము అదుపులో గల సాధకుడు

ఆత్మవశ్యైః = తన వశములో నున్న

రాగద్వేషవియుక్తైః = రాగద్వేషరహితములైన

ఇంద్రియైః = ఇంద్రియముల ద్వారా

విషయాన్ = విషయములను

చరన్ = సేవించుచున్ననూ

ప్రసాదమ్ = అంతఃకరణ ప్రసన్నతను

అధిగచ్ఛతి = పొందును.

అంతఃకరణమును వశమునందుంచుకొనిన సాధకుడు రాగద్వేషరహితుడై ఇంద్రియముల ద్వారా విషయములను గ్రహించుచున్నను మనశ్శాంతిని పొందును.

రాగద్వేషాలు లేనివాడు, ఇంద్రియాలను, మనస్సును తన అదుపులో వుంచుకున్నవాడు మనశ్శాంతిని తప్పక పొందగలడు. దేహరక్షణార్థం అన్నపానాది విషయములను అనుభవిస్తున్నప్పటికీ అతడి మనశ్శాంతికి ఏవిధమైన భంగం కలుగదు.

'ఆత్మవశ్యైః, విధేయాత్మా' అన్న రెండు పదాలను ప్రయోగించినందు వలన, ఇంద్రియాలు, మనస్సు తనకు విధేయులుగా వుండాలే కాని, తాను వాటికి లొంగకూడదని స్పష్టమవుతోంది.

మనోనిగ్రహం వుంటే బాహ్యేంద్రియ నిగ్రహం లేకున్నా దోషం కలగదని చెబుతూ, 'కిం వ్రజేద' అన్న ప్రశ్నకు 'రాగద్వేషవియుక్తైః' అన్న శ్లోకం నుంచి ఎనిమిది శ్లోకాలవరకు సమాధానం ఇవ్వబడుతోంది. మనస్సును ఎప్పుడైతే అదుపులో వుంచుకుంటాడో అప్పుడు బాహ్యేంద్రియాలు సద్విషయాలనే అనుభవిస్తాయి. (అన్నరసాదులను దేహరక్షణార్థం స్వీకరించడం వంటివి).

65,

ప్రసాదే సర్వదుఃఖానాం హానిరస్యోపజాయతే |

ప్రసన్నచేతసో హ్యాశు బుద్ధిః పర్యవతిష్ఠతే || 65 ||

ప్రసాదే = మనస్సు నిర్మలము కాగా

అస్య = ఇతనికి

సర్వదుఃఖానామ్ = సమస్త దుఃఖముల యొక్కయు

హానిః = వినాశము

ఉపజాయతే = కలుగుచున్నది. (అన్ని దుఃఖములు తొలగుచున్నవి)

ప్రసన్న చేతసః = నిర్మలమైన మనస్సు కలవానికి

బుద్ధిః = బుద్ధి

అశు = శీఘ్రముగ

పర్యవతిష్ఠతే = (పరమాత్మ యందు) స్థిరముగ నిలచును కదా!

చిత్తము పరిశుద్ధమై, మనస్సు నిర్మలంగా అయినప్పుడు జీవునికి సమస్త దుఃఖాలు ఉపశమించిపోతాయి. అతడి బుద్ధి కూడా వెంటనే స్థిరత్వాన్ని పొంది, పరమాత్మ యందే ధ్యాస మఱలుతుంది.

ప్రతిజీవి కోరుకునేవి దుఃఖాలు లేకుండా వుండడం, ఆనందంగా వుండడం. మనస్సులో భోగవాసనలు లేకుండా నిర్మలంగా వున్నప్పుడే ఈ రెండూ లభిస్తాయి.

విషయవాసనల నుండి దూరంగా వుండాలి. అప్పుడే 'సర్వదుఃఖానాం' - ఏ ఒకటో, రెండో కాదు, అన్ని దుఃఖలూ నశిస్తాయని, అంటే ఆధ్యాత్మిక, ఆధిభౌతిక, ఆధిదైవికాది సమస్త దుఃఖాలు ఉపశమిస్తాయని పరమాత్మ స్పష్టపరుస్తున్నాడు.

ఇక జీవి కోరుకునే రెండవది ఆనందంగా వుండడం. 'బుద్ధిః పర్యవతిష్ఠతి' - మనస్సు నిర్మలమైనప్పుడు అది ఆత్మయందు స్థిరత్వాన్ని పొందుతుంది. ఆత్మ అంటే సచ్చిదానందస్వరూపం. బ్రహ్మానందదాయకం.

ఏ విధమైన సందేహానికి తావులేని విధంగా పరమాత్మ సామాన్యుడికి కూడా బోధపడేలా విషయాలను వివరిస్తున్నాడు. కాని జీవుడు ఆ దారిని నడవకుండా, భోగలాలసుడై, కోరికలకు బానిస అయి, స్వదేహం మీద మమకారం పెంచుకుని, తనవారిపై అభిమానం పెంచుకుని భవబంధాలలో చిక్కిపోయి, బ్రహ్మజ్ఞానానికి, శాశ్వతానందానికి దూరమవుతున్నాడు.

(చిత్తమునకు స్వచ్ఛతారూపప్రసాదము సంభవించినచో నజ్ఞానవిలసితాధ్యాత్మికాది సర్వదుఃఖ వినాశనమగును. ప్రసన్నచిత్తునకు సంశయాఽ సంభావనావిపరీతభావనారూపప్రతిబంధము లేమింజేసి శీఘ్రముగ బ్రహ్మాత్మైక్యాకారబుద్ధియంతటను స్థిరమగును. దానివలన చిత్తప్రసాదము, చిత్తప్రసాదము వలన బుద్ధిపర్యవస్థానము, దానివలన జ్ఞాననిరోధ్యజ్ఞాననివృత్తియు, దానివలన నజ్ఞానకార్యములగు సకలదుఃఖములయొక్క హానియు సంభవించును. నిత్యము సమాధినిష్ఠచే నింద్రియములకును మనస్సునకును ప్రసాదమును సంపాదించిన విద్వాంసుని ప్రసాదసిద్ధి యొక్క ఫలమును 'ప్రసాదే' అను శ్లోకముచే చెప్పుచుండెను.)

ఓం నమో భగవతే వాసుదేవాయ!

❖❖❖❖❖



# సిడ్నీ తెలుగు వాహిని మూడవ సాహితీ సదస్సు-నివేదిక

ఆస్ట్రేలియా లో గత 25 సంవత్సరాలుగా వెలువడుతున్న ఏకైక తెలుగు మాసపత్రిక సిడ్నీ తెలుగువారందరికీ గర్వకారణం. తెలుగువాహిని ద్వారా జరుగుతున్న ఈ సాహితీ సదస్సులో తెలుగుసాహిత్యం, భాషాప్రవాహంలో సాహిత్య పిపాసకులు మునిగి తబ్బిబ్బైన ముచ్చటైన వేదికలోని విశేషాలు వాహిని పాఠకుల కోసం అందిస్తున్నాము.

తెలుగు వాహిని మూడవ సాహితీ సదస్సు అంతర్జాలంలో జూమ్ వేదికగా మధ్యాహ్నం 2 గంటలకు సిడ్నీలో ప్రారంభమైనది. కార్యక్రమంలో సాహిత్యంలో వైవిధ్యమైన అంశాలతో సిడ్నీ తెలుగువారు, అమెరికా, భారతదేశం, సింగపూర్, ఇంగ్లాండ్ దేశాలనుంచి వక్తలు అనర్గళంగా, అద్భుతమైన రీతిలో ప్రసంగించారు. ముఖ్య అతిథి శ్రీ వంగూరి చిట్టెన్ రాజుగారు వారి సాహిత్య ప్రయాణం, కథల ప్రయాణం, వారికి శ్రీ శ్రీ గారు ఆయనకు ఇచ్చిన అమూల్య సూచన వారి అనుభవాలు పంచుకున్నారు.

ఈ సాహితీ సదస్సులోనే శ్రీమతి పెయ్యేటి శ్రీదేవిగారి రెండవ కథల సంపుటి 'పిల్లలరాజ్యం' బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖశర్మ గారి చేతులమీదుగా ఆవిష్కరణ జరిగింది.

సిడ్నీ తెలుగువారితో పెయ్యేటి శ్రీదేవిగారి జ్ఞాపకాలు, కథలపై ముందు మాట రాసిన ప్రముఖ కవి, రచయిత శ్రీ భువనచంద్ర గారు, డా.కె.వి కృష్ణ కుమారిగారు ప్రేమగా పిలుచుకునే కృష్ణక్కయ్య శ్రీమతి పెయ్యేటి శ్రీదేవిగారి కథలపై ఆత్మీయ పలుకులతో ప్రసంగించారు.

ఇంకా సిడ్నీ తెలుగు అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ మధు బైరెడ్డి గారు, అనుభవజ్ఞులు శ్రీ దూర్వాసుల మూర్తిగారు శ్రీదేవి కథల లో హాస్య కథ జాంపండు సన్నివేశాలపై ప్రసంగించారు.

దాదాపు ఐదు గంటలకు పైగా జరిగిన ఈ సాహితీ సదస్సులో తెలుగువారందరూ కలుసుకుని ఆనందంగా పలుకరించుకున్న వేదికగా మంచి స్మృతులను మిగిల్చింది.

అదే రోజు భారతదేశంలో ప్రముఖ రచయిత్రులు, బంధు మిత్రుల సమక్షంలో శ్రీ సుధామ గారు 'పిల్లలరాజ్యం' పుస్తకాన్ని ఆవిష్కరించి, పుస్తకంలోని కథలపై చక్కని విశ్లేషణ ఇచ్చారు. ప్రముఖ రచయిత్రి గంటి భానుమతిగారు పుస్తక పరిచయం చేసారు. హాస్యరచయిత్రి శ్రీమతి పొత్తూరి విజయలక్ష్మిగారు ఆత్మీయ ప్రసంగం కావించారు. ఇంకా ముఖ్య అతిథిగా తెలుగువన్ గ్రూప్ అధినేత శ్రీ రవిశంకర్ కంఠమనేని గారు ప్రసంగిస్తూ శ్రీమతి పెయ్యేటి శ్రీదేవిగారి కథలు తెలుగువన్ రేడియో లో నాటికలుగా ప్రసారమైన విషయం గుర్తుచేసుకున్నారు. వారి కథలు తెలుగువన్ ద్వారా వీడియో చిత్రాలుగా రూపొందిస్తే బాగుంటుంది అన్నారు. శ్రీమతి భావరాజు పద్మినిగారు స్థాపించిన అచ్చంగాతెలుగు వారిద్వారా 'పిల్లలరాజ్యం' ప్రచురితమైనది. ఈ పుస్తకానికి పిల్లలరాజ్యం పేరుకి తగినట్టుగా అద్దం పట్టేలా ఆకర్షణీయంగా ముఖచిత్రాన్ని శ్రీ నాగేంద్రబాబుగారు అందించారు. పుస్తకంలో అచ్చుతప్పుల పట్టిక లేకపోవడం హర్షణీయం అని శ్రీ సుధామ గారు ప్రశంసించారు. దీనివెనుక అహోరాత్రాలు శ్రమించి, పిల్లలరాజ్యం పుస్తకం ఇంత చక్కగా రావడానికి సమయం కేటాయించిన శ్రీ పెయ్యేటి రంగారావుగారి కృషి ని అభినందించారు.

కెనడా, అమెరికా మొదటిసారి సంయుక్తంగా నిర్వహించిన సాహితీసదస్సులో సెప్టెంబర్ 26 వ తేదీన 'పిల్లలరాజ్యం' పుస్తకాన్ని శ్రీ భువనచంద్రగారు ఆవిష్కరించారు. పుస్తకంలోని కథలు 'బైరవీయం' వంటి హాస్యకథలు, పెయ్యేటి శ్రీదేవిగారి రచనాశైలి గురించి శ్రీ వంగూరి చిట్టెన్ రాజు గారు ప్రసంగించారు.

వాహిని మూడవ సాహితీ సదస్సులో చోటు చేసుకున్న కార్యక్రమ వివరాలు, పాల్గొన్న వక్తలు, అతిథుల చిత్రమాలికలు మరియు వాహిని సాహితీసదస్సు యూ ట్యూబ్ లింక్ మీ కోసం అందిస్తున్నాము.

https://www.youtube.com/watch?v=s59Az0plJfk

'పిల్లలరాజ్యం' కథలపుస్తకం కావలసినవారు మరియు పుస్తక సమీక్ష చేయదలచుకున్నవారు శ్రీమతి విజయ గొల్లపూడిని ఫోన్ నంబర్ 0438293687 పై సంప్రదించగలరు.

# సిడ్నీ తెలుగు వాహిని ౩వ సాహితీసదస్సు

## 18-09-21 శనివారం





### కార్యక్రమ వివరాలు

- దీప ప్రజ్వలనం
- ప్రార్థనాగీతం - శ్రీమతి విజయ గొల్లపూడి, శ్రీమతి లక్ష్మి నరేంద్ర అన్నబత్తుల
- తెలుగు వాహిని - నివేదిక - శ్రీమతి విజయ గొల్లపూడి, తెలుగు వాహిని కన్వీనర్
- స్వాగత ఉపన్యాసం - శ్రీ మధు బైరెడ్డి-సిడ్నీ తెలుగు అసోసియేషన్ అధ్యక్షులు
- నాకథలలో….- హాస్యబ్రహ్మ - శ్రీ చిట్టెన్ రాజు వంగూరి, హ్యూస్టన్, అమెరికా
- పోతనగారి "గి, గీ" లు- డా. ఎల్లాప్రగడ రామకృష్ణారావు
- ఛందస్సు పద్య లక్షణాలు స్వీయపద్యాలు- శ్రీమతి విజయ చావలి
- గుఱ్ఱం జాషువా కావ్యఖండికలు గిజిగాడు - శ్రీ మల్లిక్ రాచకొండ
- కథతో నేను - శ్రీమతి విజయ గొల్లపూడి
- సమస్యాపూరణం- శ్రీ శివప్రసాద్ చావలి
- వ్యావహారిక తెలుగుభాష- శ్రీ సతీష్ బాబు వరద రాజు
- ప్రవాసంలో తెలుగు- శ్రీమతి అరుణ నిమ్మగడ్డ
- సామెతలు ఎందుకు,ఏమిటి, ఎలా - శ్రీమతి కామేశ్వరి ఉడుత
- పకపకలు - శ్రీమతి పుణ్య పాటూరి, శ్రీమతి పుష్ప కాకాని
- లలితభావగీతం - శ్రీమతి లక్ష్మినరేంద్ర

- గుర్తుకొస్తున్నాయి - కళాబ్రహ్మ శిరోమణి డా. వంశీ రామరాజు, హైదరాబాద్
- జనహిత సారథి- అనువాద వారధి – ‘ట్యాగ్ లైన్ కింగ్’ శ్రీ ఆలపాటి, హైదరాబాద్
- ఆత్మీయ పలుకులు- శ్రీ రత్నకుమార్ కవుటూరి, సింగపూర్
- ఆధునిక కవిత్వం వ్యక్తిత్వవికాసం - డా. మూర్తి జొన్నలగెడ్డ, సౌత్ పోర్ట్, యు.కె
- వాహిని మాసపత్రిక స్పందన- శ్రీమతి షామీర్ జానకిదేవి, హైదరాబాద్
- సాహిత్యంలో ఆధ్యాత్మికం- ఓంకారం శ్రేయోభక్తి గీతం - డా.సుందరం రాచకొండ

*************

## ‘పిల్లలరాజ్యం’ - పెయ్యేటి శ్రీదేవి కథలు పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం

- పుస్తక పరిచయం, రచయిత్రి జ్ఞాపకాలు- శ్రీమతి విజయ గొల్లపూడి
- శ్రీ సామవేదం షణ్ముఖశర్మ గారిచే పుస్తక ఆవిష్కరణ
- ‘పిల్లలరాజ్యం’ కథల గురించి - రచయిత శ్రీ భువనచంద్రగారు
- డా. కృష్ణక్కయ్య రచయిత్రి పెయ్యేటి శ్రీదేవితో ఆత్మీయ అనుబంధం
- పెయ్యేటి శ్రీదేవిగారి కథల గురించి - డా. దూర్వాసుల మూర్తి గారు
- ‘పిల్లలరాజ్యం’ కథలపుస్తకం వెనుక- శ్రీ పెయ్యేటి రంగారావుగారు
- ‘పిల్లలరాజ్యం’ అపురూపకథలు- శ్రీమతి కాంతి కలిగొట్ల
- బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖశర్మగారు – ప్రసంగం, సందేశం
- పుస్తక సమీక్ష - శ్రీ చిట్టెన్ రాజు వంగూరి
- పుస్తక ప్రచురణ కర్త, అచ్చంగా తెలుగు అధినేత- శ్రీమతి పద్మిని భావరాజు స్పందన
- ‘పిల్లలరాజ్యం’ ముఖచిత్ర కర్త, కార్టూనిస్ట్- శ్రీ నాగేంద్రబాబు స్పందన
- పెయ్యేటి శ్రీదేవిగారి కథలు ఆత్మీయ స్పందన
    - శ్రీమతి శోభ వెన్నెలకంటి
    - శ్రీమతి వనజ ఖండవల్లి
    - శ్రీ మధు బైరెడ్డి
- తెలుగు వాహిని సాహితీ సదస్సు ముగింపు, వీక్షకుల స్పందన
- వందన సమర్పణ - శ్రీ సాయి లక్ష్మీనారాయణ గొల్లపూడి


Telugu Vahini - సిడ్నీ తెలుగువాహిని మూడవ సాహితీ సదస్సు Facebook
Vijaya Gollapudi
Sai Gollapudi
Dr. Yallapragada Ra...
Siva Prasad Chavali
Aparna Susarla
Mallik Rachakonda
Aruna Sarma
Ravi Seetharmaju
Lakshmi Pudipeddi
Shankar
Telugu Association Inc. Sydney, Australia
Estd. 1992
Telugu Association Inc.
తెలుగు అసోసియేషన్
zoom






Vamsee Ramaraju
zoom



zoom
Murty Jonnalagedda








సమస్య
“డబ్బు తిన్న చాలు, జబ్బు తగ్గు!”
Siva Prasad C...
నా ప్రయత్నము:
ఆటవెలది
ధరణి దొరకు సీటు ధరకు వైద్యము నేర్వ!
వేల డబ్బు గుంజు వెజ్జరికము!
ప్రజల నడుమ పెట్టుబడిదారి యేర్పాట్లు
డబ్బు తిన్న చాలు, జబ్బు తగ్గు!
zoom



తెలుగు భాషాసేవలో
RGR Telugu Education, Sydney
Teachers
Students
Parents
RGR
zoom
Malik Rachakonda




Tagline King Alapati


zoom









Vijaya Gollapudi
Dr.Yallapragada Ra...
Mallik Rachakonda
Dr Sundaram& Mrs ...
Tagline King Alapat...
Golla
Peyyeti Ranga Rao
Kiran, Sydney
shameer janaki dev...
msdur
Dr k v Krishna KUM...


Vijaya Gollapudi
Dr.Yallapragada Ra...
Siva Prasad Chavali
Aparna Susarla
Malik Rachakonda
Ravi Seetharmaju
Lakshmi's iPad
Lakshmi Pudipeddi
Hema
Dr Sundaram Racha...
Murthy Potukuchi
Tagline King Alapat...
mohan parasu
zoom




**పెయ్యేటి శ్రీదేవి గారి గురించి**

పుట్టిన ఊరు, విద్యాభ్యాసం : నరసాపురం, పశ్చిమగోదావరి జిల్లా.

తండ్రిగారు : శ్రీ అత్రేయపురవు కపిలమల్లేశ్వర స్వామిగారు.

తల్లిగారు : శ్రీమతి లక్ష్మీసుందరీశ్వరీ జ్ఞానప్రసూనాంబ గారు.
(ఆవిడ గొప్ప వేదాంతి. వందలలో ఆధ్యాత్మిక కీర్తనలు వ్రాసిన కవయిత్రి).


భర్తగారు : శ్రీ పెయ్యేటి రంగారావు గారు,
(స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో అధికారిగా పనిచేసారు).
ఆయన రచయిత, కవి, నటుడు.


వారికి ఇద్దరు కుమార్తెలు.


1. శ్రీమతి విజయమాధవి గొల్లపూడి గారు ఆస్ట్రేలియాలో ప్రభుత్వోద్యోగి. ఆవిడ కూడ రచయిత్రి. ఆస్ట్రేలియాలో వాహిని మాసపత్రికకు సంపాదకురాలు.
2. శ్రీమతి కాంతి కలిగొట్ల గారు అమెరికాలో ఫెడరల్ ప్రభుత్వ ఉద్యోగి. వారు కూడ మంచి రచయిత్రి.

పెయ్యేటి శ్రీదేవి గారు బహుముఖ ప్రజ్ఞాశాలి. రచయిత్రి, కవయిత్రి, కార్టూనిస్ట్, గాయని, స్వరకర్త. వారి కథ "ప్రాచీనహోదా" కు సి.పి.బ్రౌన్, స్వాతి వారు సంయుక్తంగా నిర్వహించిన కథల పోటీలో బహుమతి లభించింది. వారి కార్టూన్‌కు, కవితకు కెనడా తెలుగుతల్లి వారు నిర్వహించిన పోటీలలో బహుమతులు వచ్చాయి. వారి కథలు టోరీ (తెలుగువన్) రేడియోలోను, ఆకాశవాణి లోను, సిడ్నీ, బ్రిస్బేన్ (ఆస్ట్రేలియా) లోని తెలుగువారి ఎఫ్.ఎమ్. రేడియోలలోను ప్రసారమైనాయి. వారి నాటకం "శ్రీకృష్ణసాక్షాత్కారం" సిలికానాంధ్ర (అమెరికా) వారి సుజనరంజనిలో ప్రచురితమైనది. వారి కథలు అన్ని తెలుగు పత్రికలలోను ప్రచురితమైనాయి. వారికి "లేఖిని" (రచయిత్రుల సమాఖ్య) వారి మాతృశ్రీ పురస్కారం లభించింది. వారి కథల సంపుటి "బియ్యంలో రాళ్ళు" లోగడ వెలువడింది. "పిల్లలరాజ్యం" వారి రెండవ కథల సంపుటి. వారికి టైలరింగ్ లోను, వంటలలోను ఉన్న ప్రావీణ్యం వేరే చెప్పనవసరం లేదు. కాదేదీ కవితకనర్హం అన్నట్లు, వారు దేని మీదైనా అవలీలగా కథలను అల్లగలరు. బూజులకర్ర, పిన్నీసు, కళ్ళజోడు, ఉత్తరాలస్టాండు... ఇలా అన్నిటి మీదా వారు చక్కని కథలను వ్రాసారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు, స్త్రీలపై జరుగుతున్న అత్యాచారాలకు స్పందించి, ఆవేదనతో వారు ఎన్నో సందేశాత్మకమైన కథలు వ్రాసారు. అలాగే బాబాలు, రాజకీయనాయకులను దృష్టిలో పెట్టుకుని సున్నితమైన హాస్యంతో చక్కని కథలు వ్రాసారు. వారిది ప్రత్యేకమైన శైలి. సమాజంలో జరుగుతున్న సంఘటనలనే వారు హృదయాలకు హత్తుకునేలా కథలుగా మలిచారు.ఈ సంపుటిలోని ప్రతి కథ ఒక ఆణిముత్యం. ఇది ప్రతి సాహిత్యప్రియుల ఇంటను వుండవలసిన పుస్తకం.


సిడ్నీ తెలుగువాహిని మూడవ సాహితీ సదస్సు








Vijaya Gollapudi


Sudha Ma


Telugu Vahini - సిడ్నీ తెలుగువాహిని మూడవ
సాహితీ సదస్సు Facebook
zoom


Athaluri Vijaya
Girija Peesapati
Sudha Ma
Vijaya Gollapudi
Nagendra Babu
mani k
Bhanumathi Ganti
Peyyeti Ranga Rao
Padmini Bhavaraju
Arunasree Joshi
Kanthi Kaligotla
zoom

## సాక్షి దినపత్రికలో తెలుగువాహిని సాహితి సదస్సుపై ప్రచురితమైన వార్తా విశేషాలు

### సిడ్నీ తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలుగువాహిని సాహితీ సదస్సు




సిడ్నీ తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలుగువాహిని మూడవ సాహితీ సదస్సు అంతర్జాలంలో విజయవంతంగా ముగిసింది. ఐదు గంటల సేపు నిర్విరామంగా కొనసాగిన సాహితీ సదస్సులో ముఖ్య అతిథులుగా వంగూరి చిట్టెన్ రాజు, ట్యాగ్ లైన్ కింగ్ ఆలపాటి, డా. మూర్తి జొన్నలగడ్డ, రత్నకుమార్ కవుటూరి, సిడ్నీ తెలుగు అసోసియేషన్ అధ్యక్షులు మధు బైరెడ్డి ఇంకా పలువురు తెలుగువారు పాల్గొన్నారు. ఈ సాహితీ సదస్సులోనే పెయ్యేటి శ్రీదేవి కథల సంపుటి ''పిల్లలరాజ్యం' సామవేదం షణ్ముఖశర్మ అంతర్జాలంలో ఆవిష్కరించారు. శ్రీదేవి కథలపుస్తకంపై  భువనచంద్ర, డా. కె.వి. కృష్ణకుమారి తమ అభిప్రాయాలను తెలిపారు.



గతంలో వెలువడిన 'బియ్యంలో రాళ్ళు' 'పిల్లలరాజ్యం' ఇంటింట ఉండాల్సిన కథా పుస్తకాలని సామవేదం షణ్ముఖశర్మ అభిప్రాయపడ్డారు. పిల్లలరాజ్యం కథలపుస్తకం అంతర్జాతీయంగా మూడు దేశాలలో జూమ్ వేదికగా ఆవిష్కరణ కార్యక్రమం రూపొందించటం జరిగిందని తెలుగు వాహిని కన్వీనర్ విజయ గొల్లపూడి తెలిపారు. భారత్‌లో పిల్లలరాజ్యం కథల సంపుటిని సుధామ ఆవిష్కరించారు. పుస్తక పరిచయం గంటి భానుమతి చేయగా.. పెయ్యేటి శ్రీదేవితో ఆత్మీయ అనుబంధం గురించి పొత్తూరి విజయలక్ష్మి తెలిపారు. సిడ్నీలో మొదటి తెలుగు అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ దుర్వాసుల మూర్తి, పలువురు ప్రముఖులు పెయ్యేటి శ్రీదేవి కథ శైలి, సునిశిత పరిశీలనా శక్తి, సామాజిక బాధ్యతను కలిగిన చక్కని కథలని కొనియాడారు.



తెలుగు వన్ గ్రూప్ అధినేత రవిశంకర్ కంఠమనేని శ్రీదేవి కథలు నాటికలుగా ప్రసారమయ్యాయని గుర్తుచేశారు. కుమార్తెలు విజయ గొల్లపూడి ఆస్ట్రేలియా నుంచి, కాంతి కలిగొట్ల అమెరికా నుంచి ఇంకా శ్రీదేవి భర్త పెయ్యేటి రంగారావు పుస్తక ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రచయిత్రులు సంధ్య గొల్లమూడి, తమిరిశ జానకి, భావరాజు పద్మిని, బంధుమిత్ర సన్నిహితులు పాల్గొన్నారు. 26న జరగనున్న కెనడా అమెరికా సాహితీసదస్సులో కూడా పిల్లలరాజ్యం పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం జరగనుందని కాంతి కలిగొట్ల తెలిపారు.



## కెనడా అమెరికా సంయుక్తంగా నిర్వహించిన సాహితీ సదస్సులో పిల్లలరాజ్యం పుస్తక ఆవిష్కరణ చిత్రమాలికలు








భారతదేశంలో పిల్లలరాజ్యం పుస్తక ఆవిష్కరణ

# పోతనగారి 'గి, గీ'లు

- డా।। ఎల్లాప్రెగడ రామకృష్ణారావు, సిడ్నీ



తెలుగుజాతి పుణ్యాల పంట సహజ పాండిత్యుడైన పోతనామాత్యుడు. ఆ మహాకవి, కారణజన్ముడు. మనకు ప్రసాదించిన అద్భుతమైన ప్రసాదం శ్రీమదాంధ్ర మహాభాగవతము.

"కొందరికి తెలుగు గుణమగు
కొందరికిన్ సంస్కృతంబు గుణమగు; రెండున్
కొందరికి గుణములగు, నే
నందర మెప్పింతు కృతుల నయ్యెయెడలన్"

అని చెప్పిన పోతనామాత్యుడు, శయ్యారమణీయమైన సమాసములతో కూర్చిన పద్యాలు, చక్కని తెలుగు పదాలతో రచించిన పద్యాలు భాగవతంలో అనేకం. అంతేకాదు, తెలుగువారి ఈసడింపులు, ఎకసక్కాలు కూడా పోతన సందర్భోచితంగా ప్రయోగించి హృదయ సన్నిహితుడైనాడు.

తెలుగువారు విసుగుదలలోనో, ఈసడింపులోనో, నిందార్థంలోనో తరచుగా 'గి, గీ' ప్రయోగాలు చేస్తారు. "చెట్టు లేదు, గిట్టు లేదు; నీతులు గీతులు నాకు చెప్పకు" అనడం మనకు తెలిసిందే.

ఈ 'గిగీ'ల ఈసడింపును పోతనగారు సహజసుందరంగా సన్నివేశానుగుణంగా ప్రయోగించారు.

మన సంభాషణల్లో ఈ 'గిగీ'ల ప్రయోగం గురించి చిన్నయసూరి గారు బాలవ్యాకరణంలో ప్రకీర్ణక పరిచ్ఛేదంలో సూత్రీకరించారు.

"నిందయం డామ్రేడితంబు నాద్యక్షరములకు
హ్రస్వదీర్ఘంబులకు గి, గీలగు (ప్రకీర్ణక పరిచ్ఛేదం, 22వ సూత్రం)

కుంభకర్ణుడు-గింభకర్ణుడు - రావణుడు గీవణుడు అనే ప్రయోగాలను ఉదాహరణలుగా పేర్కొన్నారు. మన వ్యవహారానికే వ్యాకరణం సూత్రాలు రచిస్తుంది. 'ప్రయోగ శరణం వ్యాకరణం' అంటారందుకే. వ్యాకరణం అధికభాగం వర్ణనాత్మకంగా, కొన్ని సందర్భాల్లో శాసనాత్మకంగా ఉంటుంది.

ఇక పోతనగారు శ్రీమద్భాగవతంలో ఈ గి, గీలు ఎక్కడ, ఎలా ప్రయోగించారో కొన్నిటిని పరిశీలిద్దాం. సప్తమ స్కంధంలో ప్రహ్లాద చరిత్ర చెప్పబడింది. హిరణ్యకశిపుడు, తన పుత్రుడైన ప్రహ్లాదుడిని విష్ణుభక్తిని మానుకొమ్మని, దానవులకు అనుగుణమైన పద్ధతిలో ప్రవర్తించుమని తొలుత లాలనగా చెప్తాడు-

"నాయనా! మనం దానవులం. మనం ఏం చెయ్యాలంటే, దేవతలను తరిమివేయాలి, దేవతల అధిపతులను నలిపివేయాలి, సిద్ధులను మిక్కిలి వేధించాలి. మునిశ్రేష్ఠుల్ని బాధించాలి. ఇంకా యక్ష, కిన్నర, గంధర్వ, పక్షి, నాగ వంశాధిపతులందరినీ సర్వనాశనం చెయ్యాలి. ఇదీ మన కర్తవ్యం. కానీ నీవు ఏదో మాయతో గుడ్డివాడివైపోతూ హరి, గిరి అని ప్రలాపిస్తావేమి?"

ఈ సందర్భంలో పద్యమిది :

"సురలం దోలుటయో, సురాధిపతులన్ స్రుక్కించుటో, సిద్ధులం
బరివేధించుటయో, మునిప్రవరులన్ బాధించుటో, యక్ష కి-
న్నర గంధర్వ విహంగ నాగపతులన్ నాశంబు నొందించుటో
హరియంచున్ గిరియంచు నేల చెడ మోహాంధుండవై పుత్రకా!" (7-146)

ఎంత చెప్పినా, ఎంత ఘోరంగా శిక్షించినా పెడచెవిని పెట్టిన ప్రహ్లాదుడు, విష్ణువు ఎందెందు వెదకి చూచిన అందందేగలడు అని చెప్పేసరికి హిరణ్యకశిపుడు ఆగ్రహంతో –

"డింభక! సర్వ స్థలముల
అంభోరుహ నేత్రుడుండు ననుచు మిగుల సం
రంభంబున పలికెదవీ
స్తంభంబున చూపగలవె చక్రిన్ గిక్రిన్!" (7-278)

అన్ని చోటులందు హరి ఉంటాడని ప్రగల్భాలు పలుకుతున్నావు. అయితే ఈ స్తంభంలో చూపిస్తావా నీవు స్తుతించే ఆ చక్రిని, గిక్రిని అని ఈసడింపుగా మదాతిరేకంతో 'గిగీ'ల ప్రయోగం చేస్తాడు.

అలాగే అష్టమ స్కంధంలోని వామనావతార ఘట్టంలోని 'గిగీ'లను పరిశీలిద్దాం.

మహావిష్ణువు వామనుడై బలిచక్రవర్తిని మూడడుగుల మేర భూమిని దానమివ్వుమని అడుగుతాడు. బలి చక్రవర్తి అంగీకరించేసరికి, వచ్చినవాడు పొట్టి బ్రహ్మచారిబాలకుడు కాదు, శ్రీమహావిష్ణువే అని తెలిసికొన్న గురువు శుక్రాచార్యుడు బలిచక్రవర్తిని నివారించే ప్రయత్నం చేస్తాడు. ఆ సందర్భంలో పోతనగారు శుక్రాచార్యుని చేత 'గీ' ప్రయోగం చేయించారు.

"కులమున్ రాజ్యము తేజమున్ నిలుపుమీ కుబ్జుండు విశ్వంభరుం
డలతింటోడు త్రివిక్రమ స్ఫురణ వాడై నిండు బ్రహ్మాండమున్
కలడే మాన్పనొకండు, నా పలుకు లాకర్ణింపు కర్ణంబులన్
వలదీ దానము గీనముం బనుపుమా వర్ణిన్ వదాన్యోత్తమా!" (8-586)

అయ్యా! గొప్ప దాతగారూ! నే చెప్పేది చెవులు పెట్టుకుని వినండి. నీ వంశాన్ని, రాజ్యాన్ని, తేజస్సుని కాపాడుకో. ఈ పొట్టివాడి రూపంలో వచ్చినవాడు విష్ణుదేవుడు. త్రివిక్రముడై విశ్వమంతా ఆక్రమిస్తాడు. అప్పుడు ఆపటం ఎవరి తరం కాదు. కాబట్టి ఇప్పుడే ఈ దానం, గీనం ప్రక్కనపెట్టి, ఈ బ్రహ్మచారిని పంపించివేయి అన్నాడు శుక్రాచార్యుడు. ఇక్కడ దానము, గీనము అని శుక్రుని నోట పలికించారు పోతనగారు.

బలిచక్రవర్తి కూడా గురువుగారికి 'గిగీ'లతోటే సమాధానమిచ్చాడు.

అయ్యా! వచ్చినవాడు విష్ణువే అయితే - సమస్త సంపదలకు అధిదేవత అయిన శ్రీమన్మహాలక్ష్మి కొప్పుపై, కొంగుపై, పాదాలపై, పాలిండ్లపై, చెంపలపై వివిధోచిత రీతుల ప్రవర్తించే మహావిష్ణువు చేయి క్రింద ఉండటం, నా చేయి దాతగా పైన ఉండటం అనేది శ్రేయస్సు కాదా, మహాభాగ్యం కాదా! ఈ రాజ్యము గీజ్యము శాశ్వతమైనట్టివా? ఈ శరీరం మాత్రం నశించిపోకుండా ఉంటుందా? అన్నాడు.

ఆ పద్యమిది :

"ఆదిన్ శ్రీ సతి కొప్పుపై, తనువుపై, అంశోత్తరీయంబుపై
పాదాబ్జంబులపై, కపోలతటిపై, పాలిండ్లపై నూత్న మ
ర్యాదం జెందుకరంబు క్రిందగుట, మీదై నా కరంబుంట మే
ల్గాదే! రాజ్యము గీజ్యమున్ సతతమే, కాయంబు నాపాయమే!" (8-592)

ఈవిధంగా పోతనామాత్యుడు తన మహాకావ్యంలో కూడా మన మాటలనే ప్రయోగిస్తూ జాతి జనులు హృదయ సన్నిహితుడై చిరస్థాయిగా నిలిచియున్నాడు.

❖❖❖❖❖




❖❖❖❖❖

# దసరా పద్యాలు

-శ్రీమతి చావలి విజయ, సిడ్నీ



ఆ.ధవళ వస్త్ర శోభ ధరణిన వెలుగొను
కరము పట్టు పు స్తకమ్ము సత్య
వాక్కు వరములిచ్చు వాగ్దేవి పూజింప
వీణ ధారి వాణి విద్య నొసగు.

తే.దమన మహిషు పోరు నణచిన దుర్గయె
సకల శక్తి నొసగు శాంతితో నవ
రాత్రి పూజ జరుగు రావణ దహనము
లు, దసరాల కొలువులు సరదాల

ఆడగ జాతరన్ మెరిసె భామలు యంచుల పట్టు చీరలన్
పాడిరి నిత్య జీవనపు పాటుల పాటలు సంతసమ్ముగనన్
వేడిరి చుట్టు చేరి మరి వేడుక పేర్చగ గోపురాకృతిన్
వాడిన పువ్వులే తగును భామలకున్ బతుకమ్మ తీర్చగన్.

ఆ. నిత్య పూజ సేయ నీరజ నేత్రియై
అభయమిచ్చు జనులకాదిశక్తి
లలిత మోము చూడ లావణ్య దేవత
జగము కాచు దయను జనని లలిత

తే.విద్య మొదలుపెట్టశుభము విజయ దశమి
ధైర్య మొసగుగ పూజింప దైవముకద
ఆయు ధముల పూజించిన పాండవులును
విజయ శుభముల కాంచిన వీరు లుకద!

తే.దరువు జోడుగ పులి వేష ధారి చిందు
సంబరాల కోలాటల సందడి నవ
రాత్రి బొమ్మల కొలువులు, రంగు చీర
మెరియు దసరాల రోజుల మేటి మహిళ.

సీ. ముగ్గురమ్మల కూడె మూల కారణ శక్తి
దుష్ట సం హారిణి దుర్గ మాత
సకల భాగ్యమొసగు శంకరి సన్నుతిన్
శ్రీచక్ర పురవాసి చింత తీర్చు
ముక్తినిచ్చునుమాత ముదము సేవలొనర్చ
అన్నపూర్ణయె కాదు ఆది శక్తి
కామితముల తీర్చు కామేశ్వరీ పూజ
గానభజనసేయ కలుగు శాంతి.

# సర్దుబాటు..

శ్రీమతి షామీరు జానకీ దేవి, హైద్రాబాద్

"మమ్మీ... నాకు ఇక్కడ ఉండ బుద్ధి కావడం లేదు... నేను వచ్చేస్తా..." పొద్దున్నే కూతురి దగ్గర నుండి ఫోన్...

ఫోన్ అలాగే పట్టుకుని నిశ్చేష్టురాలైంది శైలజ... ఇదేంటి కొత్తగా కాపురానికి వెళ్ళింది... అంతా బాగానే జరిగింది...

పెళ్ళికి ముందు వాళ్ళ ఇంటికి వెళ్ళి కూతురు అక్కడ ఉండగలదా అని చూసుకున్నారు.. పెళ్ళి చాలా బాగా చేసారు... ఒక్కతే కూతురు అవడం వల్ల ఎక్కడా లోపం లేకుండా అందరూ మెచ్చేలా పెళ్ళి చేసారు...

అబ్బాయి మధు చాలా మంచివాడు.. మంచి ప్యాకేజీతో ఎమ్ ఎన్ సి లో చేస్తున్నాడు.. అతనికి ఒక్కతే చెల్లెలు పేరు కావ్య... తనకు కూడా మ్యారేజి అయింది... వాళ్ళు బెంగళూరులో ఉంటారు.. చిన్న కుటుంబం చక్కగా కలిసి పోతారులే అని అనుకున్నారు శైలజ, మనోహర్...

"ఏమైంది.. తల్లీ..." కూతురిని లాలిస్తున్నట్లుగా అడిగింది...

"నిన్న నేను బయట డిన్నర్ చేద్దామని అడిగాను... మధు రాలేదు... నాకు రోజు ఈ ఫుడ్ తినబుద్ధి కావడం లేదు... వీళ్ళకు ఎంతసేపు అన్నం, ఆవకాయ... ఇదేనా... నాకు నచ్చట్లేదు..." చాలా ఖచ్చితంగా ఉంది తన గొంతు...

"నీకేమైనా తినాలి అనిపిస్తే నువ్వే, స్వయంగా చేయవచ్చుగా..." పని అంటే వెనుకకు తగ్గే కూతురు ఏమంటుందో వినాలి అన్నట్లుగా అడిగింది...
"నేను చేస్తే వాళ్ళు తినరు... వాళ్ళకు ఉల్లిపాయలు వెయ్యకూడదు... మనం ఇంట్లో ఎంచక్కా పచ్చళ్ళలో పచ్చి ఉల్లిపాయలు తినేవాళ్ళం..." మళ్ళీ కంప్లైంట్... నిజమే కదా ఆడపిల్ల అత్తవారింట్లో పునరుజ్జీవనం సాగించాలి...

తను ఇంటర్ చదువుతున్నప్పుడు హాస్టల్లో ఉంచింది... అక్కడ ఫుడ్ నచ్చలేదు వచ్చేస్తా అని గొడవ చేస్తే తనూ, మనోహర్ ఆమెతో హాస్టల్లో ఉండి అక్కడ వాళ్ళ భోజనం తిని వచ్చారు... బాగానే వుందికదా అనుకున్నారు... ఆమెతో అప్పుడు హాస్టల్లో ఉండబట్టో, లేక తనకు తాను ఆలోచించుకుని మారిందో తెలియదు కాని అప్పుడు సమస్య అలా పరిష్కారం అయింది...

కాని ఇప్పుడెలా..
"నువ్వు తొందరపడి రాకు మేమే వస్తాం" అంటూ కూతురికి నచ్చ చెప్పింది..

సాయంత్రం భర్త రాగానే ఇద్దరూ మాట్లాడుకున్నారు... మనోహర్ తన మాటల్లో "మా కొలీగ్ కూతురు ఇలాగే చేసింది... అత్తగారింట్లో ఉండలేక ఎప్పుడూ నేనే ఉండాలా నువ్వు కూడా మా ఇంట్లో ఉండాలి రా... అంటూ మొగుడ్ని తీసుకుని


వచ్చేసింది... పాపం అబ్బాయి తల్లిదండ్రులు ఇది భరించలేక ఒకటే బాధ... అంతా సమానమే అంటూ ఇలాంటి కొత్త ఆచారాలు కూడా మోసుకొస్తున్నారు మీ ఆడవాళ్ళు..." వ్యంగ్యంగా ఉంది అతని గొంతు...

"అవును కొంతమంది అమ్మాయిలు ఇలానే ఉన్నారు... ఎటూ నిర్ణయం తీసుకోలేక మగపిల్లలు డైవోర్స్ తీసుకుంటున్నారు... మన ఇంట్లో ఇలా జరగవద్దు... మనమిద్దరం వెళ్ళి అక్కడ రెండు రోజులు ఉండి వద్దాము... ఇంతకు ముందు హాస్టల్లో ఉన్నాము కదా.. అలాగే ఇప్పుడూనూ..." పరిష్కార దిశగా సలహా ఇచ్చింది శైలజ...

భార్య సమయస్ఫూర్తికి మెచ్చుకుంటూ "అలాగే... నేను లీవ్ పెడతాను... కొన్ని సమస్యలకు పరిష్కారం, అనుభవిస్తేనే దొరుకుతుంది..." అంటూ మనసంతా తేలిక చేసుకుంటూ ఒక స్త్రీ మనసు ఇంకొక స్త్రీకే అర్థమవుతుంది అనుకున్నాడు...

ఉమ్మడి కుటుంబంలోని సౌలభ్యత గురించి కూతురుకి వివరించి, కొన్నిసార్లు సర్దుకునిపోవాలని, అందులోని ఆనందాన్ని అనుభవించాలని చెప్పింది... అత్తమామలు అందరూ చెడ్డవారు కారని, వారి మంచితనాన్ని అర్థం చేసుకోవాలని చెప్పింది...

❖❖❖❖❖



❖❖❖❖❖

ACHIY HOMES
Your Happiness is Our Satisfaction BL No. 323075C
HIA 0431081640
www.achiyhomes.com.au Email: info@achiyhomes.com.au

Custom Built Homes
Dual Occupancy/Duplex
House & Granny Flat
Granny Flat
Knock Down & Re-Build

❖❖❖❖❖

# నా మంచి కలమా..!

శ్రీమతి విజయ గొల్లపూడి, సిడ్నీ, ఆస్ట్రేలియా



మనసులో భావాలను కాగితంపై పెట్టాలని ఆశ
రాద్దామని కాగితం కలం అందుకోగానే
కలం రాయనని మొరాయిస్తుంది
మనసులో ఆలోచనలు పక్కదారి మళ్ళుతాయి
పుస్తకం వెనకాల  కలం తో పిచ్చిగీతలు గీస్తాను
అప్పుడు ఆ  కలం  నవ్వుతూ
కాసేపు రాసుకో అని బేరాలాడుతుంది
సరే రాయకపోతానా అని
అదే కలం తో పట్టుదలగా రాయడం మొదలెడతాను
ఇంతలో రాయాలనుకున్న నా మనోభావాలు
వంకరటింకరగా జిగ్జాగ్ రీతిలో సాగుతాయి
మళ్ళీ నా చేతిలో కలంతో, కాగితంపై
అక్షరాలు రాసి, రాయక, కనబడి, కనబడక అరకొరగా దర్శనమిస్తాయి
ఆ పెన్ను మీద విపరీతమైన కోపం వస్తుంది
నా దస్తూరి చూసి నాకే చికాకు అనిపిస్తుంది
నా సమయం నన్ను చాలెంజ్ చేస్తుంది
ఇంకా రాయాలని ఆరాటమేనా అని
ఏం రాస్తావులెద్దు, హాయిగా ముసుగేసుకుని పడుకోరాదా అని పక్కనున్న దుప్పటి కవ్విస్తుంది
ఇలాకాదుగాని ఆ ఏమరపాటుతనాన్ని వదిలి
అదిగో అక్కడే కొత్త పెన్నులు మరో సంచీలో ఉన్నాయి కదా అని చూసాను
**ఒక ఘడియ గడిచెనా, రోజు గడిచెనా, రేయిమించినా అది తిరిగిరాదు**
**చేజారనీకు సమయాన్ని**
**అందుకో క్షణాలనీ, కాలాన్ని నీ చేతులోకి తీసుకో**
**ఆలోచనలకు అక్షరరూపమివ్వు** అని అంతరాత్మ బోధిస్తుంటే,
కథరాయడానికి ఉపక్రమించాను
మనసు ముచ్చటపడె ఆలోచనలకు వేదిక దొరికినందుకు, దాహార్తి తీరినందుకు
**ఓ నా మంచి కలమా!** అనుకుంటూ చేతిలోని కలాన్ని ఇష్టంగా కనులకు అద్దుకున్నాను!

❖❖❖❖❖

# పరమాత్మా!

శ్రీ పెయ్యేటి రంగారావు, నార్త్ కరోలినా



**పరమాత్మా, ఓ శ్రీరామా!**
పరంధామ, ఓ జానకిరామా! ||

కరుణ కలుగదా ఇకనైనా?
జాలి వేయదా నాపైన?
మోహపాశముల త్రెంచగరాదా?
భవబంధమ్ముల బాపగరాదా?
ఎన్నాళ్ళని, ఎన్నేళ్ళని
ఎన్ని తరాలని, ఎన్ని యుగాలని
జనన మరణముల పడవైచెదవు?
భవబంధమ్ముల బాధలిడెదవు? ||

కన్నుల నీరిది ఇంకకున్నది
మనసున వేదన మాయకున్నది
నీ పదములకే మ్రొక్కితినయ్యా
నీవే దిక్కని నమ్మితినయ్యా||

సంచితమనకు, ఆగామి యనకు
కర్మల ఫలముల అనుభవమనకు
కర్మలన్నిటిని నీకర్పించితిని
ఫలమెంచకనే చేయుచుంటిని ||

పుణ్యము చూడకు, పాపము గాంచకు
తాపము బాపగ లోపములెంచకు
రామా ఇది నా చివరి జన్మగా
వరమిడుమయ్యా, మోక్షమీవయా ||

❖❖❖❖❖

# కవిత్వం - వ్యక్తిత్వ వికాసం

డా. మూర్తి జొన్నలగెడ్డ, సౌత్ పోర్ట్, యునైటెడ్ కింగ్డమ్
సమ్మోహన వైద్య శాస్త్ర నిపుణులు

.

కాల మానాన్ని అనుసరించి, 19వ శతాబ్ది నుండి వ్రాయబడ్డ సాహిత్యాన్ని ఆధునికం అని చెప్పవచ్చు. అయితే ఆధునిక కవిత్వ ఆద్యులు మరియు జగత్ప్రసిద్ధికెక్కిన రాయప్రోలు, గురజాడ, శ్రీ శ్రీ మొదలగు వారి కవిత్వంలో వ్యక్తిత్వ వికాసం గూర్చి లెక్కకు మిక్కిలి ప్రసంగాలు జరిగాయి కాబట్టి, వారికి గౌరవాభివందనాలర్పించి, ఆ తరువాత తరాల కవులను పరిశీలిద్దాం. అయితే అట్టి కవిత్వంలో వ్యక్తిత్వ వికాస ధోరణులు ఎలా ఉన్నాయో పరిశీలించే ముందు, దానియొక్క ప్రయోజనం ఏమిటని ఆలోచిద్దాం. అసలు వ్యక్తిత్వం అంటే ఏమిటి? అది ఎందుకు వికసించాలి? వ్యక్తిత్వం అనేది ఒక ప్రత్యేక ఉనికి. అది అలాగే ఎందుకు ఉండాలి? ఎందుకు ఉంది? అన్న ప్రశ్నలకు ఇదిమిద్ధంగా సమాధానం ఇవ్వలేము. అలా చెప్పలేకపోవడమే వ్యక్తిత్వం అని కూడా మనం చెప్పుకోవచ్చు. ఆ దిశలో విశ్లేషించుకుంటూ పోతే ఇది మనస్తత్వ శాస్త్ర ప్రసంగం అవుతుంది.

అందువలన మనం మరల మన పరిధిలోకి వచ్చి, అసలు వ్యక్తిత్వం వికసించడం అంటే ఏమిటి? అలా జరగడంవల్ల ఏం ఒరుగుతుంది? అని ఆలోచిద్దాం! వికసించడం అంటే వృద్ధి చెందడం, నలుగురికీ తెలియడం లేక గుర్తింపు పొందడం అని చెప్పుకోవచ్చు. అలా జరగడం వల్ల ఆ వ్యక్తికే కాక, ఆ సమాజానికే గొప్ప ఉపకారం జరిగే అవకాశం ఉంటుంది.

సృష్టిలో సమస్తం సవ్యంగా సాగుతూ, జనులందరూ సర్వ సమర్ధులుగా ఉంటూ, సుఖ సంపదలలో తులతూగుతూ ఉంటే, ఏ ఒక్కరి వ్యక్తిత్వం ప్రత్యేకంగా వికసించవలసిన అవసరం లేదు. ఉదాహరణకు మీ యొక్క వాహనంలో ఇంధనం మీరు ఆశించినంత దూరం తీసుకు వెళ్ళకపోతే, ఆ లోపం సరిదిద్దుకోడానికీ, మీ వాహనం నుండి పూర్ణ ప్రయోజనం పొందడానికీ ప్రయత్నిస్తారు. నా వాహన సామర్ధ్యం ఇంతే అని విరమించకుండా ప్రయత్నించడాన్ని మనం వ్యక్తిత్వ వికాసం అని చెప్పుకోవచ్చు.

మళ్ళీ మన వాహనం ఉదాహరణ తీసుకుంటే, కొన్ని లోపాలు మీరే సులభంగా గ్రహించి సరి చేయగలరు. మరి కొన్ని వేరే వ్యక్తుల సలహా తీసుకుని సరి చేసుకో గలరు. కొన్ని సందర్భాలలో తప్పనిసరిగా మరమ్మత్తు దారుల సహాయం తీసుకోవాలి. అదే విధంగా వ్యక్తిత్వ వికాసం సాధించాలంటే వివిధ స్థాయిలలో ప్రయత్నిచవలసి ఉంటుంది. పైన పేర్కొన్న వివిధ స్థాయిలలో కవిత్వం లేక సాహిత్యం దోహద పడగలదు.

చెట్టుమీద కాయలకు తెలిదు, సముద్రంలో ఉప్పుని గ్రహిస్తే వాటికి ఒక విశిష్టమైన అస్థిత్వం సిద్ధిస్తుందని! ఆ చెట్టుమీద కాయలకు ఆ ఉప్పుని పరిచయం చేసే వాడే కవి. ఆ విధంగా సమాజంలో వ్యక్తిత్వ వికాసం కలుగజేయడంలో కవులు విశిష్ట పాత్రను పోషిస్తారు.

కవిత్వం అనేది అనుభూతికి సంబంధించిన విషయం అని పెద్దలు సెలవిచ్చారు. కవులు అందరూ పొందే అనుభవాలనే పొందుతారు. కాని వాటిని వారు ఆస్వాదించి, ఆనందించే తీరు వేరు. వారు ఒక అనుభవాన్ని ఎద లోతుల్లో నాటితే, మది ఎల్లలు దాటి పరిమళించిన మల్లెల సౌరభమే కవిత్వం అని చెప్పుకోవచ్చు. అందువలనే కవిత్వం జనులను ఉత్తేజ పరచి వారి వ్యక్తిత్వ వికాసానికి దోహద పడుతుందనుకోవచ్చు.

మనం ఇంతకు ముందు ఉదహరించిన విధంగా చీకటిని నిందించుకుంటూ ఉండిపోకుండా, చిరు దివ్వెనైనా వెలిగించే ప్రయత్నం చెయ్యడాన్ని వ్యక్తిత్వ వికాసంగా ఉదహరించవచ్చు. అటువంటి చిరు దివ్వెలెన్నో కలిసి కంచు కాగడాగా వెలిగినపుడు మన గమ్యం, దాన్ని చేరుకునే మార్గాలు తేట తెల్లమౌతాయి. సమాజంలో కవి సాధారణంగా ఆ దివ్వె వెలిగించే వాడిగా ఉంటాడు. దానికి మనం చిన్న

ఉదాహరణ చెప్పుకోవాలంటే, ఒక్క వందేమాతర గీతంతో జాతినంతా ఒక్క తాటిపై నిలిపి దేశ స్వాతంత్ర్యం వైపు సమాజాన్ని అడుగులు వేయించినది ఒక కవి!

మానసిక శాస్త్ర ప్రకారం చూస్తే వ్యక్తిత్వ వికాసంలో కొన్ని దశలున్నాయి.

అవి, మొదటిగా మనలోని మంచి గుణాలు, బలహీనతలు మనం తెలుసుకోవడం.

తరువాత వాటిపై ఆధారపడి మన వ్యక్తిగతమైన జీవితాశయాలు నిర్ధారించుకోవడం.

సంభాషణా చాతుర్యం పెంపొందించుకొనడం.

మన ఆశయాల వైపు పయనించడం

ఆందోళన, వత్తిడులు తగ్గించుకోవడం

మరియు అసలైన ఆనందం పొందడం

పైన పేర్కొన్న అన్ని దశలలోనూ కవిత్వం తన వంతు సహాయ పడగలదు. వ్యక్తిత్వ వికాసంలో కవుల, కవిత్వం యొక్క పాత్రను నిర్ద్వందంగా స్థాపించాం కాబట్టి, ఆధునిక కవిత్వంలో వ్యక్తిత్వ వికాసపు పోకడలు ఎలా ఉన్నాయో కొన్ని ఉదాహరణలతో పరిశీలిద్దాం!

ముందుగా హాస్య కవిత్వం. ప్రయోజనకరమైన హాస్య కవిత్వం, చేదు మందు దాచిన తీపి గుళిక లాంటిది. ఒక వైద్యునిగా, ఇది ప్రభావితమైన విధానం అని నేను నమ్ముతాను.

నల్లాన్ చక్రవర్తుల శేషాచార్లు గారు 'కదళీ విలాపం' రాశారు.

అందులో కవి, "నీ తొక్క మీద కాలు వేస్తే వెల్లకిలా పడగొడతావు నీకెంత పొగరు" అన్నారు అరటి పండుతో. అపుడు అరటి పండు అంటుంది,

“నన్ను చేజదీసి నా ఆస్తి కబళించి
విసరి వైచె ఎవడో వీధిలోన?
పౌర బాధ్యతలను పాటించడాయె నా
పైన తప్పు నెట్టు పాడి యౌనె?”

ఆ విధంగా నిజాన్ని ఒక బాధ్యత గల పండుచే పలికించారు.

ప్రముఖ కవి ఆరుద్ర గారు,  మద్యపాన నిషేధ విషయంలో,

“కొన్ని రాష్ట్రాలలో మద్యపానం
కూడదనే సర్కారు వారి నిషేదాబిమానం
నిషేధించ కూడదా దోమల రుధిర పానం
కుషీగా ఉంటుంది రాత్రిళ్ళు నా ప్రాణం”

అంటూ ప్రభుత్వాలు, ప్రజా శ్రేయస్సు కోసం చేసే పనులలో ప్రాధాన్యత ఎట్టి విషయాలకు ఉండాలో సున్నితంగా ఎత్తి చూపారు.

కోనసీమ కవి కోకిల శ్రీ వక్కలంక లక్ష్మీపతి రావు గారి కవిత్వంలో అణువణువునా వ్యక్తిత్వ వికాస ఆణిముత్యాలు పొదిగి ఉంటాయి.

అసలు త్రోవ అనే కవితలో,

"ఈ శరీరం ఉప్పు సముద్రం
అందుకే ఇందులో పొంగే నీరు ఉప్పన
ఈ సముద్రంలో ఎక్కడో ఉంది జ్ఞాన రత్నం
అది కనబడాలంటే నాలో నేను ఈదాలి"

అంటూ మానసిక వికాసంలో ప్రాథమిక స్థాయినుండి మొదలు పెట్టి,

"ఆనంద తీరాలకు పయనించాలను కున్న నన్ను
నరకానికి చేరుస్తుంది నా మనసు నావ
అపుడు నాకు తెలిసి వస్తుంది
ఆనందానికి అసలు త్రోవ"

అంటూ మానసిక వికాస తారాస్థాయికి చేరారు.

ఆచార్య సి. నారాయణ రెడ్డి గారి కవితలు మానవత్వానికి పెట్టింది పేరు. ఒక కవి ఎలా ఉండాలో, సమాజాన్ని ఎలా జాగృతం చెయ్యాలో వారు సూటి మాటల్లో చెప్పారు. ఉదాహరణకు,

"నా పేరు కవి
ఇంటి పేరు చైతన్యం
ఊరు సహ జీవనం
తీరు సమ భావనం
నా వచనం బహు వచనం
నా వాదం సామ్యవాదం
కవిత్వం నా మాతృ భాష
ఇతివృత్తం మానవత్వం"

ముందరి తరం కవులలో అత్యంత కరుణామయుడిగా శ్రీ బాల గంగాధర్ తిలక్ గార్ని అభివర్ణించ వచ్చు. ఉదాహరణకు, మేగ్నా కార్టాలో,

"మేం మనుష్యులం
మేం మహస్సులం
మాకు దాస్యం లేదు
మాకు శాస్త్రం లేదు
మాకు లోకం ఒక గీటు రాయి
మాకు కరుణ చిగురు తురాయి
మేం పరపీడన సహించం
మేం దివ్యత్వం నటించం"

అంటూ మానవతా వాదాన్ని మహోన్నత శిఖరాలపై నిలిపారు.

ఖాదర్ మొహియుద్దీన్ గారు, వివక్షతకు గుర్తైన ఆవేదనలో,

"నేను పుట్టక ముందే
దేశ ద్రోహుల జాబితాలో
నమోదై ఉంది నా పేరు
కన్న బిడ్డను సవతి కొడుకుగా
చిత్రించింది చరిత్ర"

అంటూ దేశ భక్తిని చాటారు.

ఈ తరం మేటి కవి శ్రీ అఫ్సర్ మొహమ్మద్ గారు సారంగ అనే పత్రిక నడుపుతున్నారు. సామాన్యుల అగచాట్ల గురించి, జాతీయతా భావాల గురించి, మానవతా వాదం గురించి వారు చక్కని కవితలెన్నో రచించారు. ఉదాహరణకు,

"జండాలో జాతీయ గీతాలో
పార్టీలో రాజ్యాంగాలో రాజ్యాలో
వోటు హక్కులో ఎన్నయినా ఉండనీ
గుప్పెడు మెతుకులే రాజ్యాంగం మాకు
గుక్కెడు నీళ్ళే జాతీయ గీతం మాకు"

అంటూ జన సామాన్య నైజాన్ని జగతికి వివరించారు.

సమాజ రుగ్మతలను నిర్మూలించే కవి వైద్యునిగా నా బాధ్యత నాకు ఎంతో తృప్తినిస్తుంది. ఆ విధంగా నేను రచించిన కొన్ని ఉదాహరణలు మీతో పంచుకుంటాను.

'తెలుగు వెలుగులు' అను కవితలో, విదేశీ తెలుగు వారి పోకడల గూర్చి ప్రస్తావిస్తూ, జీవితంలో ఎన్నో విజయాలు సాధించి, ఆ గర్వంలో డబ్బుకి తప్ప అన్నిటికీ దూరమైన ఒక వ్యక్తికి జ్ఞానోదయం అయ్యే సందర్భంలో వాక్యాలివి.

"ఒక రాత్రి కలలోను
ఆ దేముడు అనియేను
ఇన్నాళ్ళుగ ఇన్నేళ్ళుగ
నీలోను నీవేను
ఇకనైనా ఇపుడైనా
నా మాటను మరి విను
పంచుకుంటె పెరిగేను
సుఖాలన్ని అందరితోను
పంచుకుంటె తరిగేను
కష్టాల బరువేను
నలుగురితో కలిస్తేను
అందరికీ పండగేను
ఊరంతా సందడేను
వాడంతా విందులేను
జగదేక కుటుంబముగను
జనులందరు జీవించినను
పుడమి తల్లి పులకించును
ఈ సృష్టి కర్త హర్షించును"

డ్యూయల్ సిటిజెన్ కవితలో,

"సమస్త జాతుల సమిష్టి సేనలే
వ్యవస్థ పీడను వదిలించునులే
విద్రోహ శక్తుల వేరులు తెంచులే
విశ్వ శాంతికి ఊడలు దించులే"

అంటూ నవ సమాజంలో వసుధైక కుటుంబపు ఆవశ్యకత గూర్చి చెప్పడం జరిగింది.

కోవిడ్యుక్త ధర్మం కవితలో

"దుర్బల నిర్బల వయో వృద్ధుల
దీర్ఘ వ్యాధీ బాధా గ్రస్తుల
మట్టు పెట్టుట అధర్మ యుద్ధం

గెలిచి నిలిచిన భావి పర్వం
లోక ముడిచిన కాల గర్భం
ఓ వైరీ నీకిది నమస్కార బాణం
నే గెల్చెద నా జనుల ప్రాణం"

అంటూ ప్రజా శ్రేయస్సుకు ప్రతిన పూనడం జరిగింది.

ప్రజా స్వామ్యానికి మూల ప్రాణాలైన ఎన్నికలు ఒక ప్రహసనం కింద మారడం చూచి, చుక్కెదురు అనే కవితలో,

“వోటేసేందుకు
గొంతు లోకి చుక్క
వోటేసినందుకు
వేలు మీదకి చుక్క
ప్రజాస్వామ్యంలో
వోటరుకి
ఎటు చూసినా చుక్కెదురే!”

అంటూ పెదవి విరవడం జరిగింది.

మనం ముందుగా అనుకున్నట్లు తమ వాహనాన్ని కొన్ని సార్లు మరమ్మత్తు దార్ల వద్దకు తీసుకు వెళ్ళ వలసి వచ్చినట్లు, వ్యక్తిత్వ వికాసం కోసం కొన్ని సార్లు, కొంత మందికి నిపుణులు ప్రత్యేక శిక్షణ ఇవ్వవలసి వస్తుంది. అటువంటి శిక్షకుల ఉద్దేశ్యం కూడా సమాజ శ్రేయస్సే కాబట్టి వారి స్థానం, గౌరవం వారికి ఉంటుంది. ప్రాథమిక స్థాయిలో వ్యక్తిత్వ వికాస సాధనకి కవిత్వం ఎంతో సహాయ పడుతుంది కావున దానిని సులభ రీతిలో జనుల మధ్యకు తీసుకు వెళ్ళే బాధ్యత మనందరిదీ అని మరొక్క సారి విజ్ఞప్తి చేస్తున్నాను.

❖❖❖❖❖


# శ్రీరామ

శ్రీమతి ఉషాశ్రీదేవి శ్రీధర,సిడ్నీ

ఉత్పలమాల:

ఎవ్వని రామరామ యని ఇంతగ కీర్తన చేతురందరా/
మువ్వల చిన్ని బాలుడు సుపూజిత కోసల రాముడంత టన్/
సవ్వడి చేయుచున్ కమల సాదృశ నేత్రుడు రాజహంస తో/
పువ్వుల తోటలో వడిగ పూర్తి గ నాటలనాడి నాడహో||

❖❖❖❖❖




❖❖❖❖❖


Adyar Ananda Bhavan
SWEETS & SNACKS
SYDNEY
A2B
VEG. RESTAURANT
Adyar Ananda Bhavan
OUR DELICIOUS FOOD AT YOUR CITY
Vegetarian Restaurant
Multi Cusine
Adyar Ananda Bhavan brings you exciting vegetarian food, making us a perfect place for dining with family or just a quick bite on the go. Food at our pure vegetarian restaurant is made using the fresh ingredients ensuring that we serve the healthiest food. For serving superior quality food at fair prices, Adyar Ananda Bhavan is reckoned among the best veg restaurants in Chennai and all over India and abroad.
Call Us At
(+02) 9633 2767
ORDER NOW
116 Wigram St
Harris Park
www.a2bsydney.com.au

❖❖❖❖❖


AMARAVATHI
DINE IN • RESTAURANT
Opening Hours
Mon-Sun: 11:00 am – 10:30 pm
Contact Details
AMARAVATHI Harris Park
42 Marion Street, Harris Park NSW 2150
02 8606 2279
AMARAVATHI Wentworthville
Shop 3 / 1-5 Dunmore Street, Wentworthville NSW 2145
02 8606 3333

❖❖❖❖❖

## ఆస్ట్రేలియాలో అమెరి'కంగారు' కథ

--వంగూరి చిట్టెన్ రాజు, హ్యూస్టన్, టెక్సస్



ఆస్ట్రేలియా అనగానే చాలా మందికి ముందు కంగారు, పెంగ్విన్, క్రికెట్టూ గుర్తుకొస్తాయి. ఇది వరలో నాకూ అలాగే ఉండేది కానీ రెండేళ్ళ క్రితం సింగపూర్ లో 5 వ ప్రపంచ సాహితీ సదస్సు అయ్యాక ఆరో సదస్సు ఆస్ట్రేలియాలో పెడితే బావుంటుందీ అనిపించడం మొదలు పెట్టింది గత రెండేళ్లగా. ఇక ఆస్ట్రేలియా అనగానే ఆ కంగారూ, పెంగ్విన్నూ ఎగిరిపోయి కంగారుగా అక్కడ తెలుగు వాళ్ళు ఎంత మంది ఉన్నారు, అందులో రచయితలు ఎంత మందీ అనే నా బుర్రలో క్రికెట్టు మొదలయింది. మొత్తానికి రాబోయే నవంబర్ 3-4, 2018 తారీకులలో మెల్బోర్న్ మహా నగరంలో వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా వారి 6వ ప్రపంచ తెలుగు సాహితీ సదస్సు అక్కడి ఆస్ట్రేలియా తెలుగు సంఘం, ఇండియాలో లోక్ నాయక్ ఫౌండేషన్ ల సహకారంతో నిర్వహించడానికి అందరూ ఒప్పేసుకున్నారు. బాగానే ఉంది కానీ 'కాంట్రాక్ట్ ఒప్పుకున్నాక ఎత్తెంత, లోతెంతె, వెడల్పెంత దగ్గరుండి సూసుకోవాలి గందా' అని అమెరికానించి నేనూ, ఇండియా నించి మరొక పెద్దాయనా ఆ మెల్బోర్న్ మహా నగరం ఆగస్ట్

రెండో వారంలో వెళ్లి వచ్చాం. నా ప్రాణాలకి అది అమెరికా నుంచి రానూ, పోనూ ఐదు రోజులు ప్రయాణం కానీ అక్కడ ఉన్నది మూడు రోజులే! అదే నేను మొదటి సారి అక్కడికి వెళ్ళడం.

తమాషా ఏమిటంటే...ఇండియా కంటే రెండున్నర రెట్లు వైశాల్యం ఉన్న ఆస్ట్రేలియాలో మొత్తం జనాభా అంతా కాకినాడ నుంచి కరీం నగర్ దాకా ఉన్న వాళ్ళ కంటే తక్కువే. పైగా వాళ్ళలో సగం పైగా... ..అంటే సుమారు కోటి మంది సిడ్నీ, మెల్బోర్న్ నగరాలలో సర్దేసుకున్నారు. ఇక మెల్బోర్న్ లో తెలుగు వాళ్ళు మహా అయితే పది వేల మంది ఉంటారు...ట. వాళ్ళలో తెలుగు 'తెగులు' ఉన్నవాళ్ళు పదో వంతు ఉంటారేమో. ఆ పదో వంతులో మరో పదో వంతు తెలుగు వాళ్లకి కాస్తో, కూస్తో భాషాభిమానం ఉంటుంది కాబట్టి వాళ్ళ కోసమే ఈ ఆర్భాటం అంతానూ. మిగిలిన 90 శాతం వాళ్ళందరికీ ఏ తమన్నానో, మహేష్ బాబునో పిలిచి చూపిస్తే చాలు. వారి జన్మ తరిస్తుంది. ఇక వాళ్ళ చేత రెండు గెంతులు..అనగా స్టెప్పులు కూడా వేయించారో...వారి ఆనందం చెప్పక్కర లేదు. ఆస్ట్రేలియా ఏమిటి లెండి. అమెరికా తో సహా ప్రపంచం అంతటా ఇదే ధోరణి. అప్పుడప్పుడు మంచి గిరాకీ ఉన్న స్వామీజీలకి కూడా హాలు నిండుతుంది. ఇక సాహితీ సభలకి హాలు నిండాలంటే దానికి ఓ చిదంబర రహస్యం ఉంది...అదేమిటంటే పది మంది మాత్రమే పట్టే చిన్న హాలు తీసుకోవడమే.

ఇక హ్యూస్టన్ లో బుధవారం సాయంత్రం హ్యూస్టన్ లో బయలుదేరి మెల్బోర్న్ ఎయిర్ పోర్ట్ లో శుక్రవారం పొద్దున్న ఏడు గంటలకి దిగాను. ఆ రోజు పని దినం కాబట్టీ, నేను అనామకుడిని కాబట్టీ స్థానికులు ఎవరూ దండలు పట్టుకుని ఎయిర్ పోర్ట్ కి

రాలేదు. అంచేత అసలు నేను ఈ మధ్యనే నేర్చుకున్న అమెరికా ఊబర్ కారు పద్ధతి ఆస్ట్రేలియాలో పని చేస్తుందా అని నాకు నేనే పరిక్ష పెట్టుకుని నా సెల్ ఫోన్ లో సదరు ఊబర్ వారిని తెరిచి నేను బుక్ చేసుకున్న "అడినా" అనే హోటల్ వారి చిరునామా చెప్పగానే "ఆరు నిముషములలో వచ్చుదుము. అక్కడే ఉండుము" అని ఒక సారీ, "మేము వచ్చు కారు నెంబర్ ఇదే, దాని చోదకుడు ఫలానా "అనీ వరసగా నాకు సమాచారం వచ్చేసింది. ఇక్కడ నాకు వచ్చిన చికాకు ఏమిటంటే ఆ సదరు ఊబర్ డ్రైవర్ గారి పేరు గబ్బర్ సింగ్ ట. అది వినగానే "అబ్బో, హీరో పవన్ కల్యాణ్ ఎంత అదృష్ట వంతుడో కదా, నాలాటి ఒక చిరకాల అమెరికన్ ఎన్నారై కి ఆస్ట్రేలియాలో కారు తోలే అవకాశం వచ్చింది కదా" అని ఓ క్షణం సంబర పడి, ఆ అసంబద్ధ ఆలోచనకి మరు క్షణమే సిగ్గు పడినప్పటికీ నేను ఇంతకష్ట పడి అమెరికా నుంచి ఆస్ట్రేలియా దాకా వస్తే ఎవరైనా దొరసానో, కనీసం తెల్ల తోలు దొర గాడో నాకు డ్రైవర్ గా రావాలి కానీ ఇక్కడ కూడా మన పవిత్ర భారతీయుడేనా అని కాస్త సొంత-చికాకు పడ్డాను. అంటే నా మీద నేనే చికాకు పడ్డాను అనమాట. నేను ఇలాటి సొంత-చికాకు పడి మన పవిత్ర భారతీయులని అవమాన పరిచినట్టు మా క్వీన్ విక్టోరియాకి తెలిస్తే ఆవిడ పర-చికాకు పడి..అంటే నా మీద విరుచుకు పడితే, అది పరస్పర చికాకుకి దారి తీసే ప్రమాదం ఉంది.

సరే, ఇప్పుడు గబ్బర్ ఊబరా ఎక్కాలా లేదా అని గాభరా పడుతూ ఉండగా పక్కనే తైవాన్, చైనా వగైరా డ్రైవర్లతో అనేక టేక్సీలు కనపడి, పోనీలే తెల్ల తోలు లేకపోతే పోయే, కనీసం పసుపు రంగు ఫారిన్ వాడి చేతనైనా కారు తోలించుకుందాం అని ఒక టేక్సీ ఎక్కేశాను. కానీ గబ్బర్ సింగ్ వదిలిపెట్టడే. "పది నిముషాల్లో వస్తున్నాను. ఇప్పుడే సందు తిరిగాను. మరో నాలుగు సందులు తిరిగితే నీ ముందు ఉంటాను" అంటూ ఐదు నిముషాలకొక సారి ఒహటే సంత. ఆఖరికి "మెల్బోర్న్ మే గబ్బర్ , గిబ్బర్ సై జాంతా. కేన్సిల్" అని చెప్పే లోగా నేను దిగవలసిన "అడినా" హోటల్ వచ్చేసింది. తీరా చూస్తే నా టేక్సీ డ్రైవర్ చాంగ్ కై షెంగ్ డబ్బు అడిగే దాకా మన దగ్గర అమెరికా డాలర్లే కానీ ఆస్ట్రేలియన్ డాలర్లు లేవే అని గతుక్కుమని, ఆ మాట చెప్తే వాడు తంతాడేమో అనుకుని హడిలి చస్తూ ఉంటే వాడు నవ్వేసి "అమెరిక్రెడిట్ కార్డ్ కింగ్, అమెరికేష్ కింగ్ కాంగ్" అన్నాడు. అప్పుడు ఇందాకా మాటల సందర్భంలో నేను అమెరికా నుంచి వస్తున్నాను అని వాడికి చెప్పినట్టూ, వాడు నాకన్నా పొట్టివాడు కాబట్టి గట్టివాడే కావున నా దగ్గర దగ్గర అమెరికన్ సరుకు ఉన్నట్టు వాడు కనిపెట్టి ఆ మాటలు చెప్పినట్టూ నాకు భలే అర్థం అయిపోయి "హమ్మయ్య" అనుకుని నా అమెరికన్ క్రెడిట్ కార్డ్ వాడి మొహాన కొట్టాను. అదేమిటో కానీ, ప్రపంచం అంతటా ఇలా టేక్సీల లోనూ ఆఖరికి విమానాలలో కూడా మందూ, మాకూ కొనుక్కోడానికి క్రెడిట్ కార్డ్ వాడుకోవచ్చును కానీ మా కాకినాడలో మూడు అంతస్తుల దీపాలతో మెరిసిపోయే బట్టల కొట్లో అదే క్రెడిట్ కార్డ్ ఇస్తే వాడు వెధవ మొహం పెడతాడు.

మొత్తానికి మెల్బోర్న్ లో దిగాను. ఆ మర్నాడు ఆస్ట్రేలియా తెలుగు సంఘం అధ్యక్షుల వారి పుణ్యమా అని నగర సందర్శన, అక్కడి అరడజను తెలుగు ప్రముఖులతో సమావేశాలు, నవంబర్ లో జరగబోయే 6వ ప్రపంచ తెలుగు సాహితీ సదస్సు కార్య నిర్వహణ విశేషాల మీద చర్చలూ, వారు నడుపుతున్న తెలుగు బడికి వెళ్ళుట, టిక్కెట్లు దొరక లేదు కాబట్టి అక్కడ జరిగిన ఇండియా ఫిల్మ్ ఫెస్టివల్ పైన గుమ్మం లోంచి లోపలికి తొంగి చూచుట, జిగేలు మనిపించే కేసినో లో పేకాడడానికి ధైర్యం లేక, ఒక వేళ ధైర్యం తెచ్చుకున్నా వాళ్ళు ఆడే ఆటలు మనకి తెలియకా, ఇతర జూదం ఆటలు చేతకాకా, చేతనైనా అయ్యొయ్యో జేబులో డబ్బులు పోయెనే" అని మెల్బోర్న్ లో పాడుకొనుట ఇష్టం లేకా...ఆ జూద గృహం లో సాదా దోస తిని కడుపు నింపు కొనుటా..మొదలైన వైవిధ్యమైన కార్యకలాపాలతో కాలం గడిపి మళ్ళీ హ్యూస్టన్ వచ్చి పడ్డాను.

నవంబర్ లో మళ్ళీ 6వ ప్రపంచ తెలుగు సాహితీ సదస్సుకి మా క్వీన్ విక్టోరియా అప్పుడే పెట్టెలు సద్దేసుకుంది. మెల్బోర్న్, సిడ్నీ లే కాక న్యూ జీలాండ్ కూడా వెళ్తుందిట ఆవిడ. "నువ్వూ వస్తావా?" అని అడిగింది. బాగా ఆలోచిస్తేనే కానీ ఈ ప్రశ్నకి అర్థం తెలియడం కష్టం. ఎవరైనా అర్థం చెప్పగలరా?

❖❖❖❖❖

# పౌరుషిణి-2

శ్రీమతి కమల పరచ, కాలిఫోర్నియా, అమెరికా

జబల్పూర్ లో హాపీ గా ఎంజాయ్ చేస్తున్న ఒకానొక రోజు ఆఫీస్ నుంచి వస్తూనే "మిసెస్.భట్నాగర్ లేడీస్ క్లబ్ లో బ్యూటీ క్లాస్ లు తీసుకుంటుందిట. నెలకు పది రూపాయలు ఫీజు. మూడు నెలల కోర్స్ అట. నోటీస్ పంపారు. నువ్వు పిల్లలు స్కూల్ నుంచి వచ్చేదాకా ఖాళీనేగా. నీ పేరు ఇచ్చాను. ఫీజు కట్టేసాను. క్లాస్ లో చేరు" అన్నారు ఏమండి.
నా గుండె ఘుభేళ్! బ్యూటీ కోర్స్ అంటే అందరూ ఫాషనబుల్ వాళ్ళు ఉంటారేమో! ఏవరెవరు వస్తారో ఏమో! ఏమండీకి నా మొహం చూడగానే నేను ఏమి చెప్పబోతున్నానో తెలిసిపోయింది. అదేమిటో నేను నోరు తెరవకుండానే నా మొహమే అన్నీ చెప్పేస్తుంది ఏమండీకి. "ఏం చేరవా? నువ్వు నేర్చుకోలేవా? "
నేర్చుకోలేనా హూం! తరవాత ఇంకేముంది కోర్స్ లో చేరటమే! అలా బ్యుటీకోర్స్ లో చేరానా? ఇరవై మంది స్టూడెంట్స్ ఉంటే నెల తిరిగే సరికి నేనొక్కదాన్నే మిగిలాను క్లాస్ లో. మాకు క్లాస్ లు నడుపుకోవటానికి ఇచ్చిన హాల్ కూడా ఎవరూ లేరు కదా అని వాపస్ తీసేసుకున్నారు. నేను మటుకు మిసెస్. భట్నాగర్ ను మెప్పించి వాళ్ళ ఇంటికి వెళ్ళి మూడు నెలల కోర్స్ థియరీ పూర్తి చేసాను. అందరూ ఉంటే ప్రాక్టికల్స్ కూడా అయ్యేవి. పోనీలే కోర్స్ కంప్లీట్ అయ్యింది.
కాలం ఇంకొంచం ముందుకు నడిచి బరోడాకు తీసుకెళ్ళింది. ఏమండి ఇంతకు ముందు ఒకసారి బరోడాలో ఉన్నారు. అప్పుడు టెన్నిస్ క్లబ్ లో సుధీర్ ధాండేకర్ పరిచయమయ్యారట. ఆయన పార్లీకర్ ను పరిచయం చేసారట. సుధీర్ ఏదో కంపెనీలో డైరెక్టర్, ఆయన భార్య ఉష. పార్లేకర్ యూనివర్సిటీ లో సైకాలజీ ప్రొఫెసర్ గానూ, ఆయన భార్య కల్పన ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ లో ప్రొఫెసర్ గాను జాబ్ చేస్తున్నారు. మేము సెటిల్ అయ్యాక ఒక రోజు రెండు కుటుంబాలనూ డిన్నర్ కు పిలిచాము. ఉష ' ఊర్వశి ' అనే పేరు తో బ్యూటీపార్లర్ నడుపుతోంది అని తెలియగానే నా కళ్ళు పత్తికాయల్లా విచ్చుకున్నాయి. నేను జబల్ పూర్ లో కోర్స్ చేసాను కాని ప్రాక్టీస్ చేయలేదు అంటే దానికేమి భాగ్యం మీ పిల్లలూ, కుమార్ వెళ్ళగానే మా పార్లర్ కు వచ్చేసేయి. ప్రాక్టీస్ చేసుకుందువుగాని అంది. హబ్బ అంతకన్నా కావలసింది ఏముంది, ఆనందమానందమాయెనే అని పాడేసుకున్నానే కాని రాబోయే ఉపద్రవాన్ని పసికట్టలేక పోయాను. మరునాడు పొద్దున కల్పన వాళ్ళ కాలేజ్ కు రమ్మంటే ఎందుకబ్బా అని హాచర్యబోయాను!
వాళ్ళు వెళ్ళిపోయాక "ఎందుకండీ కల్పనాదీది వాళ్ళ కాలేజ్ కి రమ్మంటోంది?" అని అమాయకంగా అడిగాను.
"వాళ్ళ కాలేజీ లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిప్లమా ఇన్ చైల్డ్ డెవలప్ మెంట్ కు ఇంకా ఎడ్మిషన్స్ అవుతున్నాయట. అది చేస్తే సొంతంగా నర్సరీ స్కూల్ పెట్టుకోవచ్చు. లేదా ఎక్కడైనా నర్సరీ టీచర్ గా జాబ్ చేయవచ్చు. నర్సరీ టీచర్ ఐతే మధ్యాహ్నం కు క్లాస్లు అయిపోయి ఇంటికి వచ్చేయవచ్చు. రేపు వెళ్ళి అప్లికేషన్ ఇద్దాము" అన్నారు. ఇంకెవరి కోసం నాకోసమే అని తెలిసిపోయిందిగా.
"ఏమండీ ఉషా బ్యూటీపార్లర్ నడుపుతోందిట. నన్ను రోజూ వచ్చి ప్రాక్టీస్ చేసుకోమంది. మరి కాలేజీ లో చేరితే పార్లర్ కు వెళ్ళలేనుగా." సంశయంగా అన్నాను ఏమండీ పౌరుషిణీ ని ఎట్లా బుజ్జగిస్తారా అని ఆసక్తిగా చూస్తూ.
"పిల్లలు పెద్దవాళ్ళవుతున్నారు. వాళ్ళ పనులు వాళ్ళు చేసుకోగలరు. నువ్వు ఖాళీగా ఉండేకన్న ఏదైనా ఉద్యోగం చూసుకుంటే నీకు ఓ వ్యాపకం ఉంటుంది" అన్నారు.
"పార్లర్ లో చేయవచ్చు. లేదా సొంతంగా పార్లర్ ఓపెన్ చేసుకోవచ్చు కదా?" అన్నాను.

"ఫాషన్స్ ఎప్పటికప్పుడు మారుతుంటాయి. పైగా ఇంకా బ్యూటీపార్లర్ లు అంత పాపులర్ కాలేదు. మనకు పోస్టింగ్ వచ్చిన చోటల్లా బ్యూటీపార్లర్ అవసరం ఉండకపోవచ్చు. అన్ని చోట్లా అంత డిమాండ్ ఉండకపోవచ్చు. కాని గైనకాలజిస్ట్ లకూ, నర్సరీ టీచర్ లకూ ఎప్పుడూ, ఏ ఊరైనా డిమాండ్ తగ్గదు. ఏం నువ్వు చదవలేవా?"
అయిపోయింది పౌరుషిణీ పడిపోయావే!
"మరి పార్లరూ" అని చిన్నగా గొణిగాను.
"నీ కోర్స్ ఐపోయాక ఇంకా రెండు సంవత్సరాలు ఇక్కడ ఉంటాముగా. అప్పుడు కావాలంటే వెళుదువుగాని. ఉష దగ్గర ఎప్పుడైనా చేరవచ్చు. యూనివర్సిటీలో మళ్ళీ సీట్ రావటం కష్టం. నీకూ యూనివర్సిటీలో చదవాలనే కోరికా తీరుతుంది" అన్నారు.
ఆ కోర్స్ యూనివర్సిటీ లో కాదు, హోమ్‌సైన్స్ కాలేజీ లో, యూనివర్సిటీ కోరిక ఎట్లా తీరుతుంది అని గొణుకున్నా అంతే జరగక ఇంకెట్లా జరుగుతుంది :) "పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిప్లొమా ఇన్ చైల్డ్ డెవలప్మెంట్" సర్టిఫికెట్ b+ గ్రేడ్ తో తెచ్చి ఏమండీ చేతిలో పెట్టి అమ్మయ్య సగం పోస్ట్ గ్రాడ్యుయేట్ అయ్యాను అని ఊపిరిపీల్చుకున్నాను!
సగం పోస్ట్ గ్రాడ్యుయేట్ ఏమిటా ప్రోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లమా కదా అందుకని అట్లా అన్నానన్నమాట!
ఆ తరువాత ఉషావాళ్ళ ఊర్వశిలో చేరాను. మూడు సంవత్సరాలు అక్కడ నాలోని బ్యూటీషియన్ కు మెరుగులు దిద్దాను. కొన్ని పరిస్థితుల వలన, ఏమండి లెఫ్టినెంట్. కల్నల్ ప్రమోషన్ వద్దనుకొని, వాలంటరీ రిటైర్మెంట్ తీసుకొంటే, హైదరాబాద్ వచ్చి సెటిల్ అయ్యాము. అప్పటికి పిల్లలు హైస్కూల్ చదువులకు వచ్చేసారు. "పిల్లలు వచ్చే వరకు ఊరికే కూర్చోవటం ఎందుకు?ఏదైనా వ్యాపకం పెట్టుకో" అన్నారు ఏమండి.
నాకూ ఏదైనా ముందు పిల్లలు, ఇల్లూ తరువాతే ఏ ఉద్యోగమైనా, వ్యాపకమైనా అని ఉంది. అందుకే నాకు బి.యే కాగానే స్టేట్.బాంక్ లో జాబ్ వచ్చినా చేరలేదు. దానికి తగ్గట్టు నాకు ఉద్యోగం చేయాల్సిన అవసరమూ రాలేదు! అందుకని,"నర్సరీ టీచర్ గా ఐతే సగం రోజే ఉంటుంది. మధ్యాహ్నం కల్లా ఇంటికి వచ్చేయవచ్చు. పిల్లలు స్కూల్ నుంచి వచ్చేసరికి నేనూ ఇంట్లో ఉంటాను" అన్నాను.
సరే అన్నారు ఏమండి. రెండుమూడు స్కూళ్ళల్లో ఇంటర్వ్యూకు వెళ్ళాను. సెలెక్ట్ ఐనా, వాళ్ళు మధ్యాహ్నం నర్సరీ పిల్లలు వెళ్ళిపోయాక, మిడిల్ క్లాస్ వాళ్ళకు క్లాస్ లు తీసుకోవాలనటంతో చేరలేదు.
"ఇట్లా కాదు. నీ వీలు ప్రకారంగా చేసుకోవాలంటే, నువ్వు సొంతం గా ఏదైనా మొదలుపెట్టాలి. స్కూల్ నా, పార్లర్ నా అన్నది నీ చాయిస్" అన్నారు ఏమండి.
కొంత తర్జనభర్జనల తరువాత నా మనసు పార్లర్ వైపే మొగ్గి నా " ఊర్వశి" అవిర్భవించింది. ఇంట్లో ఐతే డిస్టర్బెన్స్ ఉంటుంది అని బయట మా ఇంటికి దగ్గరలోనే ఒక చిన్న పోర్షన్ రెంట్ కి తీసుకొని, దానికి కావలసిన హంగులన్నీ సమకూర్చుకొని, ఆ ఇంటి ఓనర్ గారిని , ఇనాగ్రేషన్ ఫంక్షన్ కి రమ్మని పిలవటానికి, ఏమండీతో కలిసి వెళ్ళాను. నన్ను ఏమండి పరిచయము చేయగానే, ఆ ఇంటావిడ నన్ను పైనుంచి, కిందిదాకా ఎగా దిగా చూసి, ఇంత మైల్డ్ గా వుంది, ఈమేమి పార్లర్ నడుపుతుంది అని పెదవి విరిచేసింది! ఎంత ఉక్రోషం వచ్చేసిందో. ఇంటికి రాగానే, అద్దం ముందు నిలబడి నన్ను నేను చూసుకొని, నేను పార్లర్ నడపలేనా? ఇంత మాట అంటుందా? అని ఆవేశ పడిపోయాను. ఇంత ఖర్చు పెట్టి, వెనుకకి పోలేను, అంతా దండగ కావలిసిందేనా? అని తెగ మధన పడుతుంటే, నా పౌరుషిణి చాలు చాలు లే పద అని ముందుకు తోసింది!
ఓ సారి ఏమండీ పని మీద బాంబే వెళుతూ నన్నూ రమ్మన్నారు. ఎందుకు అంటే "అక్కడ పార్లర్ లు ఎట్లా ఉంటాయో చూద్దువుగాని, మనం ఒక ఫీల్డ్ లో ఉన్నప్పుడు ,ముందు నేర్చుకున్నది సరిపోదు. ఎప్పటికప్పుడు కొత్తవి నేర్చుకుంటూ ఉండాలి" అన్నారు.

అక్కడ పార్లర్ లు చూసాక అక్కడ కొన్ని టిప్స్ నేర్చుకుంటే బాగుండుననిపించింది. అలా మూడు సార్లు బాంబే వెళ్ళి ప్రసిద్ధ బ్యూటీషియన్స్ దగ్గర షార్ట్ కోర్స్ లు చేసాను. ఏమండీ ఆయన ఫ్రెండ్ ఇంట్లో పదిరోజులు ఎకామిడేషన్ ఏర్పాటు చేసారు. మూడోసారి వెళ్ళినప్పుడు యోగా కోర్స్ లో కూడా చేరాను.

యోగా సెంటర్ లో యోగా మాస్టర్ ను " ఇక్కడేమైనా పేయింగ్ గెస్ట్ ఎకామిడేషన్ దొరుకుతుందా?" అని అడిగారు ఏమండి.

"ఎన్ని రోజులకు, ఎవరి కోసం సర్?" అడిగాడు ఆయన.

"నెల రోజుల కోసం. మా మిసెస్ ఉంటుంది" అన్నారు.

అది వినగానే ఉలిక్కి పడి, ఏమండీ చేయి పట్టుకున్నాను. నా వైపు చూస్తూ " ప్రతిసారి ఫ్రెండ్ ఇంట్లో ఉంటే బాగుండదు. ఈ సారి రెండు క్లాస్ లల్లో చేరుతున్నావు కాబట్టి ఒక నెల రోజులుండి నేర్చుకొని రా" అన్నారు.

"మరి నెలంటే పిల్లలో?" అన్నాను చిన్నగా, ఒక వైపు ఎవరో తెలీనివాళ్ళింట్లో నా వాళ్ళెవరూ లేకుండా, ఈ బొంబాయి మహా నగరం లో ఎట్లా ఉండాలిరా దేవుడా అని భయపడుతూ.

"నేను చూసుకుంటాను. నీ పిల్లలను నేను సరిగ్గా చూసుకోనా?" అడిగారు చిన్నగా నవ్వుతూ.

"ఎందుకు చూసుకోరూ? నాకంటే బాగానే చూసుకుంటారు. కానీ . . . ఎవరో తెలీని చోట నేనొక్కదాన్ని. . ." ఏమండీ ని చూస్తూ మాట ఆపేసాను.

ఇంతలో లోపల నుంచి యోగా మాస్టర్ ఒక అమ్మాయిని తీసుకొచ్చి, "తన పేరు అనిత. ఇక్కడే ఫుల్ కోర్స్ కోసం చేరింది. నాగపూర్ నుంచి వచ్చింది. తను ఒక ఇంట్లో పేయింగ్ గెస్ట్ గా ఉంది. మిమ్మలిని అక్కడికి తీసుకెళుతుంది" అన్నాడు.

అనిత మమ్మలిని తను ఉంటున్న ఎపార్ట్మెంట్ కు తీసుకెళ్ళింది. అక్కడికి టాక్సీ లో వెళుతున్నంత సేపూ ఏమండీ అనిత ను ఇంటర్వ్యూ చేస్తుంటే నేను బొంబాయి వీధులు చూస్తూ ఉన్నాను! అది సింగిల్ బెడ్ రూం అపార్ట్ మెంట్. హాల్, కిచెన్, ఒక బెడ్ రూం, కామన్ బాత్ రూం ఉన్నాయి. హాల్ లో మంచం మీద తెల్లగా మెరిసిపోతూ, లావుగా ఉన్న ఒకావిడ కూర్చొని ఉంది.

"మౌసీ, ఈవిడ మా సెంటర్ లోనే కోర్స్ లో చేరింది. ఒక నెల ఉంటుంది. తన పేరు మాల" అని అనిత ఆవిడతో చెప్పింది.

ఆవిడా, ఏమండీ ఒకొళ్ళనొకళ్ళు ఇంటర్వ్యూలు చేసుకొని పరవాలేదు అని ఇద్దరూ ఒకే అనేసారు!

పొద్దున ఒక చాయ్ తప్ప ఇంకేమీ ఇవ్వననీ, బయటనే తినాలనీ, రాత్రి ఎనిమిది లోపల గూటికి చేరాలనీ మౌసీ పెట్టిన షరతులకు ఒప్పుకొని, నన్ను మౌసీ కి అప్పగించి , ఏమండీ వెళుతుంటే ఏడుపు మొహం పెట్టాను. పరవాలేదు అని నాకు ధైర్యం చెప్పి వెళ్ళారు ఏమండి.

బొంబాయిలో ఒక పేయింగ్ గెస్ట్ గా ఉండటమూ, లోకల్ ట్రేన్ లో తిరగటమూ, వీ. టీ స్టేషన్ దగ్గర పావ్ భాజీ, బటాకా వడా, సేవ్ పూరీ వగైరా తినటమూ అన్నీ మరుపురాని అనుభవాలు. నేనూ అనితా క్లాస్ ఐపోగానే కొద్ది దూరం నడుచుకుంటూనే వెళ్ళే వాళ్ళం. ఓ సారి జుహూ బీచ్ దగ్గర టాంగా కూడా ఎక్కి తిరిగాము. అలా ఎంజాయ్ చేస్తూ నా కోర్స్ ముగించుకొని , బ్యూటీషియన్ సర్టిఫికెటూ, యోగా సర్టిఫికెటూ తీసుకొని హైదరాబాద్ వచ్చేసాను.

నా పార్లర్ కు రకరకాల వయసుల వాళ్ళు, రకరకాల వృత్తుల వాళ్ళు వచ్చేవారు. అందరూ నాతో చాలా స్నేహంగా ఉండేవారు. కొన్ని సార్లు గమ్మత్తైన అనుభవాలు కూడా కలిగేవి. ఎప్పుడో తప్ప ఎవరూ ఎక్కువ కంప్లైంట్స్ చేయలేదు. ముందుకు వేసిన అడుగు అలాగే ఎన్నెన్నో జ్ఞాపకాలను పోగుచేసుకుంటూ ముందు ముందుకు వెళ్ళింది. ఎంతో మంది అభిమానాన్ని సంపాదించి పెట్టింది. ఎందరికో ఉపాధిని కలిపించింది. మావారి బిజినెస్ పార్ట్నర్ చనిపోతే ఆయన భార్యకోసం , బంజారా హిల్స్ లో ఊర్వశి బ్రాంచ్ ని తెరవటము మరిచిపోలేనిది. పలు కార్యక్రమాలకి ముఖ్య అథిది గా, కొన్నిటికి జడ్జ్ గా వెళ్ళటము మరుపురానివి. పార్లర్ కి వచ్చే పిల్లలతో చేరి నేనూ ఒక టీనేజ్ అమ్మాయినే అయిపోయాను. అంతేనా మౌనం గా వుండేదానిని వాగుడుకాయనయ్యాను! నాకంటూ ఒక గుర్తింపును ఇచ్చింది నా "ఊర్వశి."

ఏమండీ, పిల్లల సహకారము తో ఇంటినీ, వృత్తినీ బాలెన్స్ చేసుకుంటూ దాదాపు పదిహేను సంవత్సరాలు పార్లర్ నడిపాను. 15 సంవత్సరాల తరువాత పార్లర్ అమ్మేసి, ఇంటి ఓనర్ కీస్ ఇద్దామని వెళితే, “ఎందుకు మాలా పార్లర్ మూసేస్తున్నారు? మీరు చాలా హోంలీ గా వుంటారని, బాగా చేస్తారని, మంచి పేరు వచ్చింది. రష్ కూడా బాగా వుంది కదా మూసేయకండి

కంటిన్యూ చేయండి" అంది. ఈవిడేగా "ఇంత మైల్డ్ గా వుంది, ఈమేమి పార్లర్ నడుపుతుంది" అన్నది పొరిషిణి నా మజాకా అని మనసులో గర్వంగా నవ్వుకుంటూ థాంక్స్ చెప్పి వచ్చేసాను!

అలా మా ఏమండీ చెమటోడ్చి, నన్ను చదివించుకున్నారన్నమాట! అంతే కాదు తాత దగ్గర నా నాడి పట్టటం నేర్చుకొని, మా మనవడు "నీకు కంప్యూటర్ రాదా? ఇపుడు నేర్చుకోలేవా?" అని చేసిన సవాల్ కు జవాబ్ గా కంప్యూటర్ ఇన్స్టిట్యూషన్ లో చేరి మూడు నెలల కోర్స్ కూడా చేసానండోయ్! ఇదో ఇప్పుడు "నీ కథలన్నీ వీడియోలో నువ్వే చదవచ్చుగా. నువ్వు చదవలేవా?" అని మా అమ్మాయి సవాల్ కు జవాబ్

మీరు వింటున్నారుగా! అమ్మయ్య శుభం అనుకోకండి. ఏం ఈ వయసులో ఇంకా ఏమైనా చదవాలా అంటే ఏమో మళ్ళీ ఏదైనా సవాల్ వస్తే "గుర్రం ఎగరా వచ్చు. పొరుషిణి నిద్రలేవనూ వచ్చు."

❖❖❖❖❖

## చిత్రకళ

శ్రీమతి ప్రసూన రవీంద్రన్, హైద్రాబాద్



నా కంటిపాపలో పాపవై....

❖❖❖❖❖




❖❖❖❖❖

# తెలుగువాణి

*Radio 2TripleO FM 98.5MHz*

*8 -10AM on Saturday – Sydney Time*
*2.30 -4.30 AM on Saturday - India Time*
*(Please check for equivalent Local time@ your place)*

*Listen to Teluguvani on Radio 2Triple O FM 98.5MHz or DAB 985 or Listen audio by dialing: +61 2 8080 5650 Or Tunein App on Android / iPhone*

*Follow the links below :*

*https://Radio2tripleo.com.au*
*http://s7.viastreaming.net/8500/m*
*https://www.facebook.com/telugu.vani.52*

ఈవారం ప్రశ్న సమాధానం: *Please click the link below:*
*https://www.sydneytelugu.org/resources/evaram-prasna*

*Mrs Raja Tallapragada – Convener*

*Mr Chandrasekhar Raghavaraju -Coordinator*

*Mr Sai Gollapudi - Coordinator*

*For sponsorship and other details contact : Convener on 0422 953 668 or*

*Email: vani@sydneytelugu.org*

# సంగీత నాదామృతం

డా. పద్మ మల్లెల, సిడ్నీ



గత సంచికలో మనం వినాయక చవితి సందర్భంగా శుభాకాంక్షలు చెప్పుకొన్నాం కదా! ఈ సంచికలో పాఠకులందరికీ శరన్నవరాత్రి శుభాకాంక్షలతో ఆరంభించుకుందాం. ఇక గత సంచికలో ముచ్చటించుకుంటున్న అన్నమాచార్యుల వారి జీవిత చరిత్ర గురించి అందరికీ కొంత వరకూ అవగాహన ఉంది కనుక సంగీతం లో వారి సంకీర్తనల భాండాగారం ద్వారా మనకి అందించిన అద్భుతమైన సంగీత వివరాలను చర్చించుకుందాం. వీరు రమారమి 32000 సంకీర్తనలు చేసారని ప్రతీతి. ఇక్కడ పాఠకులు గమనించాల్సిన విషయం ఏమిటంటే ఎలా అయితే అష్టపది అంటే జయదేవుల వారి రచన అనుకోవాలోఅలాగే సంకీర్తన అంటే అన్నమాచార్యుల వారిదిగా గుర్తించాలి. వీటిని సుమారుగ ఈక్రింది విధంగా విభజన చేసుకోవచ్చు. శృంగార సంకీర్తనలు, వెంకటేశ్వర స్వామి వారి కైంకర్య సంకీర్తనలు, మన దైనందిన జీవితంలోని పూజా విధానానికి సంబంధించిన సంకీర్తనలు, పండగలకు సంబంధించిన సంకీర్తనలు, సమాజంలో జరిగే వివిధమైన సామూహిక వేడుకలకు సంబంధించిన సంకీర్తనలు, తత్వాలు, వేదాంత పరమయిన సంకీర్తనలు మొదలుగా కలవి. ఇప్పుడు వీటిని వివరంగా తెలుసుకుందాం.

వీరి శృంగార సంకీర్తనలు ఉదాహరణకి అతి ప్రాచుర్యంలో ఉన్నపలుకు తేనెల తల్లి , ఏమొకొ చిగురు టధరమున వంటివి మధుర భక్తికి తార్కాణాలు గా చెప్పుకోవచ్చు. వీటిని తన ముందు వాగ్గేయకారులైన జయదేవ కవి విరచించిన అష్టపదుల కోవలో రచించారు. మామూలుగా అన్నమయ్య కీర్తనలలో 3 చరణాలు మాత్రమే ఉంటాయి. కానీ రాధామాధవ రతిచరితమితి వంటి కీర్తన పరిశీలిస్తే దానిలో మొత్తం 13 చరణాలు ఉన్నాయి. ఈ సంకీర్తన సంస్కృతంలో రచింపబడి ఉంది.

ఇక తరువాత రకమయిన వేంకటేశ్వర స్వామి వారి సేవా కీర్తనల గురించి తెలుసుకునే ముందు తిరుమల స్వామి వారి గుడికి ప్రాకారం కట్టింది శ్రీ కృష్ణ దేవరాయల వారయితే ఆయన గుడి లో ఈ నాటికీ భక్తకోటి పరవశించిన పోతున్న అనేక సేవలను మొదలు పెట్టిన ఘనత శ్రీ అన్నమాచార్యుల వారిదిగా అందరూ గమనించాల్సిన విషయం. ఇక ఈ సేవలు సుప్రభాత సేవ అంటే మేలుకొలుపు సంబంధించిన విన్నపాలు వినవలె, మేలుకో శృంగార రాయ, హరికృష్ణ మేలుకొను వంటివి. ఇక భక్తులు చాలా పరవశంతో జరుపుదునే కళ్యణోత్సవం

మొదలు పెట్టిన వారు అన్నమయ్యే. ఇక దానికి సంబంధించిన పిడికిట తలంబ్రాల, పసిడి అక్షింతలివే, కులుకక నడవరో వంటివి. ఇందిర వడ్డించ అందరికీ వంటి కీర్తన స్వామి వారి ఆరగింపు కీర్తన.

స్వామి వారి కి ఉయ్యాల సేవ ఏకాంత సేవ మొదలయిన ఎన్నో సేవలకి సంబంధించిన వేల కీర్తనలు మనకి ఇప్పుడు అందుబాటులో ఉన్నాయి. ఇక నిత్య పూజలివిగో, షోడశ కళానిధికి వంటి కీర్తనలు మానసిక పూజా విధానానికి సంబంధించిన ఉదాహరణలు.

ఇంతేకాక మనం గమనించాల్సిన విషయం కృష్ణాష్టమి రోజున మనం జరుపుకునే ఉట్టి సంబరాలకు ఆద్యుడు అన్నమయ్య. చాలా సంకీర్తనలు ఈ విషయంగా ఉన్నాయి. ఉదాహరణకి సతులారా చూడరే వంటి సంకీర్తనలు. ఇంకా సంక్రాంతి సంబరాలలో భాగమయిన గొబ్బిళ్ళ పాటలు అన్నమాచార్యుల వారి సంకీర్తనలలో అనేకం. ఇవే కాక జాజరలు కోలాటాలు లాలి పాటలు మొదలయినవి కూడా చాలా చెప్పుకోదగినవి. తెలుగు జాతి నరనరాల్లో జీర్ణించుకొన్న జో అచ్యుతానంత అన్నమాచార్యుల వారి సంకీర్తనే. ప్రతి తెలుగు ఇంట మారుమోగే చందమామ రావే వంటి అన్నమాచార్యుల వారి రచనలు అనేకం. సమాజంలోని అసమానతలు తొలగాలని ఉద్బోధించే బ్రహ్మ మొక్కటే, ఎండగాని నీడగాని, ఇన్ని చదువ నేల ఇంత వెదుక నేల వంటి తత్వాలు ఆయన వైవిధ్య భరిత మైన రచనలకు మచ్చుతునకలు.

ఇలా అనేక వైవిధ్య భరితమైన సంకీర్తనలను రచించిన ఆయన దరువు అనే సంగీత రచనను కూడా సంగీత ప్రపంచానికి పరిచయం చేసిన మహానుభావులు. ఉదాహరణకి రావే కోడల రట్టడి కోడల అనే సంవాద దరువు లక్ష్మి సరస్వతుల సంవాదం. కృష్ణ గోపికల సంవాదాలు చాలా ఉన్నాయి. ఈ దరువులు మామూలుగా సంగీత నృత్య రూపకాలలో భాగంగా ఉంటాయి. ఉదాహరణకి త్యాగరాజస్వామి వారి నౌకా చరిత్రం అనే నృత్య రూపకం లో ఇటువంటి దరువులు ఉంటాయి. ఈ దరువులలో సంగీతం క్లిష్టంగా కాక పామరులు కూడా పాడుకొనే రీతిలో ఉంటాయి. ఒకరకంగా చెప్పాలంటే ఇవి జానపదాల నుండి సంగీతం లోకి ప్రవేశ పెట్ట బడ్డ రచనలుగా చెప్పుకోవచ్చు.

ఇవేకాక అన్నమాచార్యుల వారు సంగీత ప్రపంచానికి మాత్రమే కాక నవవిధ భక్తి మార్గాలలో ఒకటయిన కీర్తన అనే విధం యొక్క ఉపయోగాలను మనకి అందించటానికి నామసంకీర్తనం ఆధారంగా భజన సంప్రదాయ పద్ధతిని ప్రవేశ పెట్టారు. కర్ణాటక సంగీత పితామహులయిన పురందర దాసుల వారు కూడా ఈ పద్ధతిని అనుసరించారు. ప్రముఖ సంగీత గ్రంధ రచయిత అయిన బాలాంత్రపు రజనీ కాంత రావు గారు తమ పుస్తకం ఆంధ్ర వాగ్గేయ కార చరిత్ర లో నారాయణతే నమో నమో అనే అతిప్రసిద్ధమయిన రచన అన్నమాచార్యుల వారు మరియు పురందర దాసుల వారు alternate వరుసలు కలిసి రాసినట్టు పేర్కొన్నారు.ఇంకా ఇంతేకాక నృత్యం లో ఒక భాగమయిన తోడయమంగళం అనే రచన కూడా అన్నమాచార్యుల వారు పురందర దాసుల వారు కలిసి రచించినట్టుగా తార్కాణాలు కనపడుతున్నాయి.

దీనికి ఉదాహరణ శరణు శరణు సురేంద్ర సన్నుత అనే కీర్తన జయ జానకీ రమణ అనే సంకీర్తనలు.

ఇంతేకాక అన్నమాచార్యుల వారు సంకీర్తనా లక్షణము అనే సంగీత లక్షణ గ్రంథాన్ని సంస్కృతం లో రచించినట్టు తెలుస్తోంది. అయితే అది ఇప్పుడు లభ్యమవటం లేదు. వీరి రచనలు కల రాగి రేకులు తిరుమల లో ఇప్పుడు సంకీర్తన భాండాగారంలో TTD వాళ్ళ అధ్వర్యం లో సంరక్షించ బడుతున్నాయి. అయితే అన్నమాచార్యుల వారి గురించి ఇంత విశ్లేషణ అవసరమా అని ప్రశ్నించుకుంటే అవసరమే ఎందుకంటే ఆయన సంకీర్తనలలో స్పృశించని అంశం లేదు కనుక తరువాతి తరాలలో వచ్చిన వాగ్గేయ కారులకు ఆయన ఒక దిక్సూచి. అది ఎలా అనేది రాబోయే సంచికలలో తెలుసుకుందాం. అయితే ఇక్కడ ఒక విషయం చెప్పుకోవాలి. సంగీతానికి ఒక మార్గనిర్దేశం గావించిన ఆ మహానుభావుడి రచనల యొక్క ఆయనరీతిలోని సంగీతం లభించకపోవడం మన దురదృష్టం. సంగీతలిపి తరువాత కాలాల్లో అభివృద్ధి చెందడం వల్ల ఆయన బాణీలు మనకు లభించ లేదు. కనుక వీటిని ఇప్పుడు స్వర పరుస్తున్నవిద్వాంసులకు ఒక సూచన ఏమిటంటే వారు ఆయన కీర్తనలను స్వరపరచేటప్పుడు సాహిత్యాన్ని సమగ్రంగా అవగాహన చేసుకున మనకి convenient బాణీలలో కాక ఆ సాహిత్యానికి తగిన బాణీలు సమకూర్చుకుంటే ఈ కీర్తనలు భావితరాల వారికి అందించటం లో మన వంతు కృషి చేసిన వాళ్ళ మవుతామని నా అభిప్రాయం.

ఇక ఇప్పుడు ఎప్పుడూ మనం చర్చించుకునే కీర్తనల పరంపర లలో శరన్నరాత్రుల సందర్భంగా త్యాగరాజస్వామి వారి మధ్యమావతి రాగం లోని వినాయకుని వలెను అనే కీర్తనను చూద్దాం. ముందుగా కీర్తన సాహిత్యం

పల్లవి:

వినాయకుని వలెను బ్రోవవే నిను
వినా వేల్పు లెవరమ్మా.

అనుపల్లవి:

అనాథ రక్షకి శ్రీ కామాక్షి సు
జనాఘ మోతని శంకరి జనని ॥ వినాయకుని॥

**చరణం 1:**

నరాధములకును వరాలొసగ నుం
డ రాముల్లై భూసురాది దేవతలురాయడిని చెం
దరాదు దయ జూడరాదా కాంచీపుర నాయకి ॥వినాయకుని॥

**చరణం2:**

పితామహుడు జన హితార్థమై నిను తే తెలియ వే
డ తాళిమి గల అవతారమెత్తి ఇకను తామసము సే
య తాళ జాలము నతార్తి హారిణి॥ వినాయకుని॥

**చరణం 3:**

బిరాన దయచే గిరాలు మూకుని
కి రా జేసి బ్రోతుర రాజధరి త్యా
గరాజుని హృదయ సరోజ మేలే
మురారి సోదరి పరాశక్తి నను ॥ వినాయకుని॥

ఈ కీర్తన ఆద్యంతం చక్కని ప్రాస గమనాలు కలిగి త్యాగరాజుల వారి కవితా సొబగులను వెదజల్లుతుంది. అయితే ఈ కీర్తన భావయుక్తం గా ప్రదర్శించటానికి దీని సాహిత్య విలువలను కవిత్వపు లోతులను తెలుసుకోవటం చాలాముఖ్యం. ఈ విషయాలను వచ్చే సంచికలో తెలుసుకుందాం. పాఠకులకు మరొకసారి శరన్నవరాత్ర శుభాకాంక్షలతో సెలవు.

ఈ కీర్తనను సంగీత మహారాజ్ఞి శ్రీమతి ఎమ్. ఎస్. సుబ్బులక్ష్మి గారి గళంలో ఈ లింకు ద్వారా విని ఆనందించండి.

https://www.youtube.com/watch?v=4XF3R_0ySsA

❖❖❖❖❖



# బాలవాహిని

## తెలుగు సామెతలు

- అంత్య నిష్ఠూరం కన్నా, ఆది నిష్ఠూరం మేలు
- అడకత్తెరలో పోకచెక్క
- అడగందే అమ్మైనా (అన్నం) పెట్టదు
- అడిగేవాడికి చెప్పేవాడు లోకువ
- అద్దం అబద్ధం ఆడుతుందా!
- అనుమానం పెనుభూతం
- అన్నవారు బాగున్నారు, పడినవారు బాగున్నారు, మధ్యనున్నవారే నలిగిపోయారన్నట్లు
- అన్నీ ఉన్న ఆకు అణిగిమణిగి ఉంటుంది, ఏమీ లేని ఆకు ఎగిరెగిరి పడుతుంది
- అప్పిచ్చువాడు వైద్యుడు
- అబద్ధము ఆడితే అతికినట్లుండాలి

## వేమన శతకం

గంగిగోవు పాలు గరిటెడైనను చాలు
కడివెడైన నేమి ఖరము పాలు
భక్తిగల్గు కూడు పట్టెడైనను చాలు
విశ్వధాభిరామ వినురవేమ

మంచి ఆవు పాలు కొంచమైనా ఉపయోగంగా ఉండును. కానివి కడవ నిండా ఉన్న గాడిద పాలు పని ఏమి? భక్తితో పెట్టిన భోజనం కొద్దిగా అయినా చాలును కదా! అని భావం.

పట్టు పట్టరాదు పట్టు విడవరాదు
పట్టెనేని బిగియ బట్టవలయు
బట్టి విడుటకన్న బరగ జచ్చుట మేలు
విశ్వదాభిరామ! వినుర వేమ!

పట్టు పట్టకూడదు, పట్టిన తర్వాత విడవకూడదు. గట్టి పట్టే పట్టాలి. పట్టి విడచిపెట్టడం కంటే చావటం మేలు అని భావం.

## తెలుగు వత్తులు నేర్చుకుందామా...

| | | | | |
|---|---|---|---|---|
| క ్క | ఖ ్ఖ | గ ్గ | ఘ ్ఘ | ఙ ్ఙ |
| చ ్చ | ఛ ్ఛ | జ ్జ | ఝ ్ఝ | ఞ ్ఞ |
| ట ్ట | ఠ ్ఠ | డ ్డ | ఢ ్ఢ | ణ ్ణ |
| త ్త | థ ్థ | ద ్ద | ధ ్ధ | న ్న |
| ప ్ప | ఫ ్ఫ | బ ్బ | భ ్భ | మ ్మ |

| | | | | |
|---|---|---|---|---|
| య ్య | ర ్ర | ల ్ల | వ ్వ | శ ్శ |
| ష ్ష | స ్స | హ ్హ | ళ ్ళ | క్ష ్క్ష |

❖❖❖❖❖

# ప్రవాసంలో తెలుగు

శ్రీమతి అరుణ శర్మ నిమ్మగడ్డ, సిడ్నీ

ఈ నాడు యిక్కడ సమావేశమైన విశిష్ట అతిధులకు,పెద్దలకు, మిత్రులకు నమస్కారాలు,

జూమ్ వేదికగా చేసుకుని స్నేహశీలి మిత్రురాలు శ్రీమతి పెయ్యేటి శ్రీదేవిగారి పుస్తక ఆవిష్కరణ మరియు సిడ్నీ లో తెలుగు అసోసియేషన్ వాహిని నిర్వహిస్తున్న మూడవ సాహితీ సదస్సు ను గొప్ప అభిలాషతో నిర్వహిస్తున్న శ్రీమతి గొల్లపూడి విజయమాధవి గారికి అభినందనలు.

కోవిడ్ మన బంధువులకు, బాధ్యతలకు, మరియు చిన్న,చిన్న సంతోషాలను
దూరంచేస్తోంది. అయితే కాలానుగుణంగా ఉద్యోగబాధ్యతలతోపాటు మన కార్యకలాపాలను పెద్దలు సత్ కాలక్షేపం తో పాటు పిల్లలను ఉత్సాహపరుస్తూ జూమ్ లో చాలా కార్యక్రమాలు జరుగుతున్నాయి.

సాహిత్యం అనగానే ప్రాచీన కవులు, తెలుగులో పంచకావ్యముల రచనలు చేసిన ప్రబంధ కవులు వారు ప్రయేగించిన శబ్దాలంకారములు, చేసిన కావ్యవర్ణనలను మననం చేసుకొంటాం. ఇప్పటి ఆధునిక కవిత్వాన్ని ఆ సాహిత్య మాధుర్యాన్ని మనం ఆస్వాదించటంతో పాటూ ఈ భాషా సంపదను ప్రవాసంలో వుండే ముందుతరానికి ఎలా చేర్చాలి వారికి కూడా తెలుగుభాష అనుభూతిని కలిగించే మార్గాలు ఏమిటి??అంటే యిటువంటి సాహితీ సదస్సులని చెప్పవచ్చు. భాష నేర్చుకునేందుకు తమ వంతు ప్రయత్నిస్తున్నారు యిక్కడి పిల్లలు,యువతరం
చిన్నప్పుడు నేర్చుకున్నా పెరుగుతూ తెలుగు మాట్లాడే అవసరం తగ్గి మర్చిపోవటం జరుగుతోంది. దానికి పరిష్కారం అంతేకాకుండా పిల్లల్లో భాషా వికాసం కొరకు
ప్రవాసంలో సాహితి సదస్సుల, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారానే పిల్లల్లో భాషపై ఒక అవగాహన వస్తుంది. మనదైన తెలుగు చరిత్ర తెలుగు వాఙ్మయం, మహనీయుల గాధలు, పండుగల ప్రాముఖ్యత, క్షేత్రాల వైభవ ఉన్నతిని తెలియజేయటానికి మనం ప్రాధాన్యతనివ్వాలి,యిస్తున్నాం కూడా!!

జాతీయాలు నుడికారాలు,పదబంధాల వాడుక గూర్చి ,త్యాగరాజు మన అందించిన సంగీత సంపద ,ఆధునిక కవుల పద కవిత్వం లలితమైన పదముల, సౌందర్యం
వారికి పరిచయం చేయాలన్న తపన అవసరం. ఇక మంచి తెలుగుసినిమాలు చూడటానికి ప్రోత్సహించటం ముఖ్యమే. కొందరు తల్లిదండ్రులు తెలుగు మాట్లాడటం చిన్నతనంగా భావించటం, భాష మీద పట్టు
లేక మరికొందరు, తెలుగు భాషకే దూరంగా ఉండిపోతున్నారు.

మాతృభాష అనుభూతి కోసం అన్న పరిణితి వచ్చేవరకు తల్లిదండ్రులు వారిని ఉత్సాహపరుస్తూ, శ్రద్ధవహించాలి. పూర్వంలాగా కాక యిప్పుడు తెలుగు నేర్చుకునేందుకు,యిక్కడి మన తెలుగు రేడియేలు మరెన్నో ఎన్నో మాధ్యమాలు, తెలుగు వారిని కలిసే అవకాశాలు........ సాటి తెలుగు పిల్లలతో కలిసి మెలిసి తిరగటం వల్ల తెలుగు నేర్చుకోనే వీలుకలుగుతుంది.

అక్షర నాదం తో కూడినది తెలుగు భాష. ధారణాశక్తిని పెంచే శతక పద్యాలు. శబ్ద, భావ గతులతో వుండే మన తెలుగు సాహిత్యం,ఛందస్సు చక్కని భావ ప్రకటనతో నిండిన పద్యాలు,తెలుగు భాషలోని గొప్పతనం.
పసితనంలో పిల్లలకు చెప్పే భక్తి రసం తో కూడిన కథలు వారి మనసుకు హత్తుకు పోతాయి.
ఇక మన వాగ్గేయకారులు అందించిన సాహిత్యం తో భాషాభివృద్ధి ముడిపడి వుంది. సంగీతం ద్వారా కొంతవరకు


ప్రయత్నిస్తున్నారు మన పిల్లలు అన్నమయ్య సాహిత్యంలో యిమిడి యున్న అచ్చ తెలుగు పదాలు చాలు, మన భాషలో....సంస్కృతిలోని "చేవ" అర్థం చేసుకునేందుకు.

నామాటలు ముగించే ముందు ఒక ప్రశ్న?? తెలుగులో మనం మాట్లాడితే ఇంగ్లీష్ లో కాకుండా తెలుగులో జవాబు చెబుతున్నారా?? పిల్లలు??? యువతరం ........అలా అయితే వారిలో తెలుగు పట్ల అభిమానం, తెలుగు మాట్లాడే ఆత్మవిశ్వాసం వున్నట్లే.!!!

ఇక్కడ ఎదుగుతున్న మన పిల్లలు, రాబోయే తరం, మనస్సు పెట్టి మనదైన తెలుగు భాష నిలబెట్టుకునే"""మన తెలుగు"" అన్న భావోద్వేగంతో భాషా మాధుర్యాన్ని ఆస్వాదించాలని కోరుకుందాం!!

ఈనాడు భావి తరాలకోసం కూడా పెద్దలు అపూర్వమైన సూచలందిస్తున్న ఈ సాహితి సదస్సును ఎంతో సమర్థవంతంగా నిర్వహిస్తున్న శ్రీమతి గొల్లపూడి విజయ మాధవి గారికి మరొక్కసారి నా అభినందనలు. ఇటువంటి సభల్లో ముందు ముందు భావి తరం వారు పాల్గొనాలని ఆకాంక్షిస్తూ సెలవు ........ మీ అరుణ శర్మ నిమ్మగడ్డ.

❖❖❖❖❖




❖❖❖❖❖


TaxNET
AUSTRALIA
Suit 7 Level 7,Strathfield Plz.
11 Boulevarde Pde
Strathfield, NSW 2135
Gopal K Gatiganti
Regd. Tax Agent
Ph: 9746 5858 Fax: 9746 5865
Mob: 0433 333 585
gopal@taxnetaustralia.com.au
www.taxnetaustralia.com.au

❖❖❖❖❖


Private courtyard available upto 50 people
Catering available
Royal
Paradise Biryani
Royal
Paradise Biryani
02 9763 5282
reservations@royalparadisebiryani.com.au
14 George Street North Strathfield
NSW 2137.

❖❖❖❖❖

WESTMEAD DOCTORS



## GENERAL PRACTICE

Telugu and
Hindi speaking
Female GPs
Male GPs

## ALLIED HEALTH

Psychologist
Physiotherapist
Podiatrist
Dietitian

## SPECIALISTS

Paediatricians
Adult Physician
Geriatrician
Cardiologist


## ONSITE PATHOLOGY


**Shop 6, Coles Complex**
**29-33 Darcy Road**
**WESTMEAD**

PH: 9687 4000
WESTMEADDOCTORS.COM.AU

Open 7 days

BULK BILLING AVAILABLE


Dr. Murali Thiruvengadam
MBBS, FRACGP
Principal GP, Conjoint Lecturer
Western Sydney University
Fluent in:
Hindi, Tamil, Telugu, Malayalam
RRMC RAILWAY ROAD MEDICAL CENTRE
QUALITY COMMUNITY CARE
P: (02)88891383 | F: (02)86254326
Bulk Billing
OPEN 7 DAYS
New Medical Centre at
Quakers Hill
Mon - Fri: 8.00am - 8.30pm
Sat: 8.00am - 6.00pm
Sun: 8.00am - 12.00pm
G02 / 25 Railway Road
Quakers Hill, NSW-2763
88891383
Fax: 86254326
www.railwayroadmedical.com.au



# Kameswari



Computed according to Druk Siddhantham with Chitra Paksha Ayanamsa. Tidhi and Nakshtra are finishing times and Varjyam is start and finish times - Standard or Daylight Savings Time (AEST/AEDT) as applicable in Australia.

## అక్టోబర్ 2021

ప్లవ భాద్రపద బ నవమి నుండి ఆశ్వీజ బ దశమి

శు – శుద్ధ; బ – బహుళ; వ – వర్జ్యం; పూ – పూర్వ; ఉ – ఉత్తర; రా - రాహు కాలం; పూర్తి అనగా తిధి/నక్షత్రం 00:00 నుండి మరుసటి రోజు 00:00 గంటల వరకు - 24 గంటల వ్యాప్తి. ఆస్ట్రేలియా లోని సిడ్నీ మెల్బోర్న్ కాల మానాలకు వర్తిస్తుంది.

**Panchanga Kartas: Neti Sivaramakrishna Sastry (Sydney) & Karra Bhaskara Sarma (Melbourne)**

| | | | | | |
|---|---|---|---|---|---|
| ఆది<br>R - 16:30 to 18:30 | 31<br>బ దశమి 19:52<br>మఖ 18:45<br>వర్జ్యం 6:33 వ 8:11 | 3 DLST ఆరంభం<br>బ ఏకాదశి 4:39<br>ఆశ్లేష 9:5<br>వర్జ్యం 21:0 వ 22:35 | 10<br>శు చవితి 10:21<br>అనురాధ 20:14<br>వర్జ్యం 1:54 వ 3:22 | 17<br>శు ద్వాదశి 23:3<br>శతభిషం 15:23<br>వర్జ్యం 22:1 వ 23:41 | 24<br>బ తదియ 8:29<br>కృత్తిక 3:25<br>వర్జ్యం 21:28 వ 23:16 |
| సోమ<br>R - 7:30 to 9:30 | సెలవు దినాలు<br>07 - నవరాత్రి ఆరంభం<br>13 - దుర్గాష్టమి<br>14 – మహర్నవమి<br>15 - విజయ దశమి | 4<br>బ ద్వాదశి 3:57<br>మఖ 8:55<br>వర్జ్యం 16:40 వ 18:12 | 11<br>శు పంచమి 7:38<br>జ్యేష్ఠ 18:22<br>వర్జ్యం 1:24 వ 2:52 | 18<br>శు త్రయోదశి 23:30<br>పూర్వాభాద్ర 16:17<br>వర్జ్యం లేదు | 25<br>బ చవితి 11:4<br>రోహిణి 6:29<br>వర్జ్యం 12:50 వ 14:39 |
| మంగళ<br>R - 15:00 to 16:30 | బడి సెలవులు<br>విక్టోరియా - 03 అక్టోబర్ వరకు<br>NSW - 01 అక్టోబర్ వరకు | 5<br>బ త్రయోదశి 2:34<br>పుబ్బ 8:9<br>వర్జ్యం 14:55 వ 16:25 | 12<br>శు షష్ఠి 5:12<br>మూల 16:51<br>వర్జ్యం 15:21 వ 16:51 | 19<br>శు చతుర్దశి పూర్తి<br>ఉత్తరాభాద్ర 17:45<br>వర్జ్యం 2:29 వ 4:10 | 26<br>బ పంచమి 13:46<br>మృగశిర 9:43<br>వర్జ్యం 19:8 వ 20:55 |
| బుధ<br>R - 12:00 to 13:30 | సిడ్నీ<br>సూర్య ఉ అ<br>1 5:32 18:57<br>8 6:23 19:02<br>15 6:14 19:08<br>22 6:05 19:14<br>29 5:57 19:20 | 6 ●<br>బ చతుర్దశి 0:30<br>బ అమావాస్య 22:0<br>ఉత్తర 6:42<br>వర్జ్యం 14:27 వ 15:55 | 13<br>శు సప్తమి 3:13<br>పూర్వాషాఢ 15:48<br>వర్జ్యం 2:2 వ 3:34<br>వర్జ్యం 23:33 వ 1:6 | 20<br>శు చతుర్దశి 0:30<br>రేవతి19:32<br>వర్జ్యం 6:39 వ 8:22 | 27<br>బ షష్ఠి 16:16<br>ఆరుద్ర 12:37<br>వర్జ్యం లేదు |
| లక్ష్మి<br>R - 13:30 to 15:00 | మెల్బోర్న్<br>సూర్య ఉ అ<br>1 5:56 18:24<br>8 6:45 19:30<br>15 6:35 19:37<br>22 6:25 19:44<br>29 6:16 19:51 | 7 ఆశ్వీజం<br>శు పాడ్యమి 19:12<br>హస్త 4:49<br>వర్జ్యం 12:8 వ 13:36 | 14<br>శు అష్టమి 1:28<br>ఉత్తరాషాఢ 15:3<br>వర్జ్యం 19:0 వ 20:34 | 21 ●<br>శు పూర్ణిమ 1:55<br>అశ్విని 21:46<br>వర్జ్యం 17:24 వ 19: 8 | 28<br>బ సప్తమి 18:13<br>పునర్వసు 15:8<br>వర్జ్యం 1:52 వ 3:38<br>వర్జ్యం 23:49 వ 1:33 |
| శుక్ర<br>R - 10:30 to 12:00 | 1 భాద్రపదం<br>బ నవమి 2:28<br>పునర్వసు 5:59<br>వర్జ్యం 14:29 వ 16:11 | 8<br>శు విదియ 16:15<br>చిత్ర 2:46<br>వర్జ్యం 7:50 వ 9:17 | 15<br>శు నవమి 0:13<br>శు దశమి 23:29<br>శ్రవణం14:43<br>వర్జ్యం 18:45 వ 20:21 | 22<br>బ పాడ్యమి 3:43<br>భరణి పూర్తి<br>వర్జ్యం 8:27 వ 10:14 | 29<br>బ అష్టమి 19:35<br>పుష్యమి 17:11<br>వర్జ్యం లేదు |
| శని<br>R - 09:00 to 10:30 | 2<br>బ దశమి 3:29<br>పుష్యమి 7:29<br>వర్జ్యం 20:36 వ 22:15 | 9<br>శు తదియ 13:15<br>స్వాతి 0:30<br>విశాఖ 22:15<br>వర్జ్యం 5:34 వ 7:1 | 16<br>శు ఏకాదశి 23:1<br>ధనిష్ఠ 14:54<br>వర్జ్యం 22:15 వ 23:53 | 23<br>బ విదియ 5:54<br>భరణి 0:30<br>వర్జ్యం 13:57 వ 15:45 | 30<br>బ నవమి 20:7<br>ఆశ్లేష 18:22<br>వర్జ్యం 6:37 వ 8:18 |

saranagatha deenarta paritrana parayane sarvasyarthi hare devi narayani namostuthe |
sarvaswarupe sarvese sarva sakthi samanvithe bhayebhyasthrahino devi durge devi namostuthe ||


SRI LAKSHMI SUPERMARKET
SLS
WEEKEND DEALS
Friday
Saturday &
Sunday Only
FRUIT & VEG
SPICES & LENTILS
FROZEN FOODS
UTENSILS
SNACK
FLAVOURS
RICE
Visit our store for
Weekly specials
WIDE RANGE OF GROCERIES,
INDIAN, SRILANKAN, NEPALESE,
PAKISTAN & BANGLADESH
86 Station Street,
Wentworthville NSW 2145

## తెలుగు వాహిని పాఠకుల స్పందన

ఈసారి వాహిని సంచిక ఎప్పట్లాగే చాలా బాగుంది. సంపాదకీయం, విశ్లేషణ,భగవద్గీత వివరణ ఎంతో బాగున్నాయి.
వాట్సప్ వదంతులు కథ యింకా కొంచెం వ్రాస్తే బాగుండుననిపించింది.
శ్రీదేవి గారి కథ, అఖిలార్థ గణపతి పాట, యిండియన్ వీసా కళ్లకి కట్టినట్టుగ నున్న వివరాలు నాకు నచ్చేయి. విజయ గారి కవిత నిత్య జీవనపయనము చూపించింది.
గొలుసు కథ ప్రయోగాత్మకంగా వుంది. పిల్లల కోసం పేజీ కేటాయించడం బాగుంది.
అందరినీ విఘ్నాలనుంచి విముక్తి కలిగించి తొలి పూజలందుకునే (బాపుగారి) గణనాథుని ముఖచిత్రంతో వెలువడిన సెప్టెంబర్ నెల వాహిని మమ్మల్ని ఎంతో ఆకట్టుకుంది...

**శ్రీమతి విజయ చావలి, సిడ్నీ**

అంతర్జాలంలో సాహితీ సదస్సు అద్భుతంగా నిర్వహించిన వాహిని సభ్యులకు అభినంద3నలు... ఒక పాఠకురాలిగా అందులో నాకు ప్రవేశం కలిగించిన విజయ గొల్లపూడిగారికి కృతజ్ఞతలు... పాఠకులను గుర్తించి వారిని ఇలా సదస్సులకు ఆహ్వానించడం ఇదే మొదటిసారి అనుకుంటాను... అందులో నేను వుండటం నాకు చాలా ఆనందం కలిగించింది...
పూజ్య గురువులు గౌరవనీయులు సామవేదం షణ్ముఖ శర్మగారి ప్రసంగం, పెయ్యేటి శ్రీదేవిగారి 'పిల్లల రాజ్యం' పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం మమ్మల్ని ఎంతగానో అలరించాయి... సమయాన్ని వెచ్చించాలే గానీ ఏదో ఒక వ్యాపకంలో నిమగ్నమవడానికి మార్గాలెన్నో... నిజమే కదా!.. ఆ అన్వేషణలో ఎన్నో నేర్చుకోవచ్చు...

భగవద్గీతలో ఆత్మానందానికి చూపించిన మార్గం విషయ వాంఛలను తొలగించుకోవడమే... నిజమే... కోరిక వున్నప్పుడు అది తీరకపోతే నిరాశ కలుగుతుంది... ఇది అందరికీ ఆచరణ యోగ్యం... పెయ్యేటి రంగారావుగారు ప్రతి పదాన్ని వివరిస్తూ బాగా విశదీకరించారు... 'వామన జయంతి' చదువుతుంటే ఒక్కసారిగా చిన్నప్పుడు చదివిన పుస్తకాలు గుర్తుకు వచ్చాయి... సర్వాంగసుందరమైన భగవంతుని సృష్టిని అద్భుతంగా వివరించారు...

'పెయ్యేటి రంగారావుగారి వేడుకున్న అఖిలార్థ ప్రదాతా గణపతి' చాలా బాగుంది... భవబంధాలను తొలగించమని వేడుకోవటం బాగుంది... పెయ్యేటి శ్రీదేవిగారి 'వడ్లగింజలో బియ్యపుగింజ' సరదాగా సాగింది... విజయగారి వినాయక పూజ పత్రిలో వివరించిన ఆరోగ్య ప్రయోజనాలు ఉపయోగకరంగా వున్నాయి...

కమలగారి 'పౌరుషిణి' పేరు కొత్తగానూ కథనం గమ్మత్తుగానూ వుంది... 'ఇండియా వీసా అంటేనే మహా ప్రయాస' చిట్టెన్ రాజుగారి వీసా వుదంతం బాగుంది... గొలుసు కట్టు నవల 'నీహారిక' కలుపుతున్న తీరు బాగుంది...

ఆద్యంతం ఆసక్తికరంగా తీర్చిదిద్దిన వాహినీ సంపాదకులకు అభినందనలు...

**శ్రీమతి షామీరు జానకీ దేవి, హైద్రాబాద్**

❖❖❖❖❖


Swagath
Biryani House
(02) 8810 6690
http://www.swagath.com.au
46 Station Street
Wentworthville
NSW 2145

❖❖❖❖❖


Venkat Kantipudi, B.Com, MPA, FIPA, FTIA
HOME LOANS
INVESTMENT & SMSF LOANS
TAX RETURNS & ACCOUNTING
Mortagage Broker & Tax Agent
Suite 11/55 Phillip St, Parramatta, NSW
Phone: 02 9633 2536 Mob: 0421 374 365
Email: venkat@associatedaccounting.com.au

❖❖❖❖❖

# నీహారిక

గొలుసుకట్టు నవల

## 9

## (మరదాన ధరణీశ్వరి )

మూర్తి కంగారుగా "ఏమైంది నీహారికా.."

అంటూ చేతులతో పక్కకు తీసుకొచ్చి కూర్చోబెట్టి నొప్పి దగ్గర తన చేతులతో సున్నితంగా కొంచెం మసాజ్ చేశాడు.

"ఏమీ లేదు, జారి కాలు కొంచెం బెణికి నట్లు అయింది." బాధగా అంది...

జనం ఎక్కువగానే వచ్చారు సినిమాకు.. ఎంత త్వరగా బయటకు పోదామా అన్న ఆతృతలో అందరు ఎవరిదారిన వారు పోతుంటే, చేయిపట్టుకొని నడవాలన్న కోరికతో నడిపిస్తున్నాడు మూర్తి...

"ఆగాధమౌ జలనిధిలోనే ఆణిముత్యమున్నటులే,

కష్టాల అడుగున దాగి సుఖమున్నదిలే..."

నిజమే... తను అనుకున్నది సాధించాలంటే కొన్ని చోట్ల సాహసించక తప్పదు.. ఇలాంటి ఒడిదుడుకులు ఎన్ని వచ్చినా సరే.

అసలు మూర్తికి తెలియని రహస్యం ఒకటి ఉంది. ఎంత మందినో పరీక్షించి అతన్ని ఎన్నుకుంది ఆమె. ఆ పనిలో ఉండగానే, అతని వ్యక్తిత్వం ఎంతగానో మనసుకు నచ్చింది. ఎవరూ లేని ఆమెకు అతను మానసికంగా చాలా దగ్గర అయ్యాడు. ఓ క్షణం ఆలోచించింది కూడా, ఇతనితో జీవితం బాగుండవచ్చునని...

అతను ఏమీ సందేహించకుండా, తన కాలు పట్టుకుని రాస్తూ ఉంటే, ఎంతో హాయిగా ఉంది...

ఆమె ఆలోచనలలో ఉంటే, మూర్తి, నా ప్రేమపయనానికి ఈ కాలి బెణకటం దేవుడు చూపిన ఆకుపచ్చ దీపం అనుకున్నాడు.

"నీహారికా... నీహారికా..."

రెండు భుజాలు పొదివి పట్టుకుని పిలిచాడు.. "నొప్పిగా ఉందా నీహా..."

తన ఆలోచనల నుంచి బయటకు వచ్చి... "ఎస్ నీరజ్.. అడుగు వేయడం కష్టంగా ఉంది..."

నీరజ్... ఆ పిలుపు తన మదిలో గిలిగింతలు పెట్టింది... అయినా పరిస్థితి వేరు కదా...

"సరే ఇంట్లో ఒక్కదానివే కదా మరెలా..."

"రాత్రి 11 దాటితే ఆ ప్రాంతంలోకి, పైగా మెట్లు ఎక్కి వెళ్లడం కష్టం... మా ఇల్లు ఇక్కడి నుంచి కొంచెం దూరమే..."

తన మనసులో మాట తను చెప్పకుండా మూర్తితో చెప్పించాలని ఆరాటం...

"నీహా, నీకు అభ్యంతరం లేకపోతే మా ఇంటికి..."

ముందే అలా అడిగితే తను ఏమనుకుంటుందోనని మరోసారి అవకాశం చేయిజార్చుకోవడం ఇష్టం లేక అడిగి మధ్యలో ఆపేశాడు...

"సరే" అంది మొహమాటానికి అన్నట్లు

ఆటోని పిలిచి మూర్తి ఇంటికి వెళ్లారు..

సువిశాల ప్రదేశంలో అపార్ట్‌మెంట్. చుట్టూ ప్రహరీ. ఎల్ఈడీ లైట్ల వెలుగులో అప్పుడే నిద్రపోతున్న అందమైన పూలమొక్కలు... చల్లని వెన్నెలలో రెక్కలిప్పుతున్న ఎర్రగులాబీ తన ప్రేమకు స్వాగతం పలుకుతున్నట్లనిపించింది నీహారికకి...

రాత్రి కావడంతో మనుషుల అలికిడి లేదు అలాగని భయంకరంగానూ లేదు... ఆహ్లాదకరంగా ఉంది...

మెట్ల వరకు నెమ్మదిగా నడిపించాడు మూర్తి...

అక్కడ నుంచి మాత్రం నీహారిక మొండికేసింది "నీరజ్ ఎలా.. నా వల్ల కాదు..."

మూర్తి మొహమాట పడ్డాడు...

నిజానికి ఇంత వరకు వస్తుందని కలలో కూడా ఊహించని పరిణామం కళ్లముందు కనిపిస్తుంటే తనను తాను గిల్లుకున్నాడు...

"హలో బాసూ.. నన్నిక్కడే ఉండమంటావా ఏంటి?"

మూర్తి తేరుకుని తన రెండు చేతులతో ఎత్తుకుని పైకి తీసుకెళ్లాడు...

నీహారికకు ఒక వైపు ఆనందంగానే ఉంది.

కోర వయస్సు, ఒంటరితనం..

ఎలా తీసుకెళ్లాడో తనకే తెలియనట్టుగా వెళ్లాడు మూర్తి... ప్రేమ మైకం. అదృష్ట దేవత ఆశీసురాలైందేమో అనుకున్నాడు, మనసులో...

రూమ్ తాళం తీసి పవర్ ఆన్ చేయగానే తెల్లని కాంతితో పాటు కమ్మని గాత్రం కూడా మనసుని తాకింది..

"ప్రేమ బృందావనం పలికెలే స్వాగతం"

పాట వింటూ చైర్‌లో కూర్చుంటూ.. "నీరజ్ ఇంట్లో ఎవరైనా...?"

"ఎవరూ లేరు... నేను అన్ని స్విచ్‌లు ఆఫ్ చేయను.. జస్ట్ పవర్ ఆఫ్ చేస్తాను.. మ్యూజిక్ సిస్టంలోంచి అలా. ప్రస్తుతానికి నేనొక్కడినే.. ఏ భయం లేదులే నీహారిక..."

ఆ మాటకు ఒక్క సారి గుండె లయ తప్పింది. "ప్రస్తుతానికి అంటే ?"

"అప్పుడప్పుడూ నా ఫ్రెండ్ వస్తుంటాడంతే"...

ఏం తీసుకుంటావు నీహా... హార్లిక్స్, ఫ్రూట్స్..."ఓడీసీ స్ప్రే చేస్తూ అడిగాడు..."

"ఫ్రూట్స్ తిందాం" అంది...

రాత్రి సమయం 11 తను కిచెన్‌లోకి వెళ్లగా మళ్లీ పాట...

"ప్రేమ బృందావనం పలికెలే స్వాగతం...

గాలికే నీ అందం కవితలే నేర్పెనమ్మా...



వీణియకే నీ గానం స్వరములే తెలిపెనమ్మా..."

మూర్తి తనను చూసి పాడుతున్నట్టుంది...

బంగారు కానుక.. నిజమే మూర్తికి భార్య కావడమే ఒక బంగారు కానుక.

ప్లేటులో ద్రాక్ష, ఆపిల్ ముక్కలు పట్టుకుని ఒక చేత్తో వాటర్ బాటిల్ పట్టుకుని వచ్చాడు మూర్తి.

"రూమ్ చాలా నీట్‌గా ఉంది నీరజ్. బ్యాచిలర్ రూంలా అసలు లేదు. నిన్ను చేసుకునే రాకుమారి అదృష్టవంతురాలు.."

కొంచెం కొంటెగా అన్నాడు మూర్తి "ఓ అదా.. అర్ధరాత్రి నా గాల్‌ఫ్రెండ్ వచ్చి చక్కపెడుతుందిలే"

నోరెళ్లబెట్టడం తనవంతు.. అయింది..

ద్రాక్ష పళ్లు తింటూ కిటికీ నుండి బయటకు చూస్తున్నారు.

మూర్తి ఫ్రీగా ఉండలేకపోతున్నాడు.. ఏం మాట్లాడితే ఏం అపార్థం చేసుకుంటుందేమోనని మౌనంగా ఆ అందాన్ని నయనానందకర క్షణాలను మిస్ అవకూడదని అలానే చూస్తూ కూర్చున్నాడు...

"నీరజ్" పిలిచింది మెల్లిగా...

"ఆరోజు గొడుగు నాకెందుకు పట్టాలనిపించింది?"


"అదీ.. వర్షం కదా అందుకనీ"

"చాలా మంది నాకంటే ముందు వెళ్లారుగా!" వాళ్లకెవరికీ పట్టని గొడుగు నాకెందుకో?

"అదేం లేదు కానీ... నిన్ను దూరం నుంచి చూడగానే ముందెపుడో.. ఎక్కడో నీ రూపం చూసినట్టనిపించింది.. కానీ.. గుర్తులేదు.. అలా ఇప్పటికీ గుర్తులేదు కానీ ఇప్పటి నీహారిక మాత్రం మరిచిపోనిది.." అన్నాడు ప్రేమగా.. ఒకే ద్రాక్ష పండును ఇద్దరూ అందుకున్నారు అప్రయత్నంగా మనసులో అలజడి...

"నీహారికా!... నా స్నేహాన్ని వదిలి పోవు కదా!"

---



ఆర్తిగా అడిగాడు ధైర్యం చేసుకుని

"ఓన్లీ ఫ్రెండ్‌షిప్పేనా.. లేక!!!" సిగ్గుల ధారలు సింగారించుకున్న మందహాసంతో అడిగింది.

"నీహా.. నిన్ను చూడగానే నీలో ఏదో ఆకర్షణ నన్ను లాక్కుంది... అంతే. నీకిష్టమైతే... నీ ఆత్మీయునిగా..."

ఇంక ఏమీ మాట్లాడలేకపోతున్నాడు..

"ఇష్టం లేకపోతే ఇంతటితో మర్చిపో...

నువ్వు ఈ బెడ్‌పై పడుకో నేను పక్క రూంలో పడుకుంటా".. లేచాడు..

"నీరజ్! అన్నీ నువ్వే అనుకుంటే ఎలా?.." అంది

"స్వామి! నేను నీ కోసమే వచ్చాను పొమ్మంటే ఎలానాయనా?.. అందామనుకుంది కానీ అనలేకపోయింది...

"నీరజ్ నువ్వు ఈ సోఫాలో పడుకుంటావా.."

అలా అడిగేసరికి.. ఇంకేం రెండు సైన్యాలు వేయాలనిపించింది..మనసుకు.. సరే నీహా నువ్వెలా అంటే అలా..

అంటూ పడుకున్నారిద్దరూ...

సోఫా ఎదురుగానే ఉండడంతో అలా చూస్తున్నాడు తనవైపే...

పసిడి రంగు మోములో చిరుదరహాసపు పున్నమిజాబిలిపై మందహాసమున నాట్యమాడుతున్న ముంగురులు.. కళ్ల ముందుంటే చల్లని వెన్నెల ఎదురుగా పలకరిస్తూ నీలిమబ్బుల్లో దాగున్న చందమామ దోబూచులాడుతున్నట్టుంది.. మూర్తికి..

నీహారిక కళ్లు మూసుకుంది కానీ మనసులో చిన్న అలజడి... ఆలోచనలు...

"అలుపెరగని ఈ జీవన ప్రయాణంలో చిన్న అలజడి".. తను చేస్తున్నది తనకు సబబే అనిపించింది.

పాడే కోయిలా... వీచే చల్లగాలి... కురిసే వానచినుకూ... వెన్నెలిచ్చే చంద్రుడూ ఇవన్నీ తనకు భరోసా... అనుకుంటుండగానే నిదురపోయింది...

మగత నిద్రలో ఉన్న నీరజ్.. సడెన్‌గా లేచాడు.. ఎదురుగా ప్రశాంతంగా నిద్రపోతుంది తను

...ఓహో ఇంతదాకా కల కన్నానా..ప్స్

అర్ధరాత్రి లేచి నన్ను పెళ్లి చేసుకుంటావా నీరజ్.. నేనంటే నీకిష్టం కదా అనడుగుతున్న నీహారిక. మదిలో మెదిలింది సమయం మూడు దాటింది...

వేకువజామున వచ్చే కలలు నిజమవుతాయంటారు.. అదే నిజమైతే నా ఆనందానికి అవధులెక్కడ. అనుకుంటూ మళ్లీ పడుకున్నాడు మూర్తి.

తెల్లవారగానే.. హడావుడిగా తిరుగుతుంది నీహారిక..

"అరే అపుడే లేచావా.. ఏమైంది ఏం వెతుకుతున్నావ్? కాలునొప్పి ఎలా ఉంది?". ఇవేమీ విన్పించుకోకుండా పరుగందుకొంది.. "ఫైల్ ఎక్కడో మర్చిపోయాను.. అర్జంటుగా ఆఫీసుకు వెళ్లాలి.. సాయంత్రం కలుద్దాం" అంటూ పరుగున వెళ్లి పోయింది... ఫైల్, హోటల్ టేబుల్, గుర్తుంది తనకు కానీ ఎలా చెప్పాలి..


కనీసం ఫోన్ నెంబర్ కూడా తీసుకోలేదు. తన ఆఫీసు ఎక్కడ?.. ఎలా కలవాలి? అనుకుంటూ తనని తనే తిట్టుకుంటూ నిట్టూర్చాడు మూర్తి.. ఆమె వెళ్లిన వైపే చూస్తూ..


" అప్పుడు గుర్తుకు వచ్చాయి మూర్తికి ఆ ఫైల్‌లో తను చూసిన అంకెలు.."

మూర్తి యదాలాపంగా, టేబుల్ లైట్ వెనుక చూస్తే, సన్నటి దారంతో గూడు అల్లుతున్న సాలె పురుగు కనిపించింది. అతనికి తెలియకుండానే, అతని ఒళ్లు ఒకసారి జలదరించింది.

సశేషం

❖❖❖❖❖






SYDNEY TELUGU ASSOCIATION

# పాట నేర్చుకుందామా/పాడుకుందామా

**చిత్రం:** శ్రీ షిర్డీ సాయిబాబా మహత్యం *(1986)*

**సంగీతం** ఇళయరాజా

**గీతరచయిత:** ఆత్రేయ

**నేపథ్య గానం:** కె.జె. యేసుదాసు

సాయీ శరణం బాబా శరణం శరణం
సాయీ చరణం గంగా యమున సంగమ సమానం
ఏ క్షేత్రమైన తీర్థమైన సాయే
మా పాండురంగడు కరుణామయుడు సాయే
ఏ క్షేత్రమైన తీర్థమైన సాయే
మా పాండురంగడు కరుణామయుడు సాయే

సాయీ శరణం బాబా శరణం శరణం
సాయీ చరణం గంగా యమున సంగమ సమానం

విద్యా బుద్ధులు వేడిన బాలకు అగుపించాడు విఘ్నేశ్వరుడై
పిల్లా పాపల కోరిన వారిని కరుణించాడు సర్వేశ్వరుడై
తిరగలి చక్రం తిప్పి వ్యాధిని అరికట్టాడు విష్ణు రూపుడై
మహల్సా, శ్యామాకు మారుతి గాను మరి కొందరికి దత్తాత్రేయుడుగా
యద్భావం తద్భవతని దర్శనమిచ్చాడు ధన్యుల జేశాడు

సాయీ శరణం బాబా శరణం శరణం
సాయీ చరణం గంగా యమున సంగమ సమానం
ఏ క్షేత్రమైన తీర్థమైన సాయే
మా పాండురంగడు కరుణామయుడు సాయే
సాయీ శరణం బాబా శరణం శరణం
సాయీ చరణం గంగా యమున సంగమ సమానం

పెను తుఫాను తాకిడిలో అలమటించు దీనులను
ఆదరించె తానినాథ నాథుడై
అజ్ఞానం అలముకొన్న అంధులను చేరదీసి
అసలు చూపు ఇచ్చినాడు వైద్యుడై
వీధి వీధి బిచ్చమెత్తి వారి వారి పాపములను
పుచ్చుకొని మోక్షమిచ్చే పూజ్యుడై
పుచ్చుకున్న పాపములను ప్రక్షాళన చేసికొనెను
దౌత్య క్రియ సిద్ధితో శుద్ధుడై
అంగములను వేరు చేసి ఖండయోగ సాధనలో
ఆత్మ శక్తి చాటినాడు సిద్ధుడై

జీవరాశులన్నిటికి సాయే శరణం, సాయే శరణం
దివ్య జ్ఞాన సాధనకు సాయే శరణం, సాయే శరణం
ఆస్తికులకు సాయే శరణం, నాస్తికులకు సాయే శరణం
ఆస్తికులకు సాయే శరణం, నాస్తికులకు సాయే శరణం
భక్తికీ సాయే శరణం, ముక్తికీ సాయే శరణం
భక్తికీ సాయే శరణం, ముక్తికీ సాయే శరణం

https://www.youtube.com/watch?v=kPkPgSG5dMM

# శిధిల నగరం – 8

(నెవిల్ షూట్ నవల "Ruined city" కి అనువాదం)

అనువాద కర్త: జి.వి.సోమనాధ శాస్త్రి (సోమసుధ), హైద్రాబాద్

@@@@@@@@@

(వారన్ కారు దిగి తనను అక్కడ వదిలి వెళ్ళిపొమ్మని డొనాగ్ తో చెప్పాడు. తిరుగు ప్రయాణంలో డ్రైవరు రోడ్డు ప్రమాదానికి గురై మరణిస్తాడు. వారన్ ఒక పాక హోటల్లో టిఫిను తిని, అవసరానికి కొన్ని రొట్టెను రెండుగా చేసి కోటు జేబుల్లో దాచుకొంటాడు. ఆ రాత్రికి బెల్లింగ్ హాంలో బస చేసి, మరునాడు పాదయాత్ర ప్రారంభిస్తాడు. దారిలో కడుపులో విపరీతమైన నొప్పితో పడిపోతాడు. కొద్దిసేపటికి తేరుకొని దగ్గరలో ఉన్న గ్రామంలో బస చేస్తాడు మరునాడు కొండలెక్కకూడదని తీర్మానించుకొని సమతల ప్రాంతాల్లో పాదయాత్రకు బయలుదేరుతాడు. గత దినంలాగే మరొకసారి వచ్చిన కడుపులో నొప్పి ఎంతకీ తగ్గక తీవ్రమౌతుంది. తరువాత . . .)

@@@@@@@@@@@

పావుగంటసేపు రోడ్డు పక్కన గడ్డిలో నిస్సత్తువగా అలాగే పడి ఉన్నాడు. అతని పక్కనుంచి రెండు, మూడు కారులు ఆపకుండానే దూసుకుపోయాయి.

"ఇలా రోడ్డు మీద పడి ఉండటం క్షేమం కాదు. ఎక్కడికైనా చేరుకోవాలి" అని అతను తనలో గొణుక్కొన్నాడు.

తను నడిచి వచ్చేటప్పుడు అక్కడకు పావు మైలు దూరంలో ఒక యిల్లు కనబడింది. ఎలాగో ఓపిక చేసుకొని అక్కడకు చేరుకోవాలని అతికష్టంపై లేచి నిలబడ్డాడు. వెనక్కి తిరిగి వచ్చిన దారినే వంద అడుగులు నడిచాక, రోడ్డు అంచున కుప్పకూలిపోయాడు. తన వెనుక ఉరుముతున్న శబ్దం వినిపించి, అతి కష్టంపై లేచి కూర్చునే ప్రయత్నం చేస్తూ చేతిని గాలిలోకి నీరసంగా ఊపాడు.

ఒక లారీ అతని పక్కనొచ్చి ఆగింది. డ్రైవర్ స్టీరింగు ముందు కూర్చునే, రోడ్డు మీద వ్యక్తిని చోద్యంగా చూసాడు.

"ఏమైందన్నా?" అని అడిగాడు.

వారన్ చెబుతున్నది అతనికి వినపడలేదు. వెంటనే డ్రైవరు లారీ దిగి దగ్గరకు వచ్చాడు. నేలపైకి వాలిపోతున్న వారన్ భుజాన్ని పట్టుకొని, తన వైపుకి తిప్పుకొన్నాడు. "ఏయ్! ఏమైందన్నా? ఒంట్లో బాలేదా?"

"భరించలేని నొప్పి" వారన్ గిలగిల్లాడాడు. "పేగుల్లో! మంచివాళ్ళా ఉన్నావు. డాక్టరు దగ్గరికి తీసుకెళ్ళు."

డ్రైవరు అయోమయంగా చూసాడు. "నాకిక్కడ డాక్టర్లెవరూ తెలీదే! నేనేమో ఈ ప్రాంతానికి కొత్త" అంటూ బుర్ర గోక్కున్నాడు. "నువ్వేం బాధపడకన్నా! నీ సంగతి నేను చూసుకొంటాను."

లారీ రోడ్డుకి అడ్డంగా ఆగటంతో వెనకాల వచ్చిన రెండు కార్లు ఆగిపోయాయి. ఒక కారు నిండా మనుషులున్నారు. ఒక్క నిమిషంలో అక్కడొక గుంపు పోగయింది.

"ఎవరో పల్లెటూరి ఆసామి.  బాగా జబ్బు పడ్డాడు" లారీ డ్రైవరు వాళ్ళకి చెప్పాడు.  "అందరూ ఒక చేయి వేసి లారీలోకి ఎక్కించండి.  అతన్ని నేనెక్కడికైనా తీసుకెడతాను."

లారీలో సగం వరకూ పశుగ్రాసం కట్టిన గోనెబస్తాలు ఉన్నాయి.  వాటి నుంచి వింతగా తీయని వాసన వస్తోంది.  వెంటనే అక్కడ చురుకైన సందడి మొదలైంది.  లారీ వెనుక తలుపును కిందకు దించి బస్తాలన్నింటినీ ఒక పక్కలా పరిచారు.  ఎవరో వారన్ మీదకు వంగి అతని గొంతును నొక్కేస్తున్న చొక్కా కాలర్ ను వదులుచేసారు.

వెంటనే కొన్ని చేతులు అతన్ని భుజాల మీదకు ఎత్తుకొని లారీలో నిలబడ్డ వారికి అందించాయి.   లారీ డ్రైవరు అతన్ని పక్కలా సర్దిన గోనెబస్తాలపై సాధ్యమైనంతవరకు సౌకర్యవంతంగా పడుకొనేలా ఏర్పాటు చేసాడు.

“ఎంతో దూరం లేదు.  అంతా నేను చూసుకొంటానన్నా!  ఇప్పుడు బాగుందా?" అతన్ని అడిగాడు లారీ డ్రైవరు.

“ ఫరవాలేదు" వారన్ నీరసంగా బదులిచ్చాడు.  "ఇక్కడ బాగానే ఉంది.  డాక్టరు దగ్గరకు తీసుకెళ్ళండి."

“రెండు క్షణాలు కూడా పట్టదన్నా! " అతనికి ధైర్యం చెప్పి, డ్రైవర్ లారీ దిగి వెనుక తలుపును పైకెత్తి కొక్కాలు తగిలించాడు.  ఒక్క కుదుపుతో లారీ బయల్దేరింది.

వారన్ పశుగ్రాసం బస్తాల మధ్య యిరుక్కొని విపరీతమైన నొప్పితో మెలికలు తిరుగుతున్నాడు.  అతని టై ఎవరో దొంగిలించారు.  మెడ దగ్గర చొక్కా బొత్తాలు విప్పి ఉండటం వల్ల కొద్దిగా ఉపశమనం అనిపిస్తోంది.  చొక్కా జేబు తేలికగా అనిపించి తడిమి చూస్తే పర్సుని కూడా ఎవరో కొట్టేసినట్లు తెలిసింది.  అతనికి అవన్నీ తెలుస్తున్నా, పెద్దగా బాధ అనిపించలేదు.  అంతకన్నా ఎక్కువగా అతన్ని కడుపులో నొప్పి బాధిస్తోంది.

ఉన్నట్లుండి లారీ ఆగి కేబిన్లోంచి డ్రైవర్ మాటలు వినిపించాయి.

"ఎవరో పల్లెటూరోడు.  బాగా జబ్బుపడ్డాడు.  మూడు , నాలుగు మైళ్ళ వెనుక రోడ్డు మీద పడుంటే వెనకాల ఎక్కించాను.  కడుపులో నొప్పి అని నాకర్థమైంది.  డాక్టర్ దగ్గరకు తీసుకెళ్ళమని చెబుతున్నాడు.  నేనేం చేయను?"

" కడుపులో నొప్పా?  ఒకసారి చూడనీయి."

లారీ వెనుకభాగంలో తలుపుని కిందకు దించి ఒక కానిస్టేబులు లోనికెక్కాడు.   అతను వారన్ పక్కన మోకాళ్ళపై కూర్చుని పలకరించాడు.  "ఏమి జరిగింది?" అని అడిగాడు.  "నొప్పి ఎక్కడ?"

"పేగుల్లో!" వారన్ బదులిచ్చాడు.   "తట్టుకోలేని బాధ. దగ్గరలో డాక్టరు ఉన్నాడా?"

" ఇక్కడ డాక్టరెవడూ లేడు" కానిస్టేబులు బదులిచ్చాడు.   "అదిప్పుడే అకస్మాత్తుగా వచ్చిందా?  ఇంతకు ముందెప్పుడైనా వచ్చి తగ్గిందా?"

“ మూడు రోజుల క్రితం కండరాలు పట్టేసినట్లు అనిపించి తగ్గింది.  నిన్న మరొకసారి వచ్చింది.  అప్పుడొచ్చినా కొద్దిసేపు ఉండి తగ్గిపోయింది.  ఇంత విపరీతంగా రాలేదు" అని వారన్ కొద్ది క్షణాలాగాడు.  తిరిగి మెలికలు తిరుగుతూ, "ఈ బాధ ఎక్కువై తట్టుకోలేక పోతున్నాను" అని చెప్పాడు.  అతని మాటలను వాళ్ళిద్దరూ ఆసక్తిగా విన్నారు.

" సరె! " అంటూ కానిస్టేబుల్ లారీ డ్రైవరు వైపు తిరిగాడు.
 "అతనికి యిక్కడ మనమేమీ చేయలేము.  నువ్వు ఎటువైపు వెడుతున్నావు?"

"బరంటన్" డ్రైవర్ బదులిచ్చాడు.  " ఈ సరుకంతా అక్కడ దింపి రాత్రికి న్యూకాజిల్ కి తిరిగొస్తాను."

"షార్పుల్స్ మీదుగా వెడతావా?"

" అదే దారి."

"అక్కడ ఆసుపత్రిలో యితన్ని దించేయి.  అదెక్కడుందో నీకు తెలుసా?"

“ పామర్ స్ట్రీట్ వెనకాల వీధి.  అక్కడేనా?"

" అదే" కానిస్టేబుల్ అన్నాడు.  "నువ్వితన్ని అక్కడ దింపేయి.  ఇతన్ని తీసుకొస్తున్నావని నేను యిప్పుడే వాళ్ళకి ఫోను చేసి చెబుతాను."

కానిస్టేబుల్ జేబులోంచి చిన్న పుస్తకం తీసుకొని లారీ దిగి, వెనుకభాగంలో ఉన్న లారీ నంబరును, డ్రైవరు వివరాలను వ్రాసుకొని, వాళ్ళను విడిచిపెట్టాడు.

కొన్ని మైళ్ళ వరకూ లారీ ఎత్తి కుదేస్తుంటే భరించలేని నొప్పితో మైకం కమ్మి, ఆ బస్తాలపై వారన్ నిస్త్రాణగా పడి ఉన్నాడు.  కొంతసేపయ్యాక ఏదో పట్టణంలో ప్రవేశించినట్లు అతను గమనించాడు.  కొంతదూరం కంకర రాళ్ళపై లారీ ప్రయాణించినట్లు అనిపించింది.  చివరికి లారీ ఒకచోట ఆగి, డ్రైవరు దానిలోంచి దిగాడు.

"ఒక స్ట్రెచర్ తీసుకొని రా అన్నా! ఎవరో కడుపులో నొప్పి అని చెబుతున్నాడు" డ్రైవర్ మాటలు వినిపించాయి.

ఒక పనివాడు లారీ ఎక్కి "రావయ్యా! లారీ దిగు" అన్నాడు.  తరువాత వాళ్ళ సాయంతో వారన్ లారీ దిగి స్ట్రెచర్ పై ఆసుపత్రిలోకి చేరుకొన్నాడు.  ప్రతిధ్వనించే వరండా గుండా తీసుకెళ్ళి, కాజువాల్టీ గదిలో పరీక్షించటానికి ఒక మంచంపై అతన్ని పడుకోబెట్టారు.

వారన్ ఆ లారీ డ్రైవరుకి కృతజ్ఞతలు చెబుదామనుకొన్నాడు, కానీ అప్పటికే అతను వెళ్ళిపోయాడు. ఎక్కడా సమయాన్ని వృధా చేసేవాడిలా డ్రైవర్ కనిపించలేదు.

ఒక కుర్ర సర్జను సిస్టరుతో కలిసి అక్కడకొచ్చాడు. ఇద్దరూ కలిసి అతన్ని పరీక్షించాక, కుర్ర డాక్టరు కొన్ని ప్రశ్నలు అడిగాడు. వారన్ పొట్ట రాయిలా గట్టిపడిపోయింది.

"పెరిటోనిటిస్" కుర్ర డాక్టరు సిస్టరుతో చెప్పాడు. "నాకు అనిపిస్తున్నదదే! ఇంతకు మించి మరేమీ కాదని నా భావన." అతన్ని పరీక్షించటం పూర్తయ్యాక కుర్ర సర్జను నిటారుగా నిలబడ్డాడు.

"మంచిది. ఇతన్ని వార్డుకి తీసుకెళ్ళి సిద్ధం చేయండి. డాక్టరు మిల్లర్ ని రమ్మని నేను ఫోను చేస్తాను."

"ఆయన వెంటనే శస్త్రచికిత్స చేస్తానంటారేమో! నేను ఆపరేషను థియేటర్ సిద్ధం చేస్తాను" సిస్టరు చెప్పింది.

"నేను అదే అనుకొంటున్నాను. అతనికి క్వార్టర్ గ్రెయిన్ క్లోరోఫాం సిద్ధం చెయ్యి."

ఆమెతో చెప్పి కుర్ర సర్జెన్ వారన్ వైపు తిరిగాడు. "నీకు శస్త్రచికిత్స చేయాల్సి ఉంటుంది. ఇంతకు ముందు ఎప్పుడైనా ఆపరేషన్ జరిగిందా? సరె! దాని గురించి భయపడాల్సిన పని లేదు. కానీ అది నీకు వెంటనే జరగాలి."

"సరె!" నీరసంగా తలూపాడు వారన్. అతను గంటనుంచి యిలాంటిదేదో జరగొచ్చని అనుకొంటున్నాడు.

సిస్టరు సిరెంజితో వచ్చి చాలా జాగ్రత్తగా అతనికి ఇంజెక్షను యిచ్చింది. తరువాత అతన్ని చక్రాల కుర్చీలో కూర్చోపెట్టి పొడవైన వరండా గుండా ఒక వార్డులోకి తీసుకెళ్ళారు. అక్కడ చుట్టూ తెరలు కట్టిన మంచం దగ్గరకు తీసుకెళ్ళి, బట్టలు విప్పి, అతని ఒంటిని నీటితో శుభ్రం చేసారు. తరువాత శుభ్రమైన ఆసుపత్రి చొక్కా తొడిగి మంచంపై పడుకోబెట్టారు.

అతనికి ఇంజెక్షను ప్రభావం వల్ల మెల్లిగా మత్తు ఎక్కసాగింది. నొప్పి తగ్గి విశ్రాంతిగా పడుకొన్నాడు. ఒక నర్స్ నోటు పుస్తకంతో అతని వద్దకొచ్చింది.

"పేరు?" అడిగిందామె.

"హెన్రీ వారన్!"

"పెళ్ళయిందా?"

"అయింది. కానీ ఆమె నన్నొదిలి వెళ్ళిపోయింది. నల్లవాడితో!"

"ఆమె ఎక్కడుంటారో చెబుతారా?"

వారన్ చెప్పలేనన్నట్లు తలూపాడు.  "ఆమె ఇంగ్లాండులో ఉంటుందని అనుకోను.  ఏమైనా ఆమె పట్టించుకోదు."

"చుట్టాలెవరైనా?  అయ్య, అమ్మ, తమ్ముళ్ళు, చెల్లెళ్ళు?"

వారన్ చిరునవ్వు నవ్వాడు.  "అలాంటివాళ్ళెవరూ లేరు.  ఒకవేళ నేను చనిపోతే, మిస్టర్ మోర్గాన్ కి తెలియజెయ్యండి.  అతనుండేది 143, లైల్ కోర్టు, లండన్, ఇ.సి.3."

"అతను మీకు చుట్టమా?"

"కాదు.  ఆఫీసులో నాకు తెలిసిన మనిషి."

"ఇంకెవరూ లేరా?"

"లేరు" వారన్ నీరసంగా అన్నాడు.

నర్స్ వెళ్ళిపోయింది.  అతను కొద్ది నిమిషాలు మగతగా నిద్రపోయాడు.

సిస్టర్ మంచం కోళ్ళ దగ్గర గుట్టగా పడున్న అతని దుస్తులను పనిపిల్ల చేత వేరు చేయిస్తోంది. ఆమె జేబులన్నీ తడిమి చూస్తోంది. మత్తుగా పడుకొన్న అతని చెవులకు వాళ్ళ మాటలు లీలగా వినిపిస్తున్నాయి.

"విచిత్రంగా ఉంది. . .ఇతని దగ్గర కార్డులేమన్నా ఉన్నాయా? . . . ఇతని దగ్గర ఎలాంటి గుర్తింపు కార్డు లేకపోవటం వింతగా ఉంది. . . . సాధారణంగా ప్రతి మనిషి ఏదో ఒక గుర్తింపు కార్డు పెట్టుకొని తిరుగుతాడు. ఆ కోటు జేబులో ఏమున్నాయి? . . . ఓ! రొట్టెముక్కలు. . . . అవతల పారేయి. ఇతనికి యిప్పుడు దాని అవసరం లేదు. .. పాంటు జేబులో డబ్బులున్నాయి. పదకొండు షిల్లింగుల నాలుగు పెన్నీలు . . . అంతేనా, ఇంకేమన్నా ఉన్నాయా? అవన్నీ ఒక కాగితంపై వ్రాసియ్యి. నేను సంతకం చేస్తాను. ఇంకా? . . . సిగరెట్లు, అగ్గిపెట్టెలు. .. . ఉండనీ! అవి ఇతనికి అవసరం కావొచ్చు. కానీ ఇతని గుర్తింపు తెలిపే కార్డులేవీ లేవు కదూ! "

"అతన్ని అడగమంటారా?"

"వద్దు. అతన్ని ప్రస్తుతం కదవొద్దు."

"ఇతనెవడై ఉండొచ్చు? గుమాస్తానా?"

సిస్టర్ అతని బట్టలను వెతికి చూసింది.  "అదే కావచ్చు.  . . గుమాస్తానే! దక్షిణ దిక్కుకు పోతున్నాడు.  దక్షిణ దిక్కున పని దొరుకుతుందని అందరూ చెబుతున్నారుగా!  అదెంతవరకూ నిజమో నాకు తెలియదు.  నన్నడిగితే, అలా వెళ్ళిన వారంతా వెనక్కి వచ్చేస్తున్నారు" అంటూ అతని కోటును ఆమె పరిశీలించింది.  "బట్టలు చూస్తే బాగున్నాయి.  గతంలో ఇతనేదో పెద్ద హోదాలో పనిచేసినట్లు కనిపిస్తోంది."  ఆమె కోటుకు కుట్టిన టైలర్ పట్టీని చూసింది.  "న్యూయార్క్!  ఇతని యాస చూస్తే

అమెరికన్ మాట్లాడినట్లు లేదు. ఇతనెవరో నాకిప్పుడు అర్థమైంది. ఇతను అమెరికాలో కొన్నాళ్ళు ఉన్నాడు. అక్కడ పనిలోనుంచి తీసేశాక ఓడెక్కించి పంపేసారు. గ్లాస్గో. . . అలాంటి చోటికెక్కడికో! ఇప్పుడితను పని కోసం దక్షిణానికి పోతున్నాడు. అందరూ చేసేదదేగా! నాకు తెలుసు."

"అందువల్లే ఇతని దగ్గర ఎలాంటి గుర్తింపు కార్డులు లేవనుకొంటా!" పనిపిల్ల చెబుతోంది.

"అదే నిజం."

వారతని బట్టల్ని లుంగచుట్టి వారన్ మంచం పక్కనున్న లాకరులో పెట్టారు. మత్తు మందు మగతలో మంచంపై పడుకొన్న అతను వారి మాటలన్నీ విన్నాడు. వారు తనని పని పోగొట్టుకొన్న గుమాస్తాగా నిర్ధారించటం ఎగతాళి చేస్తున్నట్లే అనిపించింది. కానీ ఈ సమయంలో వారి మాటలను ఖండించాలని అనుకోలేదు.

గొడవ పడాలంటే ఒంట్లో బలం ఉండాలి. కొద్ది రోజుల పాటు వారు చిన్న చూపు చూసినా ఓర్చుకోవటమే మంచిదనిపించింది. తనలో ఈ మార్పుకి అతనేమీ ఆశ్చర్యపోలేదు. గత మూడు రోజుల్లో ఒత్తుగా పెరిగిన గడ్డం, మాసిపోయి మురికి పట్టిన బట్టలు, జేబుల నిండా పిండి అవుతున్న రొట్టెముక్కలు, మనీపర్సు లేకపోవటం . . . యివే కార్న్ హిల్, లైల్ కోర్టులో ఉన్న హెన్రీ వారన్ కి భిన్నంగా తనను మార్చేశాయి. మరి కొన్ని గంటల్లో తాను చనిపోబోతున్నాడు.

కుర్ర డాక్టరు మరొకసారి సిస్టర్ తో కలిసి అతని మంచం దగ్గరకు వచ్చాడు. వారి వెంట సన్నగా, సమర్ధుడిలా కనిపిస్తున్న, తల నెరిసిన ముసలి వ్యక్తి ఉన్నాడు.

'అతనే సర్జన్ మిల్లర్' అని వారన్ గ్రహించాడు. అతను వారన్ మంచం పక్కన కూర్చుని, శ్రద్ధగా పరీక్షిస్తూ కొన్ని ప్రశ్నలు అడిగాడు. అదే సమయంలో తన చేతి వేళ్ళతో గట్టి పడిపోయిన వారన్ పొట్టను నొక్కి చూసాడు.

"తీవ్రమైన ప్రతిబంధకం" యువకుడితో చెప్పాడతను. "మీరే స్వయంగా చూడండి. నా అభిప్రాయంలో ఎలాంటి సందేహం లేదనుకొంటాను."

"ఏమిటది? " వారన్ కుతూహలంగా అడిగాడు. కానీ అతని ప్రశ్నను వాళ్ళెవరూ పట్టించుకోక పోవటంతో తిరిగి రోగిలా మారిపోయాడు.

ముసలాయన లేచి నిలబడ్డాడు. "వెంటనే ఆపరేషను చేస్తాను" అని సిస్టరుకి చెప్పాడు.

(సశేషం)


Apex
Dental Centre
Gentle, caring, quality dentistry
FREE Initial Consultation*
✓ General & preventative care
✓ Complete family care
✓ Cosmetic dentistry
✓ Gum disease and bad breath
✓ Crowns & Bridges
✓ Implants
✓ Full and partial dentures
* For non health fund members and no gap for health fund members.
We have Hindi, Telugu, Kannada, Marathi, Gujrati speaking dentists
FOUR CONVENIENT LOCATIONS
BAULKHAM HILLS
Suite 110, 10 Century Cct
Tel: 8850 4525
LIVERPOOL
Suite 4,61 Moore St
Tel: 9602 7815
QUAKERS HILL
206 Farnham Rd
Tel: 9626 5553
WENTWORTHVILLE
31/15-17 Lane St
Tel: 98964949
CALL TODAY FOR AN APPOINTMENT 1300 APEX DENTAL
www.apexdentalcentre.com.au